21-01Pg1exHMNWJQE:Layout 1 1/21/23 12:22 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

21-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 351, పేజీలు : 10+6 వెల : 6.50

జమ్మూ చేరిన రాహుల్ జోడో యాత్ర 2లో

మేరీలాండ్ గవర్నర్‌గా భారత అమెరికన్ మహిళ

# జిఒ-1పై జోక్యం చేసుకోం

## సుప్రీం కోర్టు స్పష్టీకరణ



**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రహదారులపై రోడ్డు షోలు, సభలు, సమావేశాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు1పై విచారణ ముగిసినట్లు భారత అత్యున్నత న్యాయస్ధానం(సుప్రీంకోర్టు) తెలిపింది. ఆ జీవోను నిలిపివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ జరిపింది. ప్రస్తుత పరిస్ధితుల్లో జీవో నెంబరు1పై జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఏపీ హైకోర్టు సీజె ధర్మాసనం దీనిపై విచారణ చేపడుతుందని సీజెఐ ధర్మాసనం తెలిపింది. వాద,ప్రతివాదులు ఇరువురు డివిజన్ బెంచ్ ముందు అన్ని అంశాలను ప్రస్తావించుకోవచ్చని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ ≫2

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: చంద్రబాబు 2లో

## స్కూలు ప్రాంగణాల్లో గ్రామ సచివాలయాలపై హైకోర్టు విచారణ

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాఠశాలల ప్రాంగణంల్లో కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా గ్రామ,వార్డు సచివాలయాలు,రైతు భరోసా,ఆరోగ్యకేంద్రాలు నిర్మించడంపై హైకోర్టు విచారణ చేపట్టింది. సచివాలయాల నిర్మాణాలపై హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఇప్పటికే నిర్మించిన సచి వాలయాలు,కొన్ని ఆర్బీకెభవనాలను సంబంధిత పాఠశాలలకు ≫2



## రిపబ్లిక్‌డే విశిష్ట అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా ఎల్‌సిసీ హాజరవుతున్నారు. వచ్చేవారమే ఎల్‌సిసీ భారత్‌కు రానున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అధికారికంగా ప్రకటించింది. పశ్చిమాసియా, అరబ్ ప్రపంచం నుంచి ఐదో నేతగా ఎల్‌సిసీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నారు. 24వ తేదీ న్యూఢిల్లీకి రానున్న ఎల్‌సిసీని విదేశాంగశాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ ఎయిర్ పోర్టులో స్వాగతిస్తారు. తర్వాత ≫2

# విశ్వనగరం విజయవాడ



### అంబేద్కర్ విగ్రహ నిర్మాణమే సోపానం

### మార్చి చివరికి 125 అడుగుల విగ్రహం ఏర్పాటు

### 2 వేలమంది కూర్చొనడానికి వీలుగా కన్వెన్షన్ సెంటర్: సిఎం జగన్

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అత్యంత ఎత్తయిన విగ్రహనిర్మాణం,స్మృతి వనం ఏర్పాటుతో విజయవాడ విశ్వ నగరంగా మారుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. 125 అడుగుల ఎత్తు అంబేద్కర మహాశయుని విగ్రహం విజయవాడ నగర బొడ్డున ప్రజలకు స్పూర్తిదాయకంగా సాక్షాత్కరిస్తుందన్నారు. మార్చి నెలాఖరు కల్లా విగ్రహం నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు. జనవరి31 కల్లా విగ్రహ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. విగ్రహ పీఠంతో కలుపుకుని మొత్తంగా 206 అడుగులు పొడవు వస్తుందని అధికారులు నివేదించినట్లు వివరించారు. రూ.268కోట్లుతో ఈ విగ్రహాన్ని నిర్మిస్తున్నామన్నారు. విజయవాడలో స్వరాజ్ మైదానంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం పనుల నిర్మాణ పురోగతిపై సీఎం జగన్ శుక్రవారం తన వ్యక్తిగత మజిలీ కేంద్రంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. విగ్రహం తయారీ, దానిచుట్టూ సివిల్‌పనులు,సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే అంశాలపై సీఎం జగన్ ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. విగ్రహ పీఠంతో కలుపుకుని 206 అడుగులు ఎత్తురావడం మంటే విశ్వవ్యాప్తంగా భారతరత్న అంబేద్కర్ విగ్రహం రికార్డును సృష్టిస్తోందన్నారు. పీఠం భాగంలో జీప్లస్ టూ నిర్మాణం ఉంటుందన్నారు. ప్రాంగణంలో ఒక కన్వెన్షన్ సెంటర్‌కుడా వస్తుందన్నారు. విగ్రహపీఠంతో కలుపుకుని బహుశా ప్రపంచంలో ఇంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం ఎక్కడా ఉండదన్నారు. జనవరి 31 కల్లా విగ్రహానికి సంబంధించి కాస్టింగ్ చేసిన భాగాలన్ని తరలించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు జరగాయని అధికారుల నివేదికను అనుసరించి సీఎం జగన్ అన్నారు, ఇప్పటికే కొన్ని విగ్రహభాగాలను తరలించామన్న అధికారులుతో విడిభాగాల విష యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దాదాపు రూ.రెండువేల మంది పట్టేలా కన్వెషన్ సెంటర్ నిర్మిస్తున్నామని వెల్లడిజేసారు. కార్ పార్కింగ, బస్ పార్కింగ్‌కు ప్రత్యేక స్ధలం కేటాయిస్తున్నామని వెల్ల డించారు. కార్ పార్కింగ్, బస్ పార్కింగ్ ప్రత్యేక స్ధలం కేటాయిస్తామని వెల్లడించారు. సీఎం జగన ఆదేశా లకు అనుగుణంగా అంబేద్కర్ స్మృతి వనానికి దారి తీసే రోడ్లను సుం దరీకరిస్తామని సమావేశంలో అధికారులు తెలిపారు. ఈ పనులు వేగవంతంగా జరగాలని సీఎం జగన్ ఆదేశించారు. నిర్ధేశిత సమయంలోగా అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. అత్యంత నాణ్యతతో అందంగా నిర్మాణాలు ఉండాలన్నారు. పనుల పర్యవేక్షణకు ఉన్నత స్ధాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహేబ్ స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్పూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారతరత్న భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే సంబంధిత పోలీసు అధికారులపై ఆశాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాలు ≫2



## 71 వేల మందికి నియామక పత్రాలు

### రోజ్‌గార్ మేళాలో పంపిణి చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** ప్రధానమంత్రి రోజ్‌గార్ మేళాలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం 71వేలమందికి నియామక పత్రాలను పంపిణీచేసారు. ప్రధాని మోడీ ఈ కార్యక్రమాన్ని విడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించారు. రోజ్‌గార్ మేళాతో తమ ప్రభుత్వ సుపరిపాలనను స్పష్టం చేస్తున్నదని ≫2



## టిటిడి ధార్మిక సలహాదారుగా చాగంటి 2లో

## కందుకూరు దుర్ఘటనపై

# ఏకసభ్య కమిషన్ విచారణ

### జస్టిస్ శేషసాయిరెడ్డి ఆధ్వర్యంలో ఘటనా ప్రదేశం పరిశీలన



రోడ్డుపై అధికారులతో మాట్లాడుతున్న శేషసాయిరెడ్డి

**కందుకూరు(నెల్లూరు), జనవరి20, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని గత నెల డిసెంబర్ 28న కందుకూరులో జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శేషసాయిరెడ్డి విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం రోజు నెల్లూరు జిల్లా కందుకూరుకు వచ్చారు. ఎస్పీ విజయరావు, జాయింట్ కలెక్టర్ కూర్మానంద్, కందుకూరు సబ్‌కలెక్టర్ శోభికా, బృందంతో కలిసి శుక్రవారం కందుకూరులో తొక్కిసలాట జరిగి మృతిచెందిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇదేం ఖర్మ అనే కార్యక్రమానికి గత నెల 28న కందుకూరు వచ్చారు. సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. పామూరు రోడ్డు వరకు ర్యాలీ జరిగి అక్కడ చంద్రబాబు ప్రసంగించే సమయంలో తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు పడి 8మంది మృత్యువాత పడ్డారు. మరికొంత మంది గాయపడ్డారు. ఈ విషాద సంఘటన జరగడంతో టిడిపి నాయకులు కార్యక్రమాన్ని నిలిపివేసి మరు సటి రోజు స్వయంగా చంద్రబాబు బాధిత కుటుంబాల దగ్గరకు వెళ్లి ఆసరాగా నిలబడ్డారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. దీనిపై రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఈ సంఘటన మరిచిపోక ముందే మూడు అనంతరం గుంటూరులో ఇటువంటి సంఘటనే జరిగి ముగ్గురు వ్యక్తులు చనిపోవడం జరిగింది. దీంతో ప్రభుత్వం తెలుగుదేశం నేతలపై కేసులు నమోదు చేయడం జరిగింది. స్ధానిక టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్‌తో పాటు మరో 15మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారిని అరెస్టు చేసి కందుకూరు కోర్టులో హాజరు పరచడం, బెయిల్ మంజూరు కావడం జరిగింది. దీనిపై అధికారులు హైకోర్టు కెక్కారు. ఇదే సమయంలో ప్రభుత్వం ర్యాలీలు నిషేధిస్తూ జీవో నెం1 ని తీసుకువచ్చింది. వెనువెంటనే ర్యాలీలు, సమావేశాలు జరుగకుండా అడ్డుకోవడం ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. మరోవైపు రాజకీయ పక్షాలను ఈ జీవోపై కోర్టుకెక్కారు. ఏపీహైకోర్టు జీవోను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ≫5

### పదోన్నతి పొందిన 37 మంది డిప్యూటీ కలెక్టర్‌లకు

## పోస్టింగ్‌లు

### మరో 20 మందికి బదలీ, పోస్టింగ్‌లు

**రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా 57 మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు, పదోన్నతుల ప్రక్రియ ప్రభుత్వం పూర్తి చేసింది. గత నెలలో తహశిల్దారుల నుంచి డిప్యూటీ కలెక్టర్‌లుగా పదోన్నతి పొందిన వారందరికి తాజాగా పోస్టింగ్‌లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చీఫ్ సెక్రటరి కెఎస్ జవహార్‌రెడ్డి శుక్రవారం జిఒఆర్‌టి నెంబరు 133 జారీ చేశారు. పదోన్నతి పొంది పోస్టింగ్‌లు వచ్చిన డిప్యూటీ కలెక్టర్‌ల వివరాల్లోకి వెళితే డి.సాయిశ్రీనివాస్‌నాయక్ ఎపిసిఆర్‌డిఎకు, పి.కృష్ణమూర్తి ప్రభుత్వవిప్ కర్నూలు ధర్మశ్రీకి పిఎస్‌గా, వెంకటసన్యాసిశర్మకు పాలేరు ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, పి.అంబేద్కర్ చింతూరు యూనిట్-4 ఎస్‌డిసిగా, పెంచల ప్రభాకర్‌కు ప్రొబిషన్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కలెక్టర్‌గా, కె.రాజగోపాల్‌రావు దేవాదాయశాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా, వాకా శ్రీనివాసులరెడ్డి టూరిజంలో డిప్యూటీ కలెక్టర్‌గా, కె.రమామణి జలవనరులశాఖలో ఎస్‌డిసిగా, జి.శంకరయ్యకు అనంతపురం కెఆర్‌ఆర్‌సి ఎస్‌డిసిగా, జి.ర ≫2

## ఉద్యోగ సంఘాల నడుమ

# మాటల యుద్ధం



సూర్యనారాయణ

**పరిధి దాటి సవాళ్లు, ప్రతి సవాళ్లు**



బండి శ్రీనివాసరావు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం 2023 జనవరిలో ఇంత వరకు ప్రభుత్వ ప్రస్తుత,విశ్రాంత ఉద్యోగులు వేలాది మంది అల్లాడుతున్న నేపథ్యంలో ఏపీలో ఉద్యోగ సంఘాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాల్సిన నేతలు ఇలా రోడ్డున పడటంతో పలువురు ఆశ్చర్యచకితులవుతున్నారు. మరో పక్క డిసెంబరు నెల వేతనాలు, పెన్షన్లు ఎప్పుడు వస్తాయో చెప్పలేమని ట్రెజరీ అధికారులు తెల్చిచెబుతున్నారు. ఇక ఏపీ ఎన్జీవో నేతలు, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతల మధ్య మాటల యుద్ధం ఎటుదారి తీస్తోందో తెలియని పరిస్ధితి. ఉద్యోగుల సమస్యలపై, కీలకంగా వేతనాలు, పెన్షన్లు చెల్లింపు వ్యవహారాన్ని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఏపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేసారు, గత్యంతరం లేని పరిస్ధితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంలో కొన్ని ఉద్యోగ సంఘాల వ్యవహరిస్తున్న తీరును ≫5

(నేడు మరియు రేపు) భారతదేశపు అతి పెద్ద డిస్కౌంటు ఆఫరు

ఒక్క సిద్ధ నవరత్న ఉంగరం చమత్కారములు అనేకం...

రాశి రత్నములు మరియు నవరత్న ఉంగరములలో దేశపు అతి పెద్ద సంస్థానం, గ్రహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్. ప్రపంచంలోని ఏ రంగంలోనైనా కానివ్వండి, లేదా ఏదేని మతానికి చెందిన వారైనా కానివ్వండి, వ్యాపారంలో గాని, ప్రైవేటు లేదా ప్రభుత్వ ఉద్యోగంలో గాని, విశ్వాసంతో ఉంగరాన్ని ధరించిన వెంటనే లాభాలు మొదలవుతాయి, విద్యార్థులకు కూడా లాభాలు మరియు నిరుద్యోగులకు కూడా ఉపాధి లభిస్తుంది. మన:శ్శాంతి కోసం కూడా నవరత్న ఉంగరాన్ని ధరించండి. ఇది అడ్జస్టబుల్ ఉంగరం. దీనిని ఎవరైనా ధరించవచ్చు, స్త్రీలు గానీ, పురుషులు గానీ, చిన్నాపెద్దా ఎవరైనా ధరించవచ్చు.



ఏదేని జ్యోతిష్యుడు లేదా పండితుణ్ణి అడగాల్సిన అవసరం లేదు, ఇందులో అన్ని నవగ్రహ సమస్యల పరిష్కారం గలదు. మరియు ధరించగానే అన్ని కార్యములు సిద్ధించడం ప్రారంభమవుతుంది. పంచధాతువులతో తయారైన బంగారు తాపడం చేసిన నవరత్న ఉంగరం శుభ ముహూర్తంలో విధి విధానాలతో పూజింపబడి పంపబడుతుంది-పగడము, ముత్యము, పచ్చ, పుష్యరాగం, అమెరికన్ వజ్రము, నీలము, గోమేధికము, మాణిక్యం, వైఢూర్యము వంటి అన్ని సహజ రత్నాలు ఇందులో పొదగబడతాయి.

గుర్తుంచుకోండి-నవరత్న ఉంగరాన్ని అన్ని మతాలకు చెందిన వ్యక్తి ధరించవచ్చు, దీనిని శాస్త్రం మరియు జ్యోతిష్యం రెండూ అంగీకరించాయి. ధరించగానే లాభాలు మొదలు...

నవరత్న ఉంగరాలకు సంబంధించి ఇది మునుపెన్నడూ మీరు చూసి ఎరుగని భారతదేశపు అది పెద్ద డిస్కౌంట్ ఆఫరు, గురుకుల ఆశ్రమం నుండి ఇది మహా బంపర్ డిస్కౌంట్ ఆఫరు, 6,000/- విలువ గల నవరత్న సిద్ధ ఉంగరం కేవలం రూ.1490 లకే ఆర్డరు చేయండి. 2 రోజుల వరకు మాత్రమే.

రాశి ఉంగరం వేలికి ధరించిన వెంటనే లాభాలు ప్రారంభమవుతాయి. అయినా ఎవరికైనా ఎప్పుడైనా ప్రభావం తగ్గుతుందనిపిస్తే 70% సొమ్ము వాపసు తీసుకోవచ్చును

నవరత్న ఉంగరం మీ యొక్క పేరు మరియు ప్రదేశం ఆధారంగా శుభ ముహూర్తంలో విధి విధానాల ప్రకారం అభిమంత్రించబడిన మీదట మీకు పంపబడుతుంది. ఆ తర్వాత మాత్రమే మీరు రూ.1490/-లు చెల్లించాల్సి ఉంటుంది. మరేమీ చెల్లించనవసరం లేదు (ఉచిత హోం డెలివరీ)

ఆర్డరు చేసేందుకు- అన్నింటికీ మించినది వాట్సాప్ నెం.93958033102, 9828310000 పై మీ పేరు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్ వ్రాసి పంపండి, ఆర్డరు బుక్ అవుతుంది లేదా క్రింద రాయబడిన నెంబరుకు SMS చేయండి, లేదా Gurukulashram.com వెబ్‌సైట్ పై కూడా ఆర్డరు బుక్ చేయవచ్చు, లేదా హిందీ, ఇంగ్లీషులో (ఫోన్ పై ఆర్డరు చేయవచ్చు) ధన్యవాదములు

గ్రహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)

11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్

ఆర్డరు చేయండి సమయం: ఉ॥8 నుండి సా॥8 గం.ల వరకు

9166021237, 9636092237, 9672708648, 9672645185


శుక్రవారం న్యూఢిల్లీలో డిజిపిలు, ఐజిపిల వార్షిక సదస్సులో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# 71వేలమందికి నియామక పత్రాలు

మా చిత్తశుద్ధి అంకితభావానికి నిదర్శనమని, ఎన్నికల్లో తామిచ్చిన హామీలు నెరవేరుస్తున్నామనడానికి ఇదే తార్కాణమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. వాణిజ్యప్రపంచంలో వినియోగదారులే సర్వశ్రేష్ఠుడన్న నినాదం ఉందని, అదేవిధంగా నిరంతరం పొరుడే సరైన వ్యక్తి అన్న నినాదంతో మా సుపరిపాలన కొనసాగుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిరంతరం ఉపాధి కల్పన, స్వయం పాధికి తోడ్పాటు నివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ఏడాది ప్రధాని ప్రారంభించిన ఈరోజ్‌గార్‌మేళానుంచి మొత్తం పది లక్షలమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతోప్రారంభించినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్న మోడీ ధృఢనిశ్చయానికి అనుగుణంగా రోజ్‌గార్‌మేళా కొనసాగుతున్నట్లు తెలిపారు. నిరంతర ఉపాధి కల్పనకు రోజ్‌గార్‌మేళా కీలకం అవుతుందని పిఎంఒ తెలిపింది. దేశంలోని యువతకు అర్థవంతమైన అవకాశాలను కల్పించి వారి సాధికారతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యంచేసేందుకు ఎంతో దోహదంచేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికయిన కొత్త అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వపరిధిలోని జూనియర్ ఇంజనీర్లు, లోకోపైలట్లు, టెక్నిషియన్లు, ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు, స్టెనోగ్రాఫర్లు, జూనియర్ అకౌంటెంట్లు, గ్రామీణడాక్ సేవకులు, ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్లు, టీచర్లు, నర్సులు, డాక్టర్లు, సామాజిక భద్రత అధికారులు వంటి పోస్టుల్లో నియమితులయినట్లు ప్రధాని కార్యాలయం వివరించింది. కర్మయోగి ప్రారంభ్ కింద వారికి శిక్షణ ఇవ్వడంజరుగుతుందని ఆన్‌లైన్ అవగాహన కోర్సులు అందరు కొత్త నియామక అభ్యర్థులకు ఉంటుందని పిఎంఒ వెల్లడించింది. జనవరినుంచి అందరు కేంద్రమంత్రులు విభిన్న రాష్ట్రాల్లో పర్యటించి రోజ్‌గార్‌మేళకింద యువతకు ఉపాధి నియామకాలకు ప్రాధాన్యం ఇస్తారని అన్నారు. సీనియర్‌మంత్రులు ధర్మేంద్రప్రధాన్, పియూష్‌గోయాల్, హర్‌దీప్‌సింగ్‌పూరి, అనురాగ్‌ఠాకూర్ వంటి వారుకూడా ఈ యాత్రల్లో పాల్గొంటారు. కేబినెట్‌లోని మొత్తం 45 మంది మంత్రులు ఈమేళాలో భాగస్వాములవుతారని పిఎంఒ వివరించింది.

# జిఓ-1పై జోక్యం చేసుకోం

నెల 23న జీవో నంబరు1పై విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీ పోలీసుల అభ్యంతరాలను కాదని, నిర్వహించిన సభల్లో తొక్కిసలాటలు జరిగి 11 మంది మరణించారు. అనంతర పరిణామాల్లో ప్రభుత్వం తప్పని సరైతే తప్పించి అనుమతి లేకుండా రహదారులపై ర్యాలీలు, మిటింగ్‌లు నిర్వహించరాదని జీవో నంబర్1ను అమలులోకి తీసుకుని వచ్చింది. దీనిపై సీపీఐ రామకృష్ణ హైకోర్టు ఆశ్రయించారు. ఈ జీవోను హైకోర్టు ఆ నెల23 వరకు అమలు చేయరాదని తాత్కాలిక స్టే ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోమని సుప్రీం కోర్టు తెల్చిచెప్పింది.

## స్కూలు ప్రాంగణాల్లో గ్రామ సచివాలయాలపై హైకోర్టు విచారణ

అప్పగించామని, మిగిలిన వాటిని అప్పగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ నిర్మాణాలు నిలుపుదల చేయాలని కోర్టు ఆదేశించినా భవనాలు కట్టడమే అక్రమమే అవుతుందికదా? గతంలో ప్రజావేదిక కూడా ప్రజల డబ్బుతో నిర్మించిందే, ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాల్సి పోయి కూల్చేశారు. అప్పుడొక వైఖరి, ఇప్పుడు మరోలా చేస్తే ఎలా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రజల సొమ్ముతో నిర్మించినందున ఆయా పాఠశాలల అవసరాలకే వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ న్యాయవాది కోర్టు దృష్టి తీసుకొచ్చారు. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం ఈ నెల24కు వాయిదా వేసింది.

# విశ్వనగరం విజయవాడ

పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు.. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తుందన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్దితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించ మన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ, నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై. సీఐలపై తీవ్రస్దాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్ధిక సహాయాన్ని ఎప్ప టికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమ లుపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగా ల్సి వుండగా 2013 తరువాత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నత, వారి హక్కులకు సంబంధించి ఎస్సీ. ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రా ష్ట్ర స్దాయి హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగలేదన్నారు.

ఈ సమీక్షాసమా వేశం లో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగా ర్జున, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారా యణ, ముఖ్య కార్యదర్శి జి. జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్, ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండి జి. సృజన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: చంద్రబాబు

**మంగళగిరి, జనవరి 20, ప్రభాతవార్త:** జీవో నెం.1 పై ప్రస్తుతం జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు చెప్పడం వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు. జీవో పై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్ళాల్సి వచ్చింది? సైకో తరహా నిర్ణయాలతో ఈ ప్రభుత్వం ప్రజల ధనాన్ని వృధా చేస్తుంది. జీవో నెం.1 ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.1.పై ఏపి హైకోర్టు సస్పెన్షన్ ఆర్డర్స్ ఇవ్వగా, రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జీవో నెం.1పై తాము జోక్యం చేసుకోలేమని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో టిడిపి అధినేత చంద్రబాబు స్పందించారు. రాష్ట్రంలో రోడ్లపై సభలు, సమావేశాలు, రోడ్డు షోలకు సంబంధించిన అనుమతులపై ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం జీవో నెం1 తీసుకురాగా, ఈ నిర్ణయం వివాదా స్పదమైంది. దీనిపై సీపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హైకోర్టును ఆశ్రయించగా, జీవో నెం.1ను హైకోర్టు ఈనెల 23వరకు సస్పెండ్ చేసింది. అదే రోజున హైకోర్టులో తదుపరి విచారణ జరగనుంది. ఈలోపే ఏపి ప్రభుత్వం సుప్రీంకోర్టు మెట్లెక్కిందని శుక్రవారంసుప్రీంకోర్టునాటి తీర్పుతో అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

# పదోన్నతి పొందిన 37 మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు

మేష్‌రెడ్డికి వైఎస్ఆర్ జిల్లా పిబిసి ఎస్‌డిసిగా, పి. రోహినికి మదనపల్లె హెచ్‌ఎన్‌ఎస్ఎస్ యూనిట్-1 ఎస్‌డిసిగా, ఎం. శ్రీనివాసరావు వరరామచంద్రాపురం యూనిట్-2 ఎస్‌డిసిగా, ఇ. జాన్‌రాజు రంపచౌడవరం మొబైల్ కోర్టు ఎస్‌డిసిగా, జి. లక్ష్మీపతి వరరామచంద్రపురం యూనిట్-1 ఎస్‌డిసిగా, బి. వెంకటరమణ కూనవరం యూనిట్-2 ఎస్‌డిసిగా, జి. విక్టర్‌బాబు చింతూరు యూనిట్-2 ఎస్‌డిసిగా, ఎల్. జోషప్ ఏటపాక యూనిట్-2 ఎస్‌డిసిగా, డిఎస్ శాస్త్రి రంపచౌడవరం ట్రైబల్ వెల్ఫేర్ ఎస్‌డిసిగా, టి. చంద్రశేఖర్‌నాయుడు చిత్తూరు ఫారెస్ట్ షెటిల్‌మెంట్ ఆఫిసర్‌గా, కె. నాగేశ్వరరావు ఏలూరు ట్రైబల్ వెల్ఫేర్ ఎస్‌డిసిగా, వెంకటశివరామిరెడ్డి గుంటూరు కెఆర్ఆర్‌సి ఎస్‌డిసిగా, జి. విజయలక్ష్మి స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో ఎపిసి(ఎస్ఎస్ఎ)గా, జి. నాగప్రసన్నలక్ష్మి కర్నూల్ కెఆర్ఆర్‌సి డిప్యూటి కలెక్టర్‌గా, పి. రామకృష్ణ అనంతపురం అమరావతి నేషనల్ హైవే ఎస్‌డిసిగా, వెంకటశివ నంద్యాల బిజి రైల్వే ఎస్‌డిసిగా, రాజారమేష్‌ప్రేమ్‌కుమార్ రాపూరు ఎస్‌డిసిగా, జి. మమ్మి ఒంగోలుజిల్లా కెఆర్ఆర్‌సి ఎస్‌డిసిగా, ఎం. శ్రీనివాసరావు ఏటపాక యూనిట్-1 ఎస్‌డిసిగా, ఎ. శ్రీరాములు పులిచింతల ప్రాజెక్టు ఎస్‌డిసిగా, విఎస్ లోకేశ్వరరావు ఒంగోలు ఫారెస్ట్ షటిల్‌మెంట్ ఆఫిసర్‌గా, చంద్రముని సూళ్లూరుపేట ఆర్‌డిఒగా, జె. మాధవి వైజాగ్ మహిళా శిశు సంక్షేమశాఖ ఎడిగా, కె. బాబ్జి విజయనగరం స్కిల్‌డెవలప్‌మెంట్ సిఇగా, ఎం. లావణ్య విజయనగరం మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా, సుధారాణి విజయనగరం ఎస్‌సి కార్పొరేషన్ ఇడిగా, వి. మల్లికార్జునరెడ్డి వైఎస్ఆర్ జిల్లా ఫారెస్ట్ షటిల్‌మెంట్ ఆఫిసర్‌గా, వెంకటపతి వైఎస్ఆర్ జిల్లా జాతీయ రహదారుల బిసిగా ఎన్. రవిశంకర్‌రెడ్డి తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సిఎగా పోస్టింగ్‌లు ఇస్తూ చీఫ్ సెక్రటరి ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆర్‌డిఒలకు బదిలీలు:** రాజంపేట ఆర్‌డిఒగా పనిచేసిన పి. కోదండరామిరెడ్డికి తిరుపతి జిఎన్ఎస్ఎస్ యూనిట్-1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అలాగే వెంకటరత్నసాయిబాబా సిసిఎల్ఎ అసిస్టెంట సెక్రటరిగా, వి. స్వామినాయుడు రాజమహేంద్రవరం టూరిజం ఆర్‌డిగా, ఎం. రామకృష్ణమూర్తి పౌరసరఫరాలశాఖ మంత్రి ఓఎస్‌డిగా, కె. రాజ్యలక్ష్మి మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారటి వైస్ ఛైర్మన్‌గా, వి. సుబ్బారావు విజయవాడ మౌళిక సదుపాయాలు పెట్టుబడుల విభాగం ఎస్‌డిసిగా, పి. రోహిని మదనపల్లె హెచ్‌ఎన్‌ఎస్ఎస్ యూనిట్-1 ఎస్‌డిసిగా, జి. మహేశ్వర్‌రావు ఎన్‌టిఆర్ జిల్లా ఎపిసిగా, ఎం. వెంకటేశ్వర్‌రావును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె. వేదవల్లి రాజమహేంద్రవరం స్పెషల్ కలెక్టర్ పిఎగా, జి. శ్రీనుకుమార్ జిఎడిలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. డి. భారతి కాకినాడ దేవాదాయశాఖలో ఎస్‌డిసిగా, డి. భాస్కర్‌నాయుడు తిరుపతి ప్రొటోకాల్ ఎస్‌డిసిగా, కె. రమేష్‌నాయుడు దేవాయ శాఖలో రెవెన్యూ విభాగంలో పెనుగంచిపోడు ఇఒగా, జివివి సత్యనారాయణ ఏలూరు జిల్లా కెఆర్ఆర్‌సిలో ఎస్‌డిసిగా, రజనీకుమారి గృహనిర్మాణశాఖలో ఎన్‌టిఆర్‌జిల్లా పిడిగా, కె. మాధురి జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. శ్రీలత వెలిగొండ ప్రాజెక్టు ఎస్‌డిసిగా, ఎస్. సరళవందనం పోలవరం స్పెషల్ కలెక్టర్‌గా, ఎవి రాంప్రసాద్ స్టెప్ సిఇఒగా నియమిస్తూ చీఫ్ సెక్రటరి ఉత్తర్వులు జారీ చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:20/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 349267
2nd Prize Rs.7000/- 89664
3rd Prize Rs.3500/-
20110 26721 26730 30803 44195
50924 72388 89016 93702 98055
4th Prize Rs.200/-
0765 2226 2633 3324 3761 4987 5368
5374 8202 9567
5th Prize Rs.100/-
0493 0777 3007 3056 3298 5137 7374
7841 8175 8392
6th Prize Rs.50/-
0200 2049 3554 4979 6319 8151 9049
0430 2119 3807 5042 6342 8190 9412
0453 2231 3950 5210 6365 8299 9483
0473 2251 4079 5276 6431 8365 9541
0480 2276 4123 5302 6793 8524 9606
0810 2460 4142 5361 6804 8595 9784
0860 2534 4143 5555 6959 8695 9810
0888 2564 4299 5585 7136 8832 9884
1050 2689 4445 5646 7170 8855 9909
1206 2765 4460 5879 7216 8868 9989
1291 2782 4544 5932 7220 8892
1408 2792 4567 6017 7278 8893
1490 3150 4725 6075 7367 8938
1491 3322 4765 6117 7946 8986
1751 3534 4964 6145 8132 9021

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 885694
2nd Prize Rs.7000/- 64913
3rd Prize Rs.3500/-
19598 19964 29713 31409 47160
59092 75644 83543 88620 94491
4th Prize Rs.200/-
0667 1562 2927 3602 5437 6460 6974
7379 7554 9016
5th Prize Rs.100/-
0564 1107 2148 3888 5889 6278 6623
6746 8407 9857
6th Prize Rs.50/-
0043 2113 3323 5367 6578 7749 8991
0076 2330 3353 5497 6602 7862 9000
0268 2483 3530 5584 6606 7973 9011
0447 2500 3832 5610 6610 8127 9032
0774 2529 3861 5674 6913 8129 9095
1443 2653 4005 5770 6986 8391 9578
1469 2700 4039 5861 7009 8408 9636
1503 2713 4299 5882 7115 8453 9657
1573 2778 4437 5897 7139 8459 9792
1580 2912 4555 5910 7173 8578 9803
1581 2955 4642 5943 7284 8625
1596 2998 4796 5951 7336 8706
1666 3035 4816 6093 7365 8745
1709 3265 5011 6302 7479 8750
1854 3297 5232 6527 7746 8918

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:20/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 294579
2nd Prize Rs.7000/- 47936
3rd Prize Rs.3500/-
24946 26978 32170 40355 44032
60269 66221 80986 93441 94027
4th Prize Rs.200/-
0316 1018 1625 4063 4954 5267 6345
7781 9266 9688
5th Prize Rs.100/-
2620 3038 3737 7025 8027 8178 8218
8418 8813 9947
6th Prize Rs.50/-
0063 1614 2953 3869 5223 7073 8479
0102 1727 3096 3895 5254 7110 8681
0220 1834 3184 3982 5273 7117 8942
0254 1860 3218 4104 5308 7309 9029
0507 1961 3260 4124 5405 7323 9237
0719 2016 3321 4162 5770 7448 9336
0933 2248 3401 4376 5866 7565 9376
1019 2263 3495 4476 6106 7566 9494
1058 2399 3496 4479 6287 7631 9721
1070 2412 3553 4618 6325 7831 9805
1188 2428 3595 4621 6642 8017
1268 2838 3640 4628 6746 8019
1306 2907 3719 4765 6845 8078
1472 2926 3857 4790 7055 8123
1504 2938 3862 5153 7060 8381

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 145738
2nd Prize Rs.7000/- 68356
3rd Prize Rs.3500/-
07823 26196 32993 55890 69965
75556 86249 88136 94364 97676
4th Prize Rs.200/-
0380 2943 3543 4556 4876 4997 4998
5625 8816 9409
5th Prize Rs.100/-
2747 2908 3141 5003 6020 6132 6383
6603 7253 7267
6th Prize Rs.50/-
0106 1458 2604 3892 5394 6849 8072
0123 1480 2608 4137 5462 6925 8084
0246 1597 2682 4244 5492 6980 8631
0297 1600 2699 4378 5495 7035 8695
0335 1816 2914 4472 5520 7041 8949
0348 1827 2970 4637 5582 7502 9088
0354 1850 3139 4639 5634 7507 9099
0484 1867 3182 4749 5801 7664 9263
0563 2086 3216 4874 5900 7759 9392
0700 2237 3419 4898 5955 7781 9527
0997 2292 3461 5086 6224 7818
1032 2403 3588 5211 6341 7862
1043 2422 3684 5314 6360 7879
1253 2471 3821 5380 6414 7961
1376 2535 3839 5392 6557 8070

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:20/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 498643
2nd Prize Rs.7000/- 67220
3rd Prize Rs.3500/-
10549 19561 20660 21551 32985
33616 48157 79286 79757 98486
4th Prize Rs.200/-
1228 2042 2158 2533 3781 4279 5641
6353 7114 7974
5th Prize Rs.100/-
0043 1227 1469 2702 3529 5633 6939
7033 8179 8514
6th Prize Rs.50/-
0017 1761 3757 4865 6020 7440 9069
0040 1890 3816 5019 6150 7593 9098
0294 2096 4020 5035 6235 7725 9101
0593 2185 4232 5092 6274 8002 9181
0733 2505 4314 5128 6433 8083 9287
0845 2542 4388 5136 6582 8142 9341
0880 2683 4446 5248 6631 8322 9406
1054 2909 4472 5269 6658 8406 9533
1093 3168 4473 5384 6677 8555 9624
1194 3280 4505 5412 6822 8698 9673
1397 3288 4506 5638 6830 8699
1629 3526 4560 5770 6935 8725
1711 3569 4585 5783 7098 8817
1720 3633 4633 5855 7206 8982
1745 3654 4700 5959 7281 9053

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 256325
2nd Prize Rs.7000/- 12660
3rd Prize Rs.3500/-
06909 09842 19376 34020 36894
42086 45131 87731 89095 95501
4th Prize Rs.200/-
0657 1857 2968 3099 3408 5253 5442
5581 6293 9936
5th Prize Rs.100/-
0154 0800 1325 2065 4189 8049 8178
8362 9906 9975
6th Prize Rs.50/-
0001 1773 3024 4695 6475 7504 8888
0215 2030 3061 4749 6500 7701 8894
0548 2079 3086 5154 6528 7704 9158
0626 2127 3093 5275 6709 7722 9165
0713 2176 3215 5322 6762 7749 9482
0862 2224 3375 5451 6791 7912 9494
0946 2257 3499 5468 7021 7943 9559
1090 2355 3623 5553 7044 7991 9656
1179 2362 3792 5573 7046 8139 9682
1345 2465 3824 5599 7067 8229 9803
1404 2815 4005 5725 7078 8274
1499 2914 4159 5852 7234 8288
1502 2966 4192 6214 7235 8440
1549 2977 4348 6369 7358 8758
1677 3020 4591 6433 7466 8804

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:20/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 352143
2nd Prize Rs.7000/- 09527
3rd Prize Rs.3500/-
06322 18231 27028 28100 31610
45147 52726 55970 65467 91788
4th Prize Rs.200/-
0616 0620 0984 1759 2247 4563 6163
7583 9569 9946
5th Prize Rs.100/-
0179 0591 0901 2606 2854 3371 7416
7551 8358 8383
6th Prize Rs.50/-
0147 1756 3645 5194 6330 7554 8842
0149 1867 3869 5197 6367 7690 9172
0229 1910 3887 5291 6397 7715 9347
0277 1936 3910 5373 6457 7779 9467
0292 2116 3954 5384 6458 7977 9529
0321 2237 4037 5436 6475 8019 9550
0691 2243 4041 5669 6481 8050 9560
0729 2525 4045 5840 6493 8151 9862
0792 2617 4392 5850 6613 8407 9900
1272 2685 4568 5956 6614 8491 9913
1306 2716 4855 6174 6968 8700
1319 2988 4911 6176 7115 8765
1446 3145 4975 6227 7166 8782
1598 3302 4992 6233 7327 8811
1631 3436 5070 6285 7399 8832

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 593450
2nd Prize Rs.7000/- 16332
3rd Prize Rs.3500/-
30370 38607 45102 49101 64445
67047 76820 79150 80006 85353
4th Prize Rs.200/-
0004 0236 1708 1795 2347 4494 4512
6626 6868 8064
5th Prize Rs.100/-
0009 4572 4686 4900 5157 5250 6016
6576 9063 9778
6th Prize Rs.50/-
0031 1588 3077 4528 6229 7542 9311
0207 1712 3083 4535 6267 7582 9344
0493 1859 3153 4712 6288 7766 9444
0506 1895 3209 4742 6680 8103 9482
0524 2074 3315 4877 6682 8340 9550
0751 2138 3385 5204 6777 8512 9695
0775 2344 3435 5280 6816 8549 9871
0848 2677 3660 5333 6819 8557 9953
0855 2786 3984 5565 6896 8567 9971
1036 2833 4016 5630 6997 8570 9980
1058 2870 4202 5671 7067 8657
1082 2937 4381 5894 7094 8736
1144 2944 4407 5903 7137 8920
1255 3023 4477 6021 7337 8952
1330 3060 4508 6182 7370 9257

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:20/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 736721
2nd Prize Rs.7000/- 34602
3rd Prize Rs.3500/-
10969 36169 51500 55461 57814
65726 74235 88212 93730 94187
4th Prize Rs.200/-
0018 0974 1727 2274 2281 3565 4841
6709 6957 9902
5th Prize Rs.100/-
0606 2493 4244 5476 6704 8513 9058
9148 9635 9740
6th Prize Rs.50/-
0008 1751 3923 5553 6996 8690 9507
0169 1927 3940 5605 7146 8702 9536
0191 1981 4086 5698 7219 8813 9589
0213 2445 4107 5737 7376 8840 9606
0595 2635 4125 6017 7384 8898 9697
0613 2840 4294 6181 7465 8912 9769
0645 3163 4354 6279 7718 9083 9808
1043 3243 4553 6402 7790 9091 9816
1056 3397 4785 6475 8188 9134 9864
1292 3427 4859 6480 8335 9296 9873
1346 3475 4907 6646 8339 9338
1354 3497 5198 6674 8443 9377
1467 3544 5270 6875 8495 9475
1591 3808 5344 6990 8659 9482
1726 3912 5469 6992 8682 9484

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 635642
2nd Prize Rs.7000/- 62189
3rd Prize Rs.3500/-
04441 15301 31477 38229 38717
50539 74613 75810 78987 87324
4th Prize Rs.200/-
0450 1028 2096 4164 4222 4874 6703
6774 7316 8216
5th Prize Rs.100/-
1151 2490 2761 2991 5753 6629 7622
7791 8355 9743
6th Prize Rs.50/-
0000 1666 3766 5413 6939 7941 9192
0062 1945 3897 5414 7017 8073 9228
0275 2090 3985 5636 7020 8076 9229
0313 2221 4024 5774 7149 8082 9295
0478 2500 4070 5898 7331 8214 9305
0592 2543 4208 6094 7363 8296 9440
0644 2617 4304 6114 7418 8322 9528
0687 3035 4321 6527 7433 8492 9746
0925 3124 4328 6549 7593 8528 9911
1082 3275 4519 6621 7605 8856 9964
1155 3358 4640 6641 7635 8945
1351 3664 4745 6752 7668 8956
1357 3714 4907 6853 7684 9079
1562 3720 5098 6886 7828 9163
1588 3765 5312 6892 7867 9164

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:20/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 965633
2nd Prize Rs.7000/- 54732
3rd Prize Rs.3500/-
19736 21824 32121 32545 43719
54315 65167 76432 87626 98318
4th Prize Rs.200/-
0088 1507 2321 2930 4448 6373 6618
6727 7924 9946
5th Prize Rs.100/-
0061 0862 3463 3591 4964 5985 6092
8205 8731 9178
6th Prize Rs.50/-
0137 1414 3035 4620 6207 7254 9062
0256 1534 3074 4958 6240 7332 9130
0275 1600 3095 4972 6298 7392 9344
0323 1637 3145 5068 6443 7531 9465
0428 2006 3298 5184 6526 7653 9498
0517 2337 3388 5273 6532 7747 9505
0613 2486 3573 5316 6559 7788 9559
0984 2515 3608 5394 6689 7834 9632
1077 2638 3624 5472 6707 7852 9866
1096 2661 3714 5526 6748 8212 9938
1105 2763 3783 5546 6751 8754
1121 2765 3786 5905 6847 8874
1161 2884 3798 5925 6990 8883
1224 2952 4213 5971 7012 8987
1375 3021 4331 6198 7248 9019

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 831712
2nd Prize Rs.7000/- 75132
3rd Prize Rs.3500/-
18264 18803 29819 31221 42524
53881 64571 75633 86522 86937
4th Prize Rs.200/-
1437 1525 2661 3101 5268 5336 5724
6357 7309 8972
5th Prize Rs.100/-
0330 0769 1425 2195 4345 4372 6103
6104 6787 8084
6th Prize Rs.50/-
0009 1955 3311 4692 5981 7396 9186
0212 1974 3368 4717 6080 7928 9242
0242 2144 3381 4761 6114 7935 9298
0433 2249 3577 4933 6187 7990 9427
0537 2335 3579 4968 6448 8081 9442
0927 2402 3593 5022 6528 8247 9452
1060 2498 3717 5144 6539 8270 9586
1447 2519 3778 5327 6644 8389 9733
1548 2562 3927 5396 6679 8496 9785
1610 2582 4269 5681 6706 8582 9896
1669 2712 4310 5713 6886 8692
1675 2818 4396 5793 7003 8772
1799 2998 4444 5804 7073 8872
1845 3249 4643 5937 7108 9038
1915 3305 4687 5951 7169 9132


శుక్రవారం జమ్మూలోని కతువా ప్రాంతానికి చేరిన రాహుల్ జోడో యాత్ర

# జమ్మూ చేరిన రాహుల్ యాత్ర

**శ్రీనగర్, జనవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర శుక్రవారం జమ్మూలోని కతువా జిల్లాలో జరిగింది. రాహుల్ బృందం పంజాబ్ నుంచి జమ్మూలోకి గురువారమే ప్రవేశించింది. శుక్రవారం 125వ రోజున రాహుల్ యాత్ర షెడ్యూల్ ప్రకారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా.. తీవ్రమైన చలి, మంచు కారణంగా గంట ఆలస్యమైంది. కాసేపు నలుపురంగు రెయిన్ కోటు ధరించిన రాహుల్, ఆ తర్వాత దాన్ని తీసేసి సంప్రదాయిక టీ షర్ట్‌తోనే ముందుకు సాగారు. శుక్రవారం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రాహుల్ యాత్ర కతువాలోని హట్లీమోడ్ నుంచి జమ్మూలోని చద్వాల్ వరకు దాదాపు 23 కిలోమీటర్లమేర సాగాలి. రాహుల్‌తో పాటు యాత్రలో పాల్గొంటున్న ఆయన బృందం సభ్యులకు స్థానిక పోలీసులతోపాటు పారా మిలిటరీ బలగాలు భద్రత కల్పిస్తున్నాయి. రాహుల్‌కు జమ్మూలో ఘన స్వాగతం లభించింది. కతువా జిల్లా సరిహద్దులోని మధోపూర్(పంజాబ్) వద్ద వందలాదిమంది నృత్యాలు, పాటలతో రాహుల్‌కు స్వాగతం పలికారు. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన రాహుల్ పాదయాత్ర జనవరి 30న శ్రీనగర్‌లో జరిగే భారీ కార్యక్రమంతో ముగియనున్నది.

**ఇలాంటి పాదయాత్ర శంకరాచార్య తర్వాత రాహుల్‌దే : ఫరూఖ్ అబ్దుల్లా** :రాహుల్‌ను కలుసుకునేందుకు కాశ్మీర్ అగ్రనేతల్లో ఒకరైన నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా లఖన్‌పూర్‌కు వెళ్లారు. అక్కడ జరిగిన ర్యాలీలో ఫరూఖ్ మాట్లాడుతూ రాహుల్‌ను అద్వైత సిద్ధాంతి శంకరాచార్యతో పోల్చారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు యాత్ర జరిపిన శంకరా చార్యుల తర్వాత.. మళ్లీ అలాంటి యాత్ర జరిపిన తొలి వ్యక్తి రాహులేనని ఫరూఖ్ ప్రశంసించారు. 'శతాబ్దాల క్రితం శంకరాచార్యులవారు ఇక్కడకు వచ్చారు. అప్పట్లో రోడ్లు లేవు. ఇదంతా అడవి. నడుచుకుంటూ శంకరాచార్య ఇక్కడికి వచ్చారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కు పాదయాత్రతో చేరుకున్న రెండోవ్యక్తి రాహుల్‌గాంధీ అని ఫరూఖ్ అన్నారు. భారత దేశాన్ని ఐక్యంగా ఉంచడమే రాహుల్ యాత్ర ఉద్దేశమని ఫరూఖ్ అన్నారు. 'భారత్‌లో విద్వేషం సృష్టిస్తున్నారు. మతాలనుఉసిగొలుపుతున్నారు. గాంధీ, రామ్ (రాముడు)కు చెందిన ఈ దేశంలో అందరం ఒక్కటే. ఈ యాత్ర ఇండియాను ఐక్యంగా ఉంచేందుకు జరుగుతున్న ప్రయత్నం. దీని శత్రువులు దేశానికీ, మానవత్వానికీ, ప్రజలకు కూడా శత్రువుల్లే అని ఫరూఖ్ అన్నారు.

## ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసీ

రోజు ఎల్‌సిసీ ప్రధానిమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఉపాధ్యక్షుడు ధంకర్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎల్‌సిసీ గౌరవార్థం విందు ఇస్తారు. జనవరి 26వ తేదీ గణతంత్రదినోత్సవ పేరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా గౌరవ వందనం స్వీకరిస్తారు. ఎల్‌సిసితోపాటే 120 మంది సభ్యులున్న ప్రత్యేక దళం ఈసారి పేరేడ్‌లో పాల్గొంటున్నది. ఈ సందర్భంగానే రెండుదేశాల మధ్య కొన్ని ఒప్పందాలుకూడా జరగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ ఈజిప్టు దేశాలమధ్య 75 ఏళ్లుగా కొనసాగుతున్న దౌత్యబంధాలకు నిదర్శనంగా ఒక తపాలాబిళ్లను కూడా విడుదలచేస్తారు. రెండు దేశాలమధ్య ఆర్థికసంబంధాలపై చర్చలుజరుగుతాయి. గోధుమ సరఫరాపైనా ప్రస్తావనకు రావచ్చు. భారత్ గత ఏడాది ఇజిప్టుకు 61వేల టన్నుల గోధుమలను మూడు విడతలుగా ఎగుమతిచేసింది. భారత్ గోధుమలపై నిషేధం ఎత్తివేసిన తర్వాత భారీ ఎత్తున సరఫరాలను పెంచింది. ఈజిప్టు వాస్తవానికి ఉక్రెయిన్, రష్యాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. రెండుదేశాలమధ్య రక్షణ సంబంధాలు కూడా మెరుగ్గా ఉన్నాయి. మరోసారి మోడీ అధ్యక్షతన జరిగేభేటీలో వీటిపైనా చర్చలుజరుపుతారు. ఔతేజాస్, ఆకాశ్ హెలికాప్టర్ల కొనుగోలుకు సంబంధించి ఒప్పందాలు జరగవచ్చని అంచనా.

## తెలంగాణలో కొత్తగా 5 కరోనా కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి20:**రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఐదు పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,467పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4223మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,59,524మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,337మంది కోలుకోగా (99.51 శాతం) శుక్రవారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 19కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో రెండు పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

21-1-2023 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ
అమావాస్య రా.03-12; పూర్వాషాఢ ఉ.09-33
వర్జ్యం సా.05-00 ల 06-39
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. సహనంతో వ్యవహరించండి.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** వివాదాలు మరింత జటిలం. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**వృశ్చికం:** ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల ఆగమనం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.


**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# టిటిడి ధార్మిక సలహాదారుగా చాగంటి

**తిరుమల, జనవరి 20 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక కార్యక్రమాల సలహాదారుగా ప్రముఖ ప్రవచనకర్త, పండితుడు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి అధ్యక్షతన హెచ్‌డిపిపి, ఎస్వీబిసి కార్యనిర్వాహక కమిటీ సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నారు. టిటిడి ధార్మిక కార్యక్రమాలను, హిందూ ధర్మప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు, జనంలోకి తీసుకెళ్లేందుకు వీలుగా కోటేశ్వరరావు పేరును కమిటీ సూచించింది. గ్రామీణ యువత భాగస్వామ్యంతో మారుమూల గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, మరిన్ని కార్యక్రమాలను రూపొందించాలని నిర్ణయించారు. గ్రామస్థులకు భజన, కోలాటం కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైనసామాగ్రిని అందించేందుకు తీర్మానించారు. మానవాళి శ్రేయస్సు కోసం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ యాగాలు, హోమాలు నిర్వహించేందుకు ప్రతిపాదించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం టిటిడి మూడు సంవత్సరాల నుంచి వివిధ పారాయణాలు నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భక్తుల ఆదరణ ఉన్న ఎస్వీబిసిలో మరింత నాణ్యమైన ప్రత్యక్షప్రసారాలను అందించాలని, దేశం నలుమూలలతోబాటు విదేశాల నుంచి తిరుమలకు కాలినడకన, వాహనాల్లో వస్తున్న భక్తుల యాత్రానుభవాలను ఎస్వీబిసిలో ప్రసారం చేయాలని నిర్ణయించారు. టిటిడి అందిస్తున్న ప్రపంచస్థాయి వైద్యసౌకర్యాలను సాధారణ ప్రజలకు తెలిసేలా స్విమ్స్, బర్డ్, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి కార్యకలాపాలను ప్రసారం చేయాలని, పలు వ్యాధులకు సంబంధించిన వైద్య సలహాలను నిపుణులైన డాక్టర్లతో ఇప్పించి ఎస్వీబిసిలో ప్రసారం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో కార్యనిర్వాహక కమిటీల సభ్యులు మల్లీశ్వరి, రాములు, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, సిఇఒ షణ్ముఖ కుమార్, ధార్మిక ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారిరవి పాల్గొన్నారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 67.27 కోట్లు

మరణాలు-67.40 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 145

మరణాలు -0

**తెలంగాణలో**

తాజా కేసులు- 5

మృతులు -0

# అన్ని శాఖలు సమన్వయంతో గృహనిర్మాణాలను పూర్తి చేయాలి

## నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు: కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల గూడు సదుపాయం కల్పనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని గృహనిర్మాణాలను పూర్తి చేసి నిరుపేదల కలలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలతో పేదలకు అభ్యున్నతి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసారన్నారు. ప్రభుత్వం పేదలందరికి ఇళ్లు అందించాలనే లక్ష్యంతో బృహత్తర పథకంలో ఇళ్లు నిర్మించాలన్న ఆలోచనలతో ప్రారంభించారన్నారు. ఈ లక్ష్య సాధనలో తహశీల్దార్లు, ఎంపిడిఓలు లే అవుట్ల వారిగా బాధ్యతలు పంచుకొని హౌసింగ్ అధికారులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష జరుపుతున్న జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల కలల సాకారం కార్యక్రమాలను జవాబుదారి తనంతో క్రమశిక్షణతో నిర్వహించాలని విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని ఇంటికి వెళ్ళక తప్పదని హెచ్చరించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇళ్లనిర్మాణాలకు సంబందించిన బిల్లులు చెల్లింపులకు సంబందించి అప్‌లోడ్ చేయక చెల్లింపులు చేయక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మౌళిక సదుపాయాలతో ఇంటింటికి తాగునీటి సౌకర్యం, విద్యుత్,అంతర్గత రోడ్లును ఏర్పాటు చేయాలన్నారు.

**ఉగాది నాటికి సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి:** తెలుగుసంవత్సరాది ఉగాది నాటికి సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. ఇందుకు సంబందించి లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ఇందుకు వీడియో కాన్ఫరెన్సు అనంతరం తహశీల్దార్లు, ఎంపిడిఓలు సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి లే అవుట్ల ఇన్‌చార్జిలతో లబ్దిదారుల వారీగా లక్ష్యాల వారిగా ఉత్తర్వులు జారి చేసి ప్రతులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ప్రణాళికా బద్దంగా పని చేయాలని కలెక్టరేట్ నుంచి పనుల ప్రగతిని సమీక్షిస్తామన్నారు. ఎక్కడైతే సిమెంటు కడ్డీలు, వాకిళ్లు, లోగోలు తదితర సామగ్రి సిద్దం ఉన్న వాటిని లబ్దిదారులు చైతన్య పరచి వాటి జాబితాసిద్దం చేసి నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్‌ఎల్‌ఆర్‌సి స్థాయి నుంచి పూర్తి స్థాయికి స్టేజ్ కనర్వషన్ కావటానికి ముందస్తు అవగాహన చేసుకొని లక్ష్యాలను నిర్ణయించుకొని అధికారులు ఉదయమే లబ్దిదారులను చైతన్య పరచి పురోగతి సాధించేలా చర్యలు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్ళను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని గోడస్థాయి,పై కప్పు స్థాయి నుంచి పూర్తి స్థాయికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. రోజు వారిగా ఆర్‌సి నుంచి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయుటకు 194లక్ష్యంగా సంబంధిత మండలాలు మున్సిపాలిటిలు సాధించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. పురోగతి చూపని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ శాఖ ఇన్‌చార్జి శ్రీనివాస ప్రసాద్, ఇఇ చంద్రశేఖర్‌రావు, శేషగిరి, ఆర్‌డిఓ రామారావు, ఇతర ఆర్‌డిఓలు అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన సిపిఎం మాజీ ఎంఎల్‌ఏ పాటూరి రామయ్య

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** నిస్వార్థపర రాజకీయ నేతల స్పూర్తితోనే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్దిదిశగా సాగుతుందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఏపీలో పూర్వపు నిడుమోలు నియోజకవర్గం ఎంఎల్‌ఏగా పనిచేసిన సీపీఎం సీనియర్ నేత పాటూరి రామయ్య శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనను జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ప్రజల కోసం జీవితాన్ని నిస్వార్థంగా త్యాగం చేసిన రామయ్యలాంటి నేత తన ఇంటికి రావడం సంతోషమని సీఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించినట్లు సమాచారం. రాజశేఖరరెడ్డి కమిట్‌మెంట్‌తో నడిచిన వ్యక్తి అని సైద్ధాంతికంగా తాము ఆయన రాజకీయ విధానాలతో మాత్రమే విభేదించామని ఈ సందర్భంగా రామయ్య వ్యాఖ్యానించారు. ఆయన కుమారుడి ప్రతికూలతను సైతం అధికమిస్తూ జగన్ తను నమ్మిన సిద్ధాంతాలకనుగుణంగా పని చేయడం సంతోషంగా ఉందని సీఎం జగన్‌తో అన్నట్లు సమాచారం. వ్యక్తిగతంగా తమకు ఇది మురిసిపోయే కలయికన్నారు. ప్రజాభ్యున్నతికి, అనేక సామాజికంశాలకు సంబంధించి జగన్ అనుసరించాల్సిన విషయాలను నిక్కచ్చిగా ఆయనకు పాటూరి వివరించారంటున్నారు. జగన్ చాలా సౌహార్ధతతో రామయ్య మాటలు విన్నట్లు చెబు తున్నారు. మరింత పారదర్శకంగా తమ పరిపాలన ఉంటుందని జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రతి అంశాన్ని తాము ప్రజల ముందు పారదర్శకంగా వ్యవహరిస్తు న్నట్లు సీఎం తెలిపారు. తమ ప్రభుత్వం నిబద్ధతో పనిచేసిన రామయ్య వంటి నిస్వార్థ నేతలకు గౌరవం ఇస్తుందని, వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తోందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.





జెడ్డంగి గ్రామసభలో వివరాలను తెలుసుకుంటున్న సబ్‌కలెక్టర్ శుభం బన్సల్

## జాతీయ రహదారి భూసేకరణలో 2013సం. ప్రకారం పరిహారం: సబ్‌కలెక్టర్ శుభం బన్సల్

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐపోలవరం నుండి రాజవొమ్మంగి మండలం శివారు వరకూ 516ఈ జాతీయ రహదారి భూసేకరణలో 2013సం. సెక్షన్ 26 ప్రకారం భూములకు పరిహారం ఆధారాలు ఉంటే ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభంబన్సల్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి సచివాలయంలో జాతీయ రహదారి నిర్మాణ పనులల్లో జెడ్డంగి, మర్రిపాలెం గ్రామాలకు చెంది ఇళ్ళు, భూములు నష్టపోతున్న వారితో పరిహార అభ్యంతరాలపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా సభలో సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ 620 ఎకరాల భూమి రహదారి నిర్మాణంలో అవసరమని గుర్తించామన్నారు. ప్రస్తుతం 120 ఎకరాల భూమి కోసం మాత్రమే నాలుగు మండలాల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామని సభలో వెల్లడించారు. భూసేకరణలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, ఆధారాలు లేకుండా పరిహారం ఇవ్వబడదని అన్నారు. 28 రైతులుతో నష్టపరిహారంపై సబ్‌కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా 500 ఎకరాలపై 3ఏ అనుమతులు వచ్చిన తరువాత 3డి పబ్లికేషన్ జరుగుతుందన్నారు. అప్పుడు ఇదే తరహాలో గ్రామసభలను పెడతామన్నారు. వట్టిగడ్డ సచివాలయం వద్ద కూడా గ్రామసభ జరిగింది. ఈకార్యక్రమంలో అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్‌శ్రీవాస్తవా, మండల తహశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి, అల్లు సత్యనారాయణ, రంపచోడవరం డిప్యూటీ తహశీల్ధారు శ్రీధర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, తంటికొండ ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ విఆర్వోలు సీతారపు నానాజీ, నాగేశ్వరరావు, మహాలక్ష్మి, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆదాపై దృష్టి

## సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు దిశగా టిటిడి !

### శేషాచలంలో ధర్మగిరిపై సౌరవిద్యుత్ ఉత్పత్తికి ఆలోచన



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యావసరాలుగా పలు రకాలుగా వినియోగిస్తున్న విద్యుత్ ఆదా చేపట్టే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందుకు అనుగుణంగా పవన్‌విద్యుత్‌పైనేగాక సౌరవిద్యుత్(సోలార్ పవర్)ఉత్పత్తిపై కూడా ఆలోచన చేస్తోంది. ఐదు మెగావాట్ల విద్యుత్ వరకు ఉత్పత్తిచేసే దిశగా శేషాచలంకొండల్లోని తిరుమల ధర్మగిరిపై సౌరవిద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఏడాది క్రిందటే తిరుమల తిరుపతి దేవస్థానం సోలార్‌పవర్ ఉత్పత్తిపై కార్యాచరణ మొదలుపెట్టింది. సోలార్ పవర్‌ప్లాంట్లను నిర్మించే దిశగా టిటిడి చర్యలు చేపట్టేందుకు ఆలోచనలు మొదలుపెట్టింది. ఈ ప్రాజెక్టులకు అవసరమైన స్థలాన్ని కూడా టిటిడి సమకూర్చనుంది. సోలార్‌పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే 25ఏళ్ళ వరకు విద్యుత్ అవసరాలను గ్రీన్ ఎనర్జీ ద్వారా తీర్చాలని టిటిడి నిర్ణయం. ఎన్‌వివిఎన్ ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ద్వారా సోలార్‌ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను టిటిడినే కొనుగోలు చేసే దిశగా ఆమోదించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకొండపై కాకులకొండ ప్రాంతంలో పవనవిద్యుత్ ఉత్పత్తి చేసుకొంటోంది. తాజాగా టిటిడిలో విద్యుత్ ఆదా చేయాలని, అందుకు చర్యలు చేపట్టాలని ఇఓ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఆదాచర్యల్లో భాగంగా అన్ని విభాగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన పరికరాల ఏర్పాటు, ఎపిఎస్‌ఇసిఎం సంస్థ ఎస్కో తరహాలో టిటిడిలోని తాగునీటిపంపింగ్ స్టేషన్‌లలో వున్న వంద మోటార్లను తొలగించి కొత్తవి ఏర్పాటుచేయనున్నారు. అలాగే ఎయిర్‌కండిషనర్లు, సీలింగ్ ఫ్యాన్లు కూడ మార్చాల్సిన అవసరాన్ని గుర్తించారు. దీనివల్ల ఏటా టిటిడికి సుమారు 4.5కోట్ల రూపాయల వరకు విద్యుత్ ద్వారా ఆదా కానుందనేది సమాచారం. విద్యుత్ ఆదాలో తొలుత తిరుమలలోని శ్రీవారి ఆలయం, విద్యుత్ విభాగంలోని అతిథిగృహాలు, కాటేజీలు, తాగునీటి మోటార్లు, విభాగాల కార్యాలయాలు విజయవంతమైతే ఆ తరువాత రెండోదశలో విద్యాసంస్థలు పరిధిలోని టిటిడి కళాశాలలు, పాఠశాలల్లో అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టిటిడి మళ్ళీ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు దిశగా కూడా ఆలోచన చేస్తోంది. అంతేగాక నెడ్‌క్యాప్ సంస్థ ఆధ్వర్యంలో టిటిడిలో అన్నప్రసాదాల తయారీకి సోలార్ సిస్టమ్ కుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా అడుగులేస్తున్నారు. ఈ విధానం ద్వారా వంటగ్యాస్ ఆదా చేసేవీలు కలుగుతుందనేది టిటిడి అధికారుల ఆలోచన.



## షార్‌లో ప్రశాంత వాతావరణంపై ఉన్నతాధికారుల దృష్టి

**శ్రీహరికోట (తడ), జనవరి 20 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రంలో మళ్లీ ప్రశాంత వాతావరణం కోసం ఉన్నత స్థాయి అధికారులు దృష్టి పెట్టారు. ఇటీవల జరిగిన వరుస ఆత్మహత్యలపై కేంద్ర పారిశ్రామిక భద్రత బలగాల ఉన్నతాధికారులు పూర్తి దృష్టి కేంద్రీకరించినట్లు తెలిసింది. సిఐఎస్‌ఎఫ్ ఐజి అంజనీసిన్హా, డిఐజి సంతోష్‌కుమార్ తుకారామ్, షార్ కమాండెంట్ రేఖా నంబియార్ తదితరులు సమావేశమయ్యారు. షార్‌లోనే ఉన్నతాధికారులు ఉంటూ సిఐఎస్‌ఎఫ్ సిబ్బందితోఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు సమాచారం. వ్యక్తిగత ఇబ్బందులోనే వరుస ఆత్మ హత్యలు జరిగినట్లు ఒక నిర్ధారణకు వచ్చినప్పటికీ వారి సమస్యలపై కూడా ఉన్నతస్థాయిలో విచా రిస్తున్నట్లు తెలిసింది. ఇటు తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సైతం ఈ కేసులను త్వరితగతిన దర్యాప్తు ముగించాలని చూస్తున్నారు. ఇదిలావుంటే షార్‌లో జరిగిన వరుస సంఘటనలు భద్రతకుగాని, భవిష్యత్ ప్రయోగాలపైగాని ఎటువంటి ప్రభావం చూపబోదని ఇస్రో అధికారులు అంటున్నారు. ఇవి వరుసగా జరగడంతో సమీపగ్రామాల్లో మాత్రం వివిధ కోణాలపై చర్చోపచర్చలు సాగుతున్నాయి.

# నిద్ర మత్తులోనే మృత్యు ఒడిలోకి

## తిరుమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ అనంతలోకాలకు..

**చాపాడు, జనవరి 20 ప్రభాత వార్త :** ప్రొద్దుటూరు-మైదుకూరు ప్రధాన రహదారి దిలిప్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలకు వెళ్తే ప్రొద్దుటూరు వైఎమ్‌ఆర్ కాలనీకి చెందిన భక్తులు ఈ నెల 18వ తేదీ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రొద్దుటూరు నుండి బయలుదేరి వెళ్ళారు. దర్శనానంతరం శ్రీకాళహస్తితో పాటు పలు దేవస్థానాలు దర్శించుకొని గురువారం తమ స్వస్థలాలకు బయలుదేరేందుకు అద్దెకు తీసుకున్న టెంపో వాహనంలో ప్రొద్దుటూరుకు బయలుదేరారు. శుక్రవారం తెల్లవరుజామున రెండు గంటల సమయంలో చాపాడు ప్రధాన రహదారి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర బొగ్గులోడుతో ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొనడంతో అందులోని కుడుముల ఓబులమ్మ, కుడుముల రామలక్ష్మతో పాటు అనూషాలు ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. అందులో మిగిలిన ఎనిమిది మంది భక్తులకు గాయాలుకాగా ప్రొద్దుటూరు ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో రామ కృష్ణారెడ్డి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జరిగిన సంఘటనై చాపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రతి గ్రామంలో నెలకొకమారు 'రచ్చబండ'

## ప్రజలతో సత్సంబంధాలు, నేరాల అదుపు: ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సమీక్ష




**శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రతి గ్రామంలో నెలకొక మారు తప్పని సరిగా తమ పరిధిలోని ఏదో ఒక గ్రామంలో సిఐలు నాలుగో వంతు గ్రామాల్లో 'రచ్చబండ కార్యక్రమాలు' నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తిరుపతిజిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం విన్నూత్నంగా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి జిల్లా సమీక్షా సమావేశాన్ని పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. పోలీసులు ప్రజలకు దగ్గరవ్వాలని సూచించారు. డివైయస్‌పి స్థాయిలో తమ పరిధిలోని పది గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజల్లో నేర పరివర్తన మార్పు వచ్చేలా నేరాల శాతాన్ని తగ్గించాలని సూచించారు. పోలీసులంటే ప్రజలకు భయం ఉండరాదు. చొరవ ఉండాలన్నారు. ఎక్కడ ఏ నేరం జరిగినా ప్రజలు పోలీసులకు జంకులేకుండా సమా చారం ఇచ్చేవిధంగా వారికి అవగాహన కలి గించాలని పరమేశ్వరరెడ్డి సూచించారు. రచ్చబండను సాయంత్రం 5నుంచి 7గంటల వరకు నిర్వహిం చాలని ఆదేశించారు.

**ఇష్టపడి పని చేస్తే కఠిన సమస్యలను ఎదుర్కొనవచ్చు:** విధి నిర్వహణలో ఇష్టపడి పని చేస్తే ఎంత కఠినమైన పరీక్షను అయినా సులభంగా ఎదర్కొనవచ్చునన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారితనంతో వ్యవహారించాలని సూచించారు. పోలీసులు జవాబుదారిగా ఉండాలనే అంశాన్ని మరవరాదన్నారు. పోలీసు స్టేషన్‌లో పని భారం ఎంత ఉన్నా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదును ప్రారంభ దశలోనే పరిష్కరించాలని తద్వారా తీవ్ర నేరాలు జరగకుండా అరికట్టవచ్చునని సూచించారు. గంజాయి రవాణపై ప్రత్యేక దృష్టి సారించి ఎండిపియస్, కేసులను డివైయస్‌పి స్థాయి అధికారి పర్య వేక్షించాలన్నారు. విలేజ్ పోలీసు ఆఫీసర్ల వ్యవస్థను ప్రతి ఒక పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసి సరిగ్గా అమలుజరిగే విధానాన్ని పర్యవేక్షించే బాధ్యతను డివైయస్‌పిలతీసుకోవాలన్నారు. దిశ యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమా వేశంలో అడిషనల్ ఎస్‌పిలు వెంకటరావు, శాంతి భద్రత అడ్మిన్ కులశేఖర్, నేర విభాగం అడ్మిన్ విమల కుమారి, జిల్లాలోని డివైయస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు హాజరయ్యారు.

## ఎస్వీబిసి ట్రస్టుకు రూ.12లక్షలు విరాళాలు

**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర భక్తిచానెల్ ట్రస్ట్‌కు 12 లక్షలు రూపాయలు విరాళాలుగా అందాయి. శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డిలను దాతలు బెంగుళూరుకు చెందిన కెసి రెడ్డి, సరోజమ్మ వెల్ఫేర్ ఫౌండేషన్ తరపున ఎస్వీబిసి బోర్డు సభ్యురాలు వసంత కవిత 2లక్షల రూపాయలు డిడిలను, హైదరాబాద్‌కు చెందిన ఈవిఎస్‌ఆర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి రాఘవేంద్ర 10,00,116లక్షలు రూపాయలు డిడిలను అందజేశారు.






## ప్రత్యేకగ్రీన్-ఛానల్ కారిడార్ ద్వారా

# విశాఖనుంచి తిరుపతికి గుండె

### పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అరుదైన ఆపరేషన్

**తిరుపతినగరం,జనవరి 20ప్రభాతవార్త:** విశాఖపట్నం నుంచి తిరుపతి రేణిగుంట విమానాశ్రయంకు, అక్కడ నుంచి గ్రీన్ ఛానల్‌కారిడార్ రూట్‌లో తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రికి గుండెను విజయవంతంగా చేర్చారు. తిరుపతి పద్మావతి హార్ట్‌ఆస్పత్రిలో శుక్రవారం చిన్నపిల్లవాడికి అరుదైన ఆపరేషన్ ను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. అన్నమయ్యజిల్లా చిట్వేలుకు చెందిన నర్సయ్య, రాధమ్మ కుమారుడు విశ్వేశ్వరయ్య(15)గుండె వ్యాధితో బాధపడుతున్నాడు. ఇతనిని తల్లి దండ్రులు తిరుపతిలోని టిటిడి ఆధీనంలో ఉన్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో చేర్చారు. ఇక్కడి వైద్యులు తొలిసారిగా అరుదైన ఆపరేషన్‌కు ఉపక్రమించారు. ఇందుకోసం విశాఖపట్నంలో షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి గుండెను తిరుపతికి తరలించారు. గుండెను తరలించే వాహనానికి ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా విశాఖ పోలీసులు సమన్వయంతో త్వరగా విమానాశ్రయం చేరుకునేలా కృషి చేశారు. విశాఖ విమానాశ్రయం నుంచి ఇండిగో విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకుంది. అక్కడి నుంచి తిరుపతిజిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ కాటమారాజు సిబ్బందితో ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు చేర్చారు. గుండె దానం చేసిన బ్రెయిన్‌డెడ్ బాధితురాలు సన్యాసమ్మ గుండె ఆస్పత్రికి చేరుకోగానే విశ్వేశ్వరయ్యకు అమర్చే ఆపరేషన్ చేశారు.

# ఏపి ఎన్జీవో సంఘం బురదజల్లుడు ఆపకపోతే స్పందిస్తాం

## ఏపిజిఇఎ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై ఎపిఎన్జీవో సంఘం బురద జల్లుడు కార్యక్రమం ఆపకపోతే, అంతే స్థాయిలో తాము స్పందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు తీవ్రంగా హెచ్చరించారు. ఎపిజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణపై వ్యక్తిగత దూషణలకు దిగడం, తమ సంఘం గుర్తింపు రద్దు చేయాలన్న ఎపిఎన్‌జీవో సంఘ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి, శివారెడ్డిపై ఎపిజిఈఏ నాయకులు తీవ్రంగా మండిపడి, వారు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తమ సంఘ రాష్ట్ర కార్యవర్గం కె.ఆర్.సూర్యనారాయణ నేతృత్వంలో ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక బకాయిల అంశంపై ఏపి గవర్నర్‌ను కలవడం పట్ల ఎపిఎన్‌జీవో నాయకులకు వచ్చిన అభ్యంతరాలు ఏమిటో తెలపాలని, గవర్నరును కలవడం ఏ విధంగా రూలుకు విరుద్దమో తెలపాలని డిమాండ్ చేశారు. జీతభత్యాల కోసం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నరును అడగడం ప్రజాస్వామ్యయుతమైన హక్కులలో భాగమే తప్ప విరుద్ధం కాదన్నారు. కారుణ్య నియామకాల ద్వారా నియమితులైన ఉద్యోగులను కూడా కించపరిచే విధంగా బండి శ్రీనివాసరావు మాట్లాడటాన్ని ఉద్యోగుల పట్ల ఆయనకు గల నిబద్ధతను తెలియచేస్తుందన్నారు. 62 సంవత్సరాలు పదవీ విరమణ వయస్సు పెంపు వద్దని తమ సంఘం ఇటువంటి వారి కోసమే అభ్యంతరం తెలిపిందన్నారు. ముఖ్య మంత్రికి నేరుగా ఫిర్యాదు చేసి తమ గుర్తింపును రద్దు చేయాలని అక్రమ ఫిర్యాదరును చేయగా దానిని తిరస్కరిస్తూ లిఃతపూర్వక సమాధానం ఎపిఎన్‌జీవోలకు ప్రభుత్వ లెటర్ నెం.11/24/2020, తేది 03-06-2020 ద్వారా పొందిన ఎపి సంఘం మరల ఏ విధంగా గుర్తింపును రద్దు చేయాలని ఫిర్యాదును చేస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఏపిఎన్జీవో సంఘ భవనాలను వ్యాపార కేంద్రాలుగా మార్చేసి లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ ప్రభుత్వానికి జమా ఖర్చులు సైతం చూపించకుండా పన్నులు ఎగకొడుతున్నారన్న ఫిర్యాదుకు నేటికి తమ సంఘం కట్టుబడి ఉన్నట్లు నేతలు తెలిపారు. ఎపిజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి జి.ఆస్కారరావుల నేతృత్వంలో చేపడుతున్న వ్యూహాత్మక రచనలను దారి మళ్లించేందుకు ఈ తరమా ప్రయత్నాలు చేస్తున్నారని అయితే తాము ఆ వలలో చిక్కకుండా తాము నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసమే పనిచేస్తామని ఉద్యోగులు నాయకగణం ఉద్యోగులను కోరుతున్నది. కార్యక్రమంలో ఏపిజిఈఏ సంఘ రాష్ట్ర కార్యదర్శి, ఏపి గ్రామసంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు తెలిపారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam is inviting tenders on 'e'-Procurement Platform for 29 Nos of works with a total ECV of Rs. 3513.30 Lakhs with last date varying from 27-01-2023 to 09-02-2023.
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

భారత ప్రభుత్వం
పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్‌స్ మరియు పెన్షన్‌ల మంత్రిత్వశాఖ
(పర్సనల్ &శిక్షణా విభాగం)
సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌లో సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.
అర్హతా ప్రమాణాలు మొ॥, ఉద్యోగ నియామకం కొరకు వివరాలతో దరఖాస్తు పంపే నమూనా కొరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ వెబ్‌సైట్ www.persmin.nic.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. డిపార్టుమెంట్‌లో దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: **22వ ఫిబ్రవరి 2023.**
cbc-32201/11/0008/2223

వార్త

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.

–జెనో

# అగ్నికి మూలం అక్రమాలేనా?

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒకపక్క తెలంగాణ పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరొక పక్క కొందరు అధికారుల, దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగర ప్రతిష్టకు మచ్చ పడుతుందేమోననిపిస్తున్నది. గురువారం సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులో బహుళ అంతస్తుల భవనంలో చెలరేగిన అగ్నికీలలు ఆ ప్రాంత ప్రజలను అతలాకుతలం చేశాయి. దాదాపు పదకొండు గంటలపాటు నిరవధికంగా కొనసాగిన అగ్నికీలలు మొత్తం భవనానికి బీటలు వారించింది. సుడులు తిరుగుతూ దట్టమైన పొగ పెద్దఎత్తున వ్యాపించడంతో ఆ పరిసరప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరై తీవ్ర భయాందోళనతో పరుగులు తీశారు. ఈ సంఘటనలో భవనంలో చిక్కుకుపోయిన నలుగురు కార్మికులను అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. మరో ముగ్గురు మృతి చెందినట్లు శుక్రవారం వెలుగు చూసింది. నిత్యం జన సమ్మర్ధంగా ఉండే ఈ ప్రాంతంలో రెండు సెల్లార్లతో కూడిన ఐదంతస్తుల భవనంలోని దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్‌లో గురువారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. రాత్రి పదకొండు గంటల వరకు మంటలు కొనసాగాయి. పరిసర ప్రాంతాల్లో వందలాది ఇళ్లల్లోని కుటుంబాలను, దుకాణాలను ఖాళీ చేయించారు. మంటలు ఆర్పేపనిలో ఉన్న అగ్నిమాపక సిబ్బందిలో కొందరు ఊపిరి ఆడక స్పృహ తప్పిపడిపోవడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తొలుత సెల్లార్‌లో మంటలుచెలరేగి అగ్నిమాపక సిబ్బంది చర్యలతో కొంత అదుపులోకి వచ్చినట్టు కన్పించినా ఆ తర్వాత అవి పెరిగి పోయాయి. కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాను బట్టి తెలుస్తున్నది. సెల్లార్‌లోని ఒక దాంట్లో క్రీడాదుస్తుల తయారీ యూనిట్ ఉండగా మరొక దాంట్లో కార్లు అలంకరణ షాప్ నడుస్తున్నట్లు పోలీసులు చెప్పారు. టన్నుల కొద్దీ దుస్తులు గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉంచి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఒకటి, రెండు అంతస్తులు కూడా వస్త్రగోదాములుగానే ఉపయోగిస్తున్నట్లు చెప్తున్నారు. దాదాపు ముప్ఫై అగ్నిమాపక శకటాలతో సిబ్బంది మంటలతో పోరాడి గురువారం అర్థరాత్రి అదుపులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా నిబంధనల ప్రకారం భవనానికి చుట్టూ ఉండాల్సిన ఖాళీ స్థలం లేకపోవడం, నీళ్ల వెదజల్లడానికి అగ్నిమాపకదళం తీవ్రఇబ్బందులకు గురైంది. సికింద్రాబాద్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరగడం ఇది మొదటిసారి కాదు. గత యేడాది జనవరి 16న సికింద్రాబాద్ క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా భారీగా ఆస్తినష్టం జరిగింది. అదే యేడాది మార్చి 23న తెల్లవారుజామున సికింద్రాబాద్ బోయిగూడాలోని తుక్కు గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో డజన్ మంది బీహార్ కూలీలు మరణించారు. మే 18న గోలక్‌పూర్‌లోని మరొక తుక్కుగోదాము మంటల్లో చిక్కుకొన్నది. ఇక సెప్టెంబరు 12న సికింద్రాబాద్ రూబీ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలోమరో డజన్‌మంది చనిపోయారు. గురువారం జరిగిన దుర్ఘటన వ్యవస్థలోని లోపాలను, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. ప్రధాన రహదారిపై అవసరమైన అన్ని అనుమతులు తీసుకోకుండా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించి వాణిజ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారులు ఎవ్వరూ ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలువిమర్శలకు తావిస్తున్నది. దక్కన్ మాల్ నిర్మాణంలో అనేక నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఇప్పుడు వెలుగుచూస్తున్నది. అగ్నిమాపకశాఖ నుంచి నిరభ్యంతర సర్టిఫికేట్ కానీ సెడ్‌బ్యాక్ లేకపోవడాన్ని గుర్తించారు. ఎందుకోఏమోకానీ జంటనగరాల్లో నిర్మాణాల విషయంలో హైదరాబాద్ కార్పొరేషన్ అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతుందనే ఆరోపణలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నది. దేశంలోనే స్థానిక సంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి రోజు రోజుకు దిగజారుతూనే ఉంది. ఒకపక్క రోడ్ల వెడల్పు పేరుతోఇళ్లు కూలగొడుతున్నారు. మరొకపక్క నడిరోడ్డులో ఇళ్లు నిర్మిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారనే ఆరోపణలను తోసిపుచ్చలేం. నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్ నుంచి అనుమతులు పొందిన ప్లాన్లలో ఇష్టానుసారంగా మార్పులు చేర్పులుచేసి నిర్మిస్తున్నారు. ఏకంగా చెరువును ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకుంటున్నారు. మురికికాలువలను కూడా వదిలిపెట్టడం లేదు. మరమ్మత్తుల పేరుతో రోడ్లపైకోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నా ఒకపక్క రోడ్డువేస్తుంటే మరొకపక్క పెచ్చులు లేచి గుంతలు ఏర్పడుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. దీనికితోడు డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా వందలసంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతి ఇస్తున్నారు. దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూ వంటి రోగాలను శక్తివంచనలేకుండా పెంచుతున్నాయి. మంత్రులు అప్పుడప్పుడు ఆకస్మిక పర్యటన చేసి ప్రజల ముందు అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తుంటారు. విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా కొత్త కాలనీలు వస్తున్నా డ్రైనేజీ వ్యవస్థ ఇంకా పటిష్టం కాలేదనే చెప్పొచ్చు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. ఇక ప్రకటనలు, హెచ్చరికలు, కమిటీలు అంటూ కాలయాపన చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలి. ఇందులో ఏలాంటి ఒత్తిడికైనాలొంగి, నిర్లక్ష్యం చేసినా దేశంలోనే ఆదర్శంగా ఉండాల్సిన కార్పొరేషన్ అధోగతిపాలుకాక తప్పదు.

నీతో నీవు వ్యవహరించేటప్పుడు నీ బుర్ర ఉపయోగించు. ఇతరులతో వ్యవహరించేటప్పుడు హృదయాన్ని ఉపయోగించు.



స్వామి చిన్మయానంద

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు

### సామాజిక న్యాయం చాటాలి

**అవినీతిపరులకు** ఎన్ని కఠినశిక్షలు విధించినా సమాజంలో అక్కడక్కడ లంచగొండితనం బయటపడుతూనే ఉంది. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయం, పోలీసు శాఖల్లో ఇది ఎక్కువగాకన్పిస్తుంది. ఇందులో కేంద్ర, రాష్ట్రసర్వీసుల్లో పనిచేసే చిన్నాపెద్ద అధికారులు ఉంటున్నారు. జనం ఏదోలా లంచం డిమాండ్ చేస్తూ వేధిస్తున్నారు. అలాంటివారిపై సర్కారు నామమాత్రపు చర్యలతో సరిపెడుతోంది. అయితే లంచగొండిలకు శాఖపరమైన చర్యలతోపాటు, మరెప్పుడూ లంచం తీసుకోనని ఫ్లకార్డులు ప్రదరిస్తూ రోడ్డుపై నిల్చోపెట్టాలి. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి రోడ్డుపై ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీని కోర్టుశిక్షగా విధిస్తుంది. ఇది వాళ్లకి సామాజిక శిక్షగా చెప్పవచ్చు. ఇలాచేస్తే అవినీతిపరుల్లోనూ మార్పురావచ్చు. సామాన్య పౌరులకు విధించినట్టే. లంచగొండిలకూ ఇలాంటి శిక్ష అమలు చేసి సామాజిక సమన్యాయం చాటాలి. జనం నుంచి ఈ భావన వ్యక్తమవుతోంది.

–తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### తారు రోడ్లు వేయాలి

**భారత ప్రభుత్వం** ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిల్లో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి దుస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచి నీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్‌కోసం సిమెంట్ రోడ్లు తోవుతున్నారు. పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కావున ప్రభుత్వం అధ్వాన్నంగా మారిన గుంతల రోడ్‌ల స్థానంలో, కొత్తగా వేసే రోడ్‌లను సైతం తారు రోడ్ వేయాలి.

–డి.చాంద్‌బాషా, కర్నూలు

### మహిళలకు రక్షణ కల్పించాలి

**ఇటీవలి** కాలంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. పనిచేసే ప్రదేశాలలో, ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు, కళాశాలల్లో చదివే విద్యార్థినులకు రక్షణలేకుండా ఉంది. మహిళలు, బాలికలకు ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే ఏవిధంగా తమనుతాము రక్షించుకోవాలో అవగాహన కల్పించాలి. అదే విధంగా మహిళలపై దాడులు చేస్తే విధించే శిక్షలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై ఇతర ఉద్యోగులు, పైఅధికారుల నుండి వేధింపులు జరగకుండా చూడాలి. రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

–తోట యోగేందర్, నల్గొండజిల్లా

### నమ్మేదెలా?

**ముఖ్యమంత్రిగారు** ఇటీవలకాలంలో ప్రభుత్వ వేదికలపై నుంచి నన్ను నమ్మండి, నన్నేనమ్మండి అని ప్రజలను వేడుకుంటున్నారు. అయితే బాబాయి హత్య కేసులో రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని, సాక్షులను, చివరకు సి.బి.ఐ.ని కూడా బెదిరిస్తున్నారని, విచారణ ప్రక్రియను రాష్ట్రం వెలుపల జరపాలని వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అందరి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని కేసును పక్క రాష్ట్రానికి తరలించారు. ముఖ్యమంత్రిని కుటుంబ సభ్యుల నుంచి సుప్రీంకోర్టు వరకు ఎవరూ నమ్మడం లేదు. పెట్టుబడిదారులు ఎప్పుడో రాష్ట్రం వైపు చూడటం మానేశారు. కోడి కత్తి కేసు అతీగతీ లేదు. ప్రజలు ఈ వాస్తవాలని గమనిస్తున్నారు. నా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి గారు నన్నే నమ్మండి అని వేడుకోవడం విచిత్రంగా ఉంది.?

–కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా

**తూర్పుగోదావరి** జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందల కొద్దిగోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపో వాహనాలలో వందల సంఖ్యలో గోవులను తాళ్లతో కట్టేసి, చోటు లేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో ఉన్న పశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతి కిరాతకంగావధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు ఆలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం బాధాకరం.

–సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### బస్సుల్లో వికలాంగుల సీట్లు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం ఒక సీటు ప్రతీ బస్సులలో ఉంటుంది. దానిలో తప్పక వికలాంగులు కూర్చునే విధంగా డ్రైవర్, కండక్టర్ కృషి చేయాలి. వికలాంగుల బస్‌పాస్ ఉన్నవారినే కూర్చోనివ్వాలి. శారీరక వికలాంగులకు సహకరించాలి. వాళ్లు నిలబడలేరు. వారిని ఇబ్బందిపెట్టడం సరికాదు.

–ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చట్టం అందరికి సమానమేనా?

**అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం, పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

'దొరతనంబు నందు దొంగతనంబు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో, ఏ అనుభవంతో, ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే వారుచెప్పింది అక్షరాల నిజం అనిపిస్తుంది. కానీ మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల, మత, వర్గ, లింగ, బేధాలు లేకుండా అందరికి సమానంగా ఉండేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని భావించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేక దక్షిణప్రభావంలో పడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. ఉన్నతస్థాయిలో మరికొందరు బడా పారిశ్రామికవేత్తలు వేలాది కోట్ల రూపాయలను బ్యాంకులను ముంచి విదేశాల్లో విలాసాల్లో మునిగితేలుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి, పటిష్టంగా రికార్డులు తయారుచేసి, అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తులు సక్రమంగా జరగకపోతే మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే స్వయంగా కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందుకు రుజువులు సర్వంసిద్ధం చేసుకున్నప్పుడు కొందరు రాజకీయ నేతలు తమ అధికారాలను ఉపయోగించి మోకాలొడ్డుతున్నారు. అలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెరిగిపోతున్నది. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు, నిబంధనలో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ పాలకులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను ప్రస్తుతం మారిన పరిస్థితులకు కాలానుగుణంగా సవరించాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండాలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలని రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కొంతమేరకు ఫలితాలు కన్పిస్తున్నా ఆశించినస్థాయిలో అవి జరగలేదనే చెప్పొచ్చు. ఇందుకు కిందిస్థాయి అధికారులను నిందించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో కూడా పోలీసు ఉన్నతాధికారులు కొందరు రాజకీయ నాయకులతో మమేకమైనా పైకి కన్పించకపోయేవారు. చట్టవిరుద్ధమైన పనులు చేయమని కొందరు నేతలు పురమాయించినా గౌరవప్రదంగానే తిరస్కరించేవారు. తమ ఉద్యోగాలకే కాదు ఆ తర్వాత రాజకీయంగా కూడా ఇబ్బందులు వస్తాయని సున్నితంగా విడమరిచి నచ్చచెప్పిన అధికారులు ఎందరో ఉన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. నేతలు చెప్పాల్సిన పనిలేదు వారి పెదవుల కదలికలను పసిగట్టి ఆఘమేఘాలపై వారు కోరుకున్న పనులను చేసిపెడుతున్నారు. ఇందువల్ల వారికే కాదు వారు అధిష్టించిన పదవులకు ఎంతటి అప్రతిష్ట తెస్తున్నారో గ్రహించలేకపోతున్నారు. ఇది అన్ని విభాగాల్లో ఉన్నా పోలీసుశాఖలో రోజు రోజుకు పెరిగిపోతుండడంవల్ల సామాన్యులు ప్రత్యక్షంగా ఇబ్బందులకు గురవుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా కూడా విస్తరించిందనే చెప్పొచ్చు. దీంతో వైట్‌కాలర్ నేరస్తులకు ప్రజలను ప్రత్యక్షంగా మోసం చేసే దగాకోరులకు అలుసుగా మారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని

## ఒక్క మాట

కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దంలో ఇరవైవేల కోట్లకుపైగా ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు మోసం చేసి దోచుకుంటున్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయినవారు బాధిత సంఘాలు అంటూ ఏర్పడి ధర్నాలు, రాస్తారోకోలు, తదితర ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితాలు ఉండడం లేదు. ఇందులో కొందరు డబ్బు తిరిగి రాదనే నిరాశతో బలవన్మరణాలకు కూడా పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన ఈ మోసగాళ్లల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ విషయంలో కొందరు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివి లేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి మళ్లీ పోలీసుస్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తి సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీలులేదని, కోర్టుకువెళ్లి చట్టపరంగా చర్యలు తీసుకొని వసూలు చేసుకోమని సలహాలు ఇచ్చేవారు కూడా ఉన్నారు. ఒకవేళ ఏదైనా కారణంతో కేసు నమోదు చేయాల్సివస్తే రకరకాల ఆధారాలు, సాక్ష్యాల కోసం అడుగుతున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులు అన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలుకూడా విపరీతంగా పెరిగిపోయాయనడంలో సందేహంలేదు. ముఖ్యంగా పెరిగిన విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడిచిపోతున్నది. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచక శక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పువస్తుందన్న భయంతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఇక కొందరు రాజకీయ నేతలు పోలీసు అధికారులతో ప్రవర్తిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటున్నది. ధర్నాలు, నిరసనలు జరుగుతున్నప్పుడు పరిస్థితి చేజార కుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత పోలీసులపైన ఉంది. ఆ విధుల నిర్వహణలో క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసు సిబ్బందిపై కొందరు నేతలు వాడుతున్న భాష, చేస్తున్న విన్యాసాలు వారి స్థాయికి తగినట్టుగా లేవు. ఇక ఎన్నో ప్రతిష్టాకరమైన కేసుల్లో దర్యాప్తు అధికారులు ముందుకు అడుగు వేయలేకపోతున్నారు. దర్యాప్తు పేరుతో ఏళ్లతరబడి జాప్యం జరుగుతున్నది. రాజకీయ ఒత్తిడి కారణంగా కేసులను నిద్రపుచ్చుతున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ఏదో చిన్నఆధారం దొరికితేనే దాని ద్వారా లోతైన పరిశోధనలు చేసి మొత్తం కూపీలాగి దోషులను కనిపెట్టగలిగిన సత్తా, సమర్థత ఉన్న మన పోలీసు యంత్రాంగం కొన్ని కేసుల్లో వివరాలు స్పష్టంగా కనపడుతున్నా ఎందుకు నిందితులను పట్టుకోలేకపోతున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలాంటి సంఘటనలు ఎన్నో ప్రభుత్వాల ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. పేర్లురాసి, కేసుల వివరాలు చెప్పి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ ఏ కేసులో ఎవరెవ్వరు బాధ్యులో, ఏ కేసును ఎవరు ముందుకు నడవకుండా చేస్తున్నారో ప్రజలందరికి తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం, పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# ధూమ, మద్యపానంతో చితికిపోతున్న కుటుంబాలు

సి.హెచ్. ప్రతాప్

ఇరవై ఒకటోవ శతాబ్దం చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం చేసేవారిలో ఆరు కోట్ల ఇరవై లక్షల మంది ప్రాణాలను కోల్పోనున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గాలు చెబుతున్నాయి. అందులో ముప్పై లక్షల మంది ఒక్క భారతదేశంలోనే ఉంటారన్న సదరు నివేదిక ఆందోళన కలిగిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి ఆరుగురిలో ఒకరి మృత్యువు కేవలం ధూమపానం కారణంగానే సంభవిస్తోందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మనదేశ వయోజనుల్లో 35 శాతం మంది ఏదో ఒక రూపంలో పొగాకును వినియోగిస్తున్నట్లు మరొక సర్వే స్పష్టం చేసింది. పొగాకు వినియోగం వల్ల మధుమేహం, కేన్సర్, గుండెజబ్బులు, శ్వాసకోశ వ్యాధులు సోకుతున్నాయని డబ్ల్యూహెచ్ఓ ఏనాటి నుంచో చెప్తూనే ఉంది. అయినా వాటి వినియోగం తగ్గడం లేదు. 1981 నుండి దేశంలో పొగాకు వినియోగించేవారి సంఖ్య ఏటా మూడు శాతం పెరుగుతోంది. ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా భావిస్తూ, వీటిని సేవించని వారిని ఎందుకూ కొరగాని వారుగా భావించడం జరుగుతోంది. యేటా కేన్సర్‌వలన సంభవిస్తున్న మరణాలలో 62శాతం ధూమపానం, మద్యపానం వినియోగదారులే ఉన్నారని 2017లో జాతీయ ఆరోగ్యమండలి ప్రజలను హెచ్చరించింది. పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రభుత్వం యేటా వివిధ రూపాలో కోట్లాది రూపాయలు వసూలు చేస్తోంది. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు అధికారికంగా లైసెన్సులు ఇస్తోంది. దీంతో ఎక్కడపడితే అక్కడ అమ్మకాలు జరుగుతున్నాయి. దేవాలయాల ముందు, పాఠశాలల ముందు ఒక్క చోటేమిటి మంచినీళ్లు దొరకని గ్రామాలున్నాయేమోకానీ, బీడీలు, సిగరెట్లు దొరకని గ్రామాలు దేశంలో ఎక్కడా ఉండకపోవచ్చు. ఒకపక్క ఆదాయం కోసం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మరో పక్క సాగును నిషేధిస్తూ ఉత్తర్వులుజారీ చేయడం ఎంతవరకు



సమంజసం? కాగితాలపై చట్టాన్ని చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతకంటే ముందు పొగాకు సాగు మీద ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాలి. నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇక మద్యపానం విషయంలో ప్రభుత్వాలు మరీ విచిత్రమైన వైఖరి అవలంబిస్తున్నాయి. యేటా మద్యపానం కారణంగా మూడు లక్షల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి దారిద్ర్యరేఖ దిగువకు జారిపోతున్నాయని 2014లోనే జాతీయ కుటుంబసంక్షేమ మండలి హెచ్చరించింది. అయితే ఇవేమీ పట్టని ప్రభుత్వాలు మద్యాన్ని ఒక ఆదాయ వనరుగా భావించి ఇష్టారాజ్యంగా లైసెన్సులు ఇవ్వడం ప్రారంభించాయి. ఫలితంగా వీధికో మద్యంషాపు నెలకొనే పరిస్థితి ఏర్పడింది. ఇక గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా బెల్టుషాపులను ప్రారంభించి మద్యాన్ని ఏరులైపారిస్తున్నారు. మద్యపానం కారణంగా సగటున నగరాలలో వినియోగదారులు 30శాతం, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సగటున 60శాతం తమ ఆదాయాన్ని మద్య, ధూమపానం కోసం వినియోగిస్తున్నారని, అందువలన ఈ రెండింటినీ వెంటనే నిషేధించాలని సామాజిక నిపుణులు, వైద్యులు, సంఘసంస్కర్తలు దశాబ్దాలుగా విజ్ఞప్తి చేస్తున్నా అవి ప్రభుత్వాల ముందు బధిర శంఖారావమే అవుతోంది. దేశంలోనికి వేగంగా చొచ్చుకువస్తున్న పాశ్చాత్య విషసంస్కృతి వలన ఈవిషపు అలవాట్లకు ఎక్కువగా యువత బానిసలైపోతుండడం బాధాకరమైన విషయం. వీటికి నగరాలలో మత్తుమందుల వ్యసనం కూడా గత అయిదేళ్ల కాలంలో తోడై యువతను కాటేస్తోంది. సమాజం పట్ల బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తూ మన సినిమాలలో కూడా మద్యపానం, ధూమపానం ఒక సహజమైన అలవాటుగా చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రజలను ఈ వ్యసనాలనుండి రక్షించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు తమవంతు కృషి చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ కృషికి ప్రభుత్వపరంగా కూడా మద్దతు తోడైనప్పుడే ధూమపానం, మద్యపానం నుండి మన సమాజం రక్షించబడుతుంది. ఇప్పటికే కేరళ, బీహార్ వంటి రాష్ట్రాలు సంపూర్ణ మద్యపానాన్ని అమలు చేస్తున్నాయి. మిగతా రాష్ట్రాలు కూడా ఈ రెండురాష్ట్రాల ప్రయత్నాలను స్ఫూర్తిగా తీసుకొని ధూమపానం, మద్యపానరహిత సమాజంకోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి. ●

# కాంగ్రెస్ ఓటమికి బాధ్యులు అంతర్గత శత్రువులే!

డాక్టర్ కె. ఆసయ్య, ఐఐఎస్

ఏ దేశంలోనైనా అధికారంలో నెగ్గుకు రావడానికి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చుననే చాణిక్యనీతిని అనుసరించి దేశంలోనూ, రాష్ట్రాలలోనూ పలు ప్రభుత్వాలు ప్రయత్నంతో అధికారాన్ని అనుభవిస్తున్నాయి. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీని, పార్టీలను బలహీనపరచి, అసత్యాలతో అనైతికంగా పలు పద్ధతులను అనుసరించి అధికారాన్ని చేజిక్కించుకోవడం 1957లో ఇండియాలోనే మొదలైంది. 1950 నుండి 1980వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలను ఎదగనీయకుండా చేసి అధికారంలో కొనసాగింది. అందుకే కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకులు ఎవరూ ఉండరు. తన పార్టీ వారే శత్రువులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్‌ను ఓడించడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేయరు. కాంగ్రెస్ వారే కాంగ్రెస్ పార్టీని ఓడించడం సహజంగా 1967 నుండి మొదలయింది. ఆనాడు కాంగ్రెస్ భూస్వాములు, లాయర్ల పార్టీ అనేవారు. అందుకే 1950 నుండి 1977, 1980-1984, 1984 నుండి 1989, 2004-2014 వరకు సంకీర్ణ ప్రభుత్వంలోనూ కాంగ్రెస్‌ను కాంగ్రెస్‌వారు బలహీనపరచడం, అధికారానికి దూరం చేయడం సహజంగా జరిగింది. కానీ ఏ ప్రతిపక్షం కాంగ్రెస్‌ను అధికారం నుండి తొలగించలేదు. కాంగ్రెస్ మద్దతుదారులు లేకుండా ఏ ప్రతిపక్షం కొనసాగేది కాదు. చివరకు తమిళనాడులో అన్నాడిఎంకెను, కేరళ, బెంగాల్‌లో కమ్యూనిస్టులను కాంగ్రెస్ చూసి చూడనట్లు కొనసాగించింది. కాంగ్రెస్‌తో కమ్యూనిస్టులు దోబూచులాడుతూ 36 సంవత్సరాలు కొనసాగాయి. 1975 అత్యవసర పరిస్థితి తరువాత కాంగ్రెస్ ఓడిపోగా జనతా పార్టీ అవతరించింది. 1980లో పుట్టి పెరిగిన భారతీయ జనతా పార్టీ వాజ్‌పాయి నాయకత్వాన అధికారానికి వచ్చి సెక్యులర్ ప్రజాస్వామ్య పద్ధతులను, రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యపరిపాలన చేసి అమెరికాతో శభాష్ అనిపించుకుంది. సెటిలైట్ కమ్యూనికేషన్ రంగంలోనే మూడో దేశంగా ఎదిగింది. 2004లో బిజెపి అధికారం కోల్పోయి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంది. కాంగ్రెస్ సంకీర్ణ పార్టీల అవినీతి, అక్రమాస్తులు కూడబెట్టుకోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పార్టీల వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది. అదే సమయంలో భారతీయ జనతాపార్టీ నూతన



నాయకత్వంలో రూపాంతరం చెందింది. ఏ స్థితిలోనైనా, ఏ పద్ధతిలోనైనా అధికారాన్ని చేజిక్కించుకోవడమే పరమావధిగా బిజెపి పనిచేసి గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని భారత్ నుండి విముక్త కాంగ్రెస్ నినాదంతో అధికారానికి రాకుండా చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చినా బలవంతంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపిలతోపాటు మాజీ కాంగ్రెస్ నాయకులైన ధనవంతులపై, మంత్రులపై మనీ లాండరింగ్ పద్ధతుల్లో ఆరోపణలు చేస్తుంది. మరికొందరిని అధికార బిజెపిలో చేర్చుకొని వారిని పునీతులను చేసి పార్టీలో అధికారపగ్గాలను అప్పగిస్తుంది. జాతీయ బిజెపి రాజకీయాలలో అందలమెక్కి ఆపరేషన్ పుష్పక్ అని, ఆపరేషన్ బెంగాల్ అని బుల్‌డోజర్ రాజకీయాలని బిజెపి ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, హర్యానా, మణిపూర్ లాంటి రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకుంది. బిజెపి పాలన ప్రాంతీయ పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారింది. అది బెంగాల్ ఎన్నికలలో తారాస్థాయికి చేరింది. బిజెపి పార్టీ మోడీ, షాల ద్వయం వ్యూహాలు, ఆలోచనల ప్రకారం నడుస్తుంది. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తలు, ఎత్తుగడులు పన్నే నాయకత్వం లోపం ఏర్పడింది. గాంధీ, నెహ్రూ కుటుంబీకులలో దమ్మున్న నాయకులు కరవైనారు. దానితో వ్యూహరచన చేసేవారు లేరు. కుటుంబ వారసులు రాహుల్‌గాంధీ, అధ్యక్షురాలు సోనియాగాంధీ మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఉపయోగించి 2015లో ముగిసిపోయిన కేసును సుబ్రమణ్యస్వామి పిటిషన్ ఆధారం చేసుకొని మనిలాండరింగ్ చేశారు అనే కేసులో రాహుల్‌గాంధీని 10 రోజులు విచారించారు. సోనియాగాంధీకి కూడా ఇ.డి సమన్లు పంపారు. వీరిద్దరిని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు దూరం చేస్తూ, కీలక సమయంలో వారిని విచారణకు పిలవడం వలన కాంగ్రెస్ పార్టీని నడిపేవారు లేరు. ఇలాంటి ఎత్తుగడలు రాజకీయాలలో సహజం. కాంగ్రెస్‌ను ముక్త భారత్ చేయడం అంతసులభం కాదు. దేశంలో 25 శాతం మంది సాలిడ్ కాంగ్రెస్ సెక్యులర్ ప్రజాస్వామ్యపార్టీ అధికారానికి రావాలని కోరుకునే ఓటర్లు ఉన్నారు. కనుక కాంగ్రెస్‌ను ముక్తభారత్ అంటే ఇండియా నుంచి తొలగించాలనుకోవడం సాధ్యమయ్యేపనికాదు. బిజెపి గెలవాలనుకోవడం తప్పుకాదు. కాంగ్రెస్‌ను దిగజార్చే ప్రయత్నం తప్పు. అందుకు మూల్యం చెల్లించుకోకతప్పదు. కాలమే దేశ దిశ, దశలను నిర్ణయిస్తుంది. 2024 ఎన్నికలు అంత ఈజీ కాదు. ●

21-1Pg7exHMNWJQE:Layout 1 1/21/23 12:13 AM Page 1



## హత్యకేసును ఛేధించటంలో సిబ్బందికి ప్రకాశంజిల్లా ఎస్పీ అభినందన

**ఒంగోలు, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** హత్య కేసులో నిందితునికి శిక్ష పడటంలో క్రియాశీలక విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ అభినందనలు తెలిపారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. 2014 మార్చి 8న రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఫిర్యాది షేక్ ఫాతిమా భర్త ముర్తుజా వలి కుమారుడు మృతుడు అయిన షేక్ చిన్న నాగూర్ తండ్రి ముర్తుజా వలి (22)ని నిందితుడు దూదేకుల చిన్న మైలాలి అతని భార్యతో చనువుగా ఉంటున్నాడని అనుమానంతో మృతుడిని ఇంట్లో నుంచి పిలుచుకుని తర్లుపాడు రోడ్డులోని అల్లూరి పోలేరమ్మ గుడి వద్దకు తీసుకెళ్లి హత మార్చాడు. ఈ ఘటనలో మార్కాపురం పోలీసు స్టేషన్ లో అప్పటి మార్కాపురం సిఐ ఏ.శివ రామకృష్ణ కేసు ద్యాప్తు చేశారు. నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.. కోర్టులో అభియోగపత్రం దాఖలుచేశారు.. తదనంతరం నిందితుడిని ఒంగోలులోని ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు మరియు జిల్లా 7వ అదనపు సెషన్స్ జడ్జి శరత్‌బాబు ఎదుట హాజరుపరిచారు.. తగిన సాక్ష్యాదారాలతో కోర్టులో నిరూపించగా, నిందితుడు హత్య చేసినట్టుగా నేర నిరూపణ అయినందున నిందితుడికి జీవితకాలం శిక్ష , రూ.500 జరిమానా విధించారు. ఈకేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్ధవంతంగా ట్రయిన్ మానిటరింగ్‌చేసి నిందితుడికి శిక్ష పడపటంలో క్రియాశీలకంగా విధులునిర్వహించిన మార్కాపురం సిఐ ఏ. శివరామకృష్ణ, అడిషనల్ పిపి సి.శ్రీనివాసమూర్తి, కోర్టు లైజన్ ఎస్ఐ యం.వేణుగోపాల్, ఏ. శ్రీనివాసులు, జె. రామకృష్ణ, సమన్లు అమలు పరిచిన హెడ్ కానిస్టేబుల్ గురువారెడ్డిను ఎస్పీ అభినందించారు.

# గిరిజన యువత చదువుకుంటేనే దేశానికి సేవ చేయగలరు

## తాండాలలో ఆధునిక సౌకర్యాలు విద్య, వైద్య రోడ్లు మరింత అభివృద్ధి జరగాలి: రాష్ట్ర గవర్నర్

**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త:** గిరిజనులంటే తనకేంతో అభిమానమని, అప్యాయత అని వారి అభివృద్ధిని కాంక్షించే వ్యక్తులలో మొదటి వ్యక్తిని నేనేనని రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు మూడు గిరిజన ప్రాంతాల్లో పర్యటించానని నేటి యువత ఉన్నత చదువులు చదివి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి బాటలో పయనించి నైపుణ్యతతో రాణించి రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా నిలిచి అభివృద్ధి దిశలో పయనించేలా గిరిజన యువత కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లాలో పాణ్యం మండలం నెరవాడ అశ్రమ పాఠశాలలో గిరిజనులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నర్ కార్యాలయ సెక్రెటరీ ఆర్‌పి సిసోడియా, గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే, ఐఎఎస్ అధికారి జాహ్నవితో పాటు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,ఉపముఖ్యమంత్రి రాజన్నదొర, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఉపముఖ్యమంత్రి అయిన అంజాద్‌బాష, స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, నందికోట్కూరు ఎమ్మెల్యే తోగూరు అర్థర్, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్‌లు పాల్గొన్నారు. గిరిజనులతో ముందుగా ముఖాముఖీ కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ ఐటిడిఏ, ట్రైబల్‌వేల్ఫేర్ డిఆర్‌డిఏ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఎరకలి, యానాది, చెంచు, సుగాలి మహిళలైన బైరి పావని, ఇండ్ల ఉషారాణి, మాపు పల్లవి, కాత్రావత్ సుగుణాభాయి అనే మహిళలతో ముఖాముఖీగా వారి నుంచి ఇచ్చిన సమాచారాన్ని సేకరించారు. వారు గతంలో తమ పూర్వీకులు ఎలా జీవించేవారు. ఎలా బ్రతికేవారు, ఎలా తిండి తినేవారు అనే జీవనశైలీ మార్పుల గురించి గవర్నర్‌కు సవివరంగా వివరించారు. ఇప్పుడు తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు కూడ చదివించుకుంటున్నామని ప్రభుత్వం అందించే నవరత్నాల పథకాల్లో భాగంగా మా జీవనశైలీలో మార్పువచ్చిందని, పలు సమస్యలను కూడ వివరించారు. ఈసందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ మాట్లాడుతూ తాను 95.90 లక్షల గిరిజన జనాభా కలిగిన ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చానన్నారు. ఆ రాష్ట్ర జనాభాలో 22.8 శాతం గిరిజనులునందున ఆ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన పుత్రులు ఎదుర్కొంటున్న



సమస్యల గురించి తనకు తెలుసన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ తెగల జనాభా 27.39 లక్షలు ఉన్నారని రాష్ట్రం మొత్తం జనాభాలో 5.53 శాతం మంది గిరిజనులు ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో 5 జిల్లాల్లో విస్తరించి వున్న 34 గిరిజన సమూహాల్లో 7 గిరిజన సమూహాలు ప్రత్యేకించి బలహీనగిరిజన సమూహాలుగా వర్గీకరించబడ్డాయన్నారు. వేల సంవత్సరాలుగా వస్తున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు వారి జీవన విధానం నుంచి మనం సుస్థిరత ఒక గొప్పపాఠానిక్న నేర్చుకుంటామన్నారు. కొండప్రాంతాల్లో నివసించే గిరిజనుల కోసం వారు ఎదుర్కొంటున్న ప్రధానంగా వైద్య, విద్య, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, కమ్యూనికేషన్ తదితర సమస్యలను అధికారులు పరిష్కరించాల్సిన అవశ్యకత ఉందని వివరించారు. రూ.4.16 కోట్ల చెక్కును మహిళలకు అందజేయడం జరిగింది. గిరిజనుల గడ్డ అడవి ప్రాంతం - ఏ అటవీ అధికారి వారిపై చేయి వేయకూడదు: - ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి రాజన్నదొరః గవర్నర్ గిరిజనుల ముఖాముఖీ సభలో మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ కొన్నిసంవత్సరాలుగా గిరిపుత్రులు అడవికి కాపాలాగా ఉంటూ అడవి సంపదను కాపాడుతున్న వారిపై అటవీశాఖ సిబ్బంది వారు స్మగ్లర్ల అని, దొంగలని అంటగడుతూ కేసులు మోపుతూ ఫారెస్టు అధికారులు చేస్తున్నదాడులు సహించేది లేదంటూ వారు స్మగ్లరు అయితే గోసిబట్టలతో బట్టలు లేకుండా ఎలా అడవిలో జీవిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో వచ్చిన గిరిపుత్రుల సమస్యలను అయా శాఖల అధికారులకు కలెక్టర్లకు పంపినా ఇప్పటికి పరిష్కారం కాకపోవడంపై అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజనులకు ఉపాధిహామి పథకం పనిదినాలు పెంచుతామని కాఫీ, రబ్బరు, తేయాకు తోటలకు కేరళ తరహాలో ఉపాధిహామి పనులు కల్పిస్తామని పేర్కొన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆర్‌యుపిపిటి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ (ఆర్‌యూపీపీ-టీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింద. ప్రస్తుతం పదోన్నతులు ఇచ్చే సమయంలోనే అన్ని క్యాడర్లతోపాటు తమకు కూడా పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, ఉపాధ్యక్షులు జి దేవేందర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సచివాలయంలో సీఎస్‌ని కలిసి వినతిపత్రం సమర్పించినట్టు కాంతికృష్ణ తెలిపారు. త్వరలో ప్రకటించబోయే ఉపాధ్యాయ పదోన్నతులు, బదలీల షెడ్యూల్‌లో భాషా పండితులకు అన్ని క్యాడర్లతో పాటు పదోన్నతులు కల్పించాలని కోరినట్టు తెలిపారు. పాఠశాలల్లోని ఉన్నత తరగతులైన 9, 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తాము గత కొన్ని సంవత్సరాలుగా పదోన్నతులు లేక తీవ్ర నిరాశా, నిస్పృహాలకు లోనవ్వుతన్నామని చెప్పారు. కాబట్టి హైకోర్టు అనుమతి తీసుకొని తుదితీర్పుకు లోబడి పదోన్నతులు కల్పించేవిధంగా విద్యా శాఖ అధికారులను ఆదేశించాలని కోరినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ప్రపంచ తెలుగు మహాసభల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని.. వాటిని అమలు పరచి పండితులకు న్యాయం చేయాలని కోరినట్టు చెప్పారు. సీఎస్ సానుకూలంగా స్పందించారన్నారు.

## ఫిబ్రవరి 22 నుంచి డైట్ విద్యార్థులకు పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా సంవత్సరం 2021-23కు సంబంధించిన డైట్ విద్యార్థుల మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 22 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శుక్రవారం విడుదల చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 22 నుంచి 27 వరకు జరుగుతాయి. ఫిబ్రవరి 22న పేపర్-1, 23న పేపర్-2, 24న పేపర్-3, 25న పేపర్-4, ఫిబ్రవరి 27న పేపర్-5ను నిర్వహిస్తారు. ఇక డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మొదటి సంవత్సరం పరీక్షలను ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నారు.

# ఏకసభ్య కమిషన్ విచారణ

≫ దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. శుక్రవారం రోజు దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా హైకోర్టు తీర్పును సమర్ధిస్తూ ఇందులో జోక్యంచేసుకోబోమని స్పష్టం చేసింది. ఇదే సమయంలో జస్టిస్ శేషసాయిరెడ్డి కందుకూరులో ఈ దుర్ఘటనపై విచారణ చేపట్టారు. ఏకసభ్య కమీషన్ కందుకూరులో సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బహిరంగ విచారణ నిర్వహించారు. మృతుల కుటుంబసభ్యులు కమీషన్ ఎదుట హాజరైయ్యారు. వారు పలు వివరాలను కమీషన్‌కు చెప్పడం జరిగింది. అలాగే పట్టణంలోని పలువురు కమీషన్ వద్దకు వచ్చి వారి అభిప్రాయాలను విన్నవించారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది అభిప్రాయాలను వారి వివరణను ఏకసభ్య కమీషన్ నమోదు చేసుకుంది. ప్రజాభిప్రాయాలను కూడా సేకరించారు. ఈ సంఘటన ఎలా జరిగి ఉంటుందనే అంశంపై వచ్చిన వారిని కమీషన్ శేషసాయిరెడ్డి ప్రశ్నించి వివరాలు సేకరించారు. కొందరు అధిక సంఖ్యలో జనాలు వచ్చారని, అయితే ఇరుకు రోడ్డు కావడంతో ఇలా జరిగిందని ప్రస్తావించారు. మరికొందరు సంఘటన జరిగినప్పుడు రోడ్డుపై పడిన వారిని సమీపంలో ఉన్న ఆసుపత్రికి వెనువెంటనే తీసుకువచ్చారని ఆ సమయంలో కొంత మంది సిబ్బంది మాత్రమే ఉంటంతో అందరికీ సకాలంలో చికిత్స అందించలేకపోయారనే భావన వ్యక్తపరిచారు. మరికొందరు రోడ్లపై ఎడాపెడా ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఈ దుర్ఘటన జరిగి ఉంటుందని చెప్పినట్లు సమాచారం.ఎరికొందరు ఈ తోపులాటపై అనేక అనుమానాలు ఉన్నాయని వ్యక్తపరిచారు. కుట్రకోణం దాగిఉందని చెప్పుకుని వచ్చినట్లు సమాచారం. ఇందుకు వారు గతంలో ఇంతకంటే పెద్ద ర్యాలీలు, సభలు, తిరునాళ్ల జరిగాయని అప్పుడు ఇటువంటి సంఘటనలు జరగలేదని గుర్తుచేశారు. మరి కొందరు గుండంకట్ట రోడ్డులో వాహనాలు నిలిపివేయడం, అధికసంఖ్యలో జనాలు రావడం, తక్కువ మంది పోలీసులు ఉండటం జరిగిందని కమీషన్ వద్ద పేర్కొన్నారు. కొందరు అధికారులు చంద్రబాబు ప్రసంగానికి అనుమతించిన చోట కాకుండా 40 అడుగులు ముందుకు వెళ్లి మాట్లాడటం జరిగిందని, అక్కడ ఇరుకు రోడ్డు ఉండటం, అక్కడ ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఒకరిపై ఒకరు ఒరిగి పడ్డారని కొందరు అధికారులు తమ వాదనను వినిపించారు. 6గంటల పాటు శేషసాయిరెడ్డి ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విచారణ చేపట్టారు. వీడియో కెమెరాలు, బాధితులు పేర్కొన్న అంశాలను నమోదు చేయడం, మరికొందరు ఇచ్చిన వినతులు స్వీకరించడం జరిగింది. ఈ విచారణ అనంతరం ఆయన జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో పాటు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య బృందం సభ్యులతో కూడా మాట్లాడారు. అయితే పామూరు రోడ్డు సంఘటన జరిగిన ప్రాంతాన్ని అధికారుల బృందంతో పరిశీలించిన కమీషన్ పక్కనే ఉన్న వైద్యశాల వద్దకు వెల్లకుండానే ఆర్‌అండ్‌బి గెస్ట్‌గౌస్ వద్ద విచారణ ప్రారంభించడం జరిగింది. అధికారుల బృందం ఒక విధంగా, బాధిత కుటుంబాలు మరోవిధంగా, కొందరు పౌరులు వేరొక విధంగా, మరికొందరు వివిధ భిన్నాభిప్రాయాలను వ్యక్తపరిచినట్లు సమాచారం. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నివేదికను తయారు చేసి త్వరలో ప్రభుత్వానికి అందజేయనున్నారు.

# ఉద్యోగ సంఘాల నడుమ మాటల యుద్ధం

≫ గవర్నర్‌కు తెలిపారు. ఉద్యోగుల మాటల ఎలా ఉన్నా, పెన్షనర్లు పెన్షనులు చెల్లించిన వైఖరిపై ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు ట్రెండైంది. గవర్నర్‌ను కలిసిన సందర్భంలో తమ సమస్యలపై ఏప్రిల్‌నుంచి ఆందోళన చేస్తామని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ప్రకటించారు. ఈ సందర్భంలోనే ఆయన ఎన్జీవో సంఘాల తీరును ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో సూర్యనారాయణ ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలవడాన్ని ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, శివారెడ్డి ఖండించారు. ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం సరికాదని, అటువంటి ఉద్యోగ సంఘాలను సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై సూర్యనారాయణ స్పందించారు. బండి శ్రీనివాసరావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్నారు. ఉద్యోగుల సర్వీసులు నియంత్రించే అధికారం గవర్నర్‌కే ఉంద కాబట్టి ఆయనను కలిసామన్నారు. వేరే సంఘం పేరుగాని, ఇతర సంఘం నేతల ప్రస్తావన కానీ చేయలేదన్నారు. ఉద్యోగుల వేతనాలు ఒకటో తేదినే చెల్లించాలని చట్టం ఉందన్న ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ఈ విషయాన్ని నిరూపించాలని డిమాండ్ చేసారు. అటువంటి చట్టం ఇప్పటికే ఉండి ఉంటే తాము క్షమాపణ కోరతామని సూర్యనారాయణ తలిపారు. ఒకటో తేదిన జీతాలు చెల్లించాలన్న జీవోలు ఉన్నాయే తప్ప చట్టం లేదన్నారు. తాము ప్రభుత్వ విధానాలపై రేపట్నుంచి సమ్మె చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దొడ్డిదారిన గుర్తింపు తెచ్చుకోలదేని స్పష్టం చేసారు. జీతాల విషయంలో చట్టం చేయమంటే సంఘం గుర్తింపు రద్దు చేయమంటారా అని ప్రశ్నించారు. తమ వెనుక లక్షలాది మంది మనోభావాలున్నాయని వెల్లడించారు. తమ సంఘం గుర్తింపుపై ఫిర్యాదులు చేసారన్నారు. కోర్టు వెళ్ళారని గుర్తు చేసారు. ఏపీఎన్జీవో సంఘం నాయకులు తమ సంఘం గుర్తింపును సరికాదంటే స్వయంగా ముఖ్యమంత్రి సంతకం చేసి గుర్తింపు ఇచ్చారన్నారు. అడ్డు అదుపులేకుండా ఏపీఎన్జీవోల సంఘం నడుస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కార్ ఆరోపించారు. ఏపీఎన్జీవోల సంఘం ప్రభుత్వానికి దగ్గరయిందన్న ఆరోపణలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ఖండించారు. మేము ఉద్యోగులు ప్రతి సారి నెల మొదటి రోజున వేతనాలు ఇవ్వాలనే పరిస్థితిపై డిమాండ్ చేస్తున్నామన్నారు. పెన్షనరులకు ముందు పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై తాము పోరాటం చేస్తామన్నారు. తమ సంఘాలతోను, జాయింట్ యాక్షన్ కమిటీతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు గవర్నర్‌కు చెప్పాలి తప్ప ఇతర ఉద్యోగ సంఘాలను విమర్శించకూడదన్నారు. సూర్యనారాయణ అలా చేసినందునే తాము ప్రత్యారోపణ చేసామన్నారు. ఏపీ ఎన్జీవోస్ సంఘం సాధించిన కారుణ్య నియామక ఉత్తర్వు ద్వారానే సూర్యనారాయణకు ఉద్యోగం వచ్చిందన్నారు. ఉద్యోగ సంఘాల ఆరోపణ, ప్రత్యారోపణలు ఇలా ఉంటే పెన్షన్ల చెల్లింపులో ప్రభుత్వ వైఫల్యంపై కొందరు పెన్షనర్లు హైకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం లక్షలమంది జనవరిలో చెల్లించాల్సిన జీతాలను, విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్లు నిలిపివేసింది. వీటిని ట్రెజరీ కార్యాలయంలో ఆమోదించినా సీఎంఎఫ్ఎస్ స్టేటస్‌లో పెండింగ్‌లో ఉంచారు. దీంతో ఈ వేతనాలు, పెన్షనులు జనవరి వేతనాలతో కలిపి ఫిబ్రవరిలో వచ్చే అవకాశం లేదని అధికారులంటున్నారు. జనవరి నెల జీతాలు మాత్రమే ఫిబ్రవరిలో వస్తాయని, సీఎంఎఫ్ఎస్ దగ్గర పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఎప్పటికి వస్తాయో చెప్పలేమని ట్రెజరీ అధికారులు అంటున్నారు. ఈ పరిస్థితులు నడుమ పెన్షనర్లు తమకు రావాల్సిన పెన్షన్లు అందకపోవడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## పట్టాభిపురం హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గుంటూరు, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సిటీలోని పట్టాభిపురం రవీంద్ర నగర్ మునిసిపల్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.. పదవ తరగి క్లాసు రూమ్‌ను పరిశీలించి విద్యార్థులకు సమ్మెటివ్ ఎగ్జామినేషన్స్-1లో వచ్చిన మార్కులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థుల హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. 40 మంది విద్యార్థులకు 31 మంది హాజరు అయినట్టు గమనించి వందశాతం విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లెక్కల సబ్జెక్టులో 95మార్కులు వచ్చిన మీర్ సైదా, ఇంగ్లీషులో 89 మార్కులు సాధించిన యూసఫ్ లుకామన్, 86 మార్కులు పొందిన బి.గిరిధర్, 89మార్కులు పొందిన బి.సంరక్షిత లను అభినందిస్తూ పెన్స్ బహూకరించారు.. ఏప్రిల్‌లో ఫైనల్ పరీక్షలు జరగనున్నాయని, దానికి ముందునిర్వహించే ప్రీఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారికి మంచి బహుమతులు ప్రదానం చేస్తానని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు లెక్కలపై ప్రశ్నలు అడుగుతూ, లెక్కల సబ్జెక్టు ఏమంత కష్టమైందని కాదని మనసు పెట్టి అర్థంచేసుకుంటే చాలా సులభమన్నారు.. అలాగే డ్రాయింగ్ క్లాసును సందర్శించి విద్యార్థుల డ్రాయింగ్



పరిశీలించి అభినందించారు.. అనంతరం మనబడి, నాడు-నేడు కింద మంజూరు అయిన రూ.1.88 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. ఎంఇఒ ఖుద్దూస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.వీరబాబు, ఉపాధ్యాయులు ఎన్‌బి తికల్, బిఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు సూచన

### 31లోగా వైద్యులు ఇచ్చిన సర్టిఫికెట్లను సమర్పించాలి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** పోలీసు కొలువుల్లో భాగంగా అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు నేరుగా రాత పరీక్ష రాసేందుకు గానూ ఈ నెల 31వ తేదీలోగా దీనికి సంబంధించి వైద్యులు ఇచ్చే సర్టిఫికేట్లను సమర్పించాలని పోలీసు నియామక మండలి వెల్లడించింది. వీటిని డిజిపి కార్యాలయంలోని పోలీసు నియామక మండలి కార్యాలయంలో ఇవ్వాల్సి వుంటుందని పేర్కొంది. ఈ మేరకు మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం పోలీసు కొలువులకు సంబంధించిన అర్హత పరీక్షల్లో పాస్ అయిన గర్భిణీలు, బాలింతలకు నేరుగా రాత పరీక్ష రాసేందుకు అనుమతిస్తున్నామని ఆయన తెలిపారు. అయితే రాత పరీక్షలో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు పరీక్షలకు సంబంధించిన తుది ఫలితాలు వచ్చిన తరువాత పిఎంటి, పిఈటి పరీక్షలకు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని, ఇందులో ఉత్తీర్ణులైన వారినే ఎంపిక చేస్తారన్నారు.

# బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు




సమావేశంలో మాట్లాడుతున్న సిపి స్టీఫెన్‌రవీంద్ర

### బేసిక్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి
### 2023 సంవత్సర లక్ష్యాలపై బాలానగర్ జోన్ పోలీసులకు దిశానిర్దేశం
### నేరాల నియంత్రణ, దర్యాప్తు తీరుతెన్నులపై సిపి స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం

**హైదరాబాద్ (జీడిమెట్ల) జనవరి 20, ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధి బాలానగర్‌జోన్ డిసిపి కార్యాలయంలో కమీషనర్ స్టీఫెన్‌రవీంద్ర శుక్రవారం జోన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల అధికారులతో క్రైమ్ సమీక్షాసమావేశం నిర్వహించి 2023 సంవత్సరానికి గాను ఛేధించే లక్ష్యాలపై దిశానిర్ధేశం చేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధులలో నేరాలను నియంత్రణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కన్విక్షన్లను తీసుకురావడంతో పాటు సెక్టార్ ఎస్సైల పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సెక్టార్ ఎస్సైలది కీలకపాత్ర అని వారి వారి సెక్టార్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నేరాలను నియంత్రించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళాలన్నారు. ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్ షీట్స్ ద్వారా ఎప్పటికప్పుడు సెక్టార్ ఎస్సైల పనితీరు అంచనా వేయడం జరుగుతుందన్నారు. కోర్టు పని, ఎన్‌ఫోర్స్‌మెంట్ పాయింట్స్ బుక్, పోలీసింగ్‌కి సంబంధించిన వివిధ నైపుణ్యాలు, న్యాయ పరిజ్ఞానం, నేర పరిశోధనలో నాణ్యత, సాంకేతిక నైపుణ్యాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని సెక్టార్ ఎస్సైలకు మార్కులు ఇచ్చి వారి పనితీరును పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజిపి తెలిపినట్లుగా 5హెచ్, 5డబ్ల్యూ, టిఐపి వంటి పద్ధతులతో నేర పరిశోధనలో నాణ్యత పెంచాలన్నారు. అదే విధంగా ఇన్‌స్పెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్పష్టమైన లక్ష్యాలు, స్పష్టమైన గమ్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రతివారం లా అండ్ ఆర్డర్‌పై ఇన్‌స్పెక్టర్లు సమీక్షలు చేయాలని తెలిపారు. సాక్ష్యాలను సేకరించడం, సంబంధిత న్యాయమూర్తులను సంప్రదించి త్వరితగతిన బాధితులకు న్యాయ సేవలు అందించాలన్నారు. డిసిపిలు 15రోజులకు ఒకసారి, ఎసిపిలు వారం రోజులకు ఒకసారి, డిఐలు తరచుగా సమీక్షాసమావేశాలు నిర్వహిస్తూ నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సెక్టార్ ఎస్సైల పనితీరుపై తానే స్వయంగా దృష్టి సారిస్తానన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ జోన్‌లోని చిన్న పెద్దతరహా పరిశ్రమలు, ఎంఎస్ఎంఈఎస్ ప్రాంతాలు పెట్టుబడులకు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నందున నేర నియంత్రణ, శాంతి భద్రతలను అదుపులో ఉన్నట్లైతే యువతకు ఉపాధఙ కల్పన జరుగుతుందన్నారు. 2023 సంవత్సరానికి అన్ని పోలీస్‌స్టేషన్‌ల సిబ్బందికి నేరాల నియంత్రణలో సాధించాల్సిన లక్ష్యాలపై దిశా నిర్దేశం చేయడం జరిగిందని, అదే విధంగా విజిబుల్ పోలీసింగ్, ప్రోయాక్టివ్ పోలీసింగ్ పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. గస్తీ వాహనాలు ఎల్లవేళలా ప్రజారద్దీగా ఉండే ప్రాంతాలు, కూడళ్ల వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కేసుల పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలన్నారు. ఆయా స్టేషన్‌లలో నమోదైన అన్ని కేసులను చట్ట ప్రకారం నాణ్యమైన పద్దతులలో దర్యాప్తు చేసి త్వరితగతిన చార్జ్‌షీట్లు వేసి కోర్టులలో దర్యాప్తు అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తదనుగుణంగా పాయింట్ పుస్తకాల పునఃవ్యవస్థీకరణ చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌ల వారీగా కేసులను త్వరితంగా లోక్ అదాలత్, కన్విక్షన్లు తీసుకురావాలన్నారు.

**ట్రాఫిక్ సమీక్ష.. 2023 లక్ష్యాలు**

ట్రాఫిక్ అధికారులతో సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గేలా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రూరల్ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలలో అవసరమైతే లా అండ్ ఆర్డర్ పోలీసుల సహాకారం తీసుకోవాలని సూచించారు. రోడ్డు ఇంజినీరింగ్ పనులకు సంబంధించి వివిధ స్టేక్ హోల్డర్లతో భాగస్వామ్యం చేసుకొని పనిచేయాలని పేర్కొన్నారు.

**కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత**

షామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న 2020 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ షరీఫ్ ఇటీవల విధి నిర్వాహణలో భాగంగా వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. షరీఫ్ బార్య, కుటుంబసభ్యులకు సిపి స్టీపెన్ రవీంద్ర డిసిపి, ఎసిపిల సమక్షంలో రూ,25లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు.



## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే.. రాష్ట్రాన్ని దోచుకుంటున్న బిఆర్ఎస్

### ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ త్యాగాలు చేసి తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీ తెలంగాణాను దోచుకుంటుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్ మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీనియర్ నేతలు షబ్బీర్‌అలీ, చిన్నారెడ్డి, నదీమ్ జావిద్, కమలాకర్‌రావు, అనంతుల శ్యాంమోహన్, అనిల్‌యాదవ్‌లో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చే సమయానికి రూ.10వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పాటు చేస్తే, కెసిఆర్ ప్రభుత్వం రూ.5లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ప్రజల ఆశలను కెసిఆర్ నెరవేర్చ లేకపోయారన్నారు. తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లయినా రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ లేకుండా కూటమీ ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్‌ను బలహీన పరిచేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అన్నారు. పార్టీలో వేరువేరు వాదనలు వినిపించినా, పార్టీ కోసం అంతా కలిసి కట్టుగా పనిచేస్తారన్నారు. ఎంఐఎం పార్టీ బిజెపికి బి టీం అని, ఎంఐఎంతో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదన్నారు. బిజెపి ప్రతిపక్ష పార్టీలను చీల్చి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్ర లక్ష్యాలను నెరవేరే వరకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు.

# వెంకటనగరంలో గడప గడపకు మన ప్రభుత్వం

**పాయకరావుపేట రూరల్, జనవరి 20 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం వెం కటనగరంలో శుక్రవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలఎమ్మెల్యే గొల్లబాబూరావు పాల్గొన్నారు. గ్రామంలో పర్యటిం చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడి అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులు అందరికీ అందుతున్న విషయం అడితెలుసుకుని సంతృప్తివ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి అమల ుచేస్తున్న నవరత్నాల పథకాకరపత్రాలనఅందరికీ అందచేసారు. ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి లంకసూరిబాబు, వైకాపామండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరా వుమత్స కారనాయకులు చోడిపల్లిశ్రీనివాస్, పలువురు వైసీపీనాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అంకంపేటలో అంగన్వాడీ పిల్లలకు వైద్యపరీక్షలు

**పాయకరావుపేట రూరల్, జనవరి 20 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాథమికవైద్యఆరోగ్యకేంద్రం పరిధి పాల్తేరు-2గ్రామసచివాలయం అంకంపేట గ్రామంలో శుక్రవారం ప్రారంభించిన ఫ్యామిలీడాకాన్సె ప్టక్లినిక్‌లో భాగంగా డాక్టర్ వైతులసీనవీన, 104 మెడికల్ ఆఫీసర్ రత్నశేఖంసంయుక్తంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బిపి, షుగర్‌ఫిట్సు, థైరాయిడ్, క్యాన్సర్, పక్షవాతం, టివి, గర్భిణీమహిళలు, బాలింతలకపరీక్షలు చేసారు. అంగన్వాడీ పిల్లలకు రక్తపరీక్షలు నిర్వహించి సూచనలు సలహాలనఅందచేయడంతో పాటుగా మందులను పంపిణీచేసినట్లు హెల్త్ ఆఫీసర్ సిహెచ్‌గ్లోతెలిపారు. మంచానపడి ఉన్న దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులను వైద్యాధికారులతగిన పరీక్షలు నిర్వహించి సూచనలు సలహాలను తెలియచేసినట్లు కాంట్రాక్టుహెల్త్ అసిస్టెంటఅలాగే మలేరియా ఇంచార్జి నోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలియచేసారుఈ కార్యక్రమంలో హెల్తుసెక్రటరీ ఉమామహేశ్వరి, 104 డిఈఓ డిశివలక్ష్మి,అంగన్వాడీటీచర్లు, ఆశాకార్యకర్తలు, గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భోజన వంటకాలపై సిఐ సంతృప్తి

**పాయకరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త**



జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం వంటలను పాయకరావుపేట సిఐ అప్పలరాపరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం పాయకరావుపేట పట్టణ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలవిద్యార్థులకు అందిస్తున్న భోజన వంటకాలను పర్యవేక్షించారు. నేటిరోజున అన్నం, ఆకుకూరపప్పుఉడికించిన గుడ్డు, వేరుశెనక చెక్కీలను మెనూ నిభందనల ప్రకారం విద్యార్థుల భోజన పధార్థాలుగఅందిస్తున్నట్లు భోజన నిర్వాహకులు సిఐ అప్పలరాజుకు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంరుచికరంగా అందిస్తున్నట్లుగా తెలుసుకున్న సిఐ అప్పలరాజు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఐసిడిఎస్ అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించండి

## - ఇ.భోనంగి సర్పంచ్ శ్రీనివాస్

**పరవాడ, జనవరి 20, ప్రభాతవార్త**

ఐసిడియస్ అధికారులు తమ గ్రామంలో అంగనవాడి కార్యకర్త ఎంపికలో న్యాయబద్ధంగా వ్యవహరించాలంటు ఇ.భోనంగి సర్పంచ్ బొద్దను శ్రీనివాసరావు కోరారు. ఈమేరకు శుక్రవారం సర్పంచ్ శ్రీనివాస్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈసందర్భంగా అయన తెలిపిన వివరాల మేరకు ఇ.భోనంగి శివారు గ్రామం బొద్దపువానిపాలెంలో అంగనవాడి కార్యకర్త తన ఉద్యోగానికి రాజీనామా చేయడంతో అక్కడ ఖాళీ ఏర్పడిందని అన్నారు. ఈ ఖాళీ భర్తికి ఐసిడియస్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయగా తమ గ్రామానికి చె ందిన 9 మంది ఈనెల5వ తేది వరకు ఉన్న గడువులో ధరఖాస్తులు చేసారని వీరికి సర్టిఫికెట్‌ల తనిఖీలు కూడా పూర్తి అయ్యాయని అన్నారు. కాగా అంగనవాడి కార్యకర్త ఏంపికలో ఐసిడియస్ అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిడికి గురికాకుండా తమ గ్రామం నుండి గడువులోగా ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేయాలని తాను అధికారులను కోరుతున్నానని అన్నారు.ఐసిడియస్ అధికారులు సక్రమంగా వ్యవహరించి కార్యకర్తను ఎంపిక చేయాలని సర్పంచ్ శ్రీనివాస్ పత్రికా ప్రకటనపై సబ్బవరం ఐసిడియస్ సిడిపిఓ లలితకుమారిని ఫోన్ ద్వారా ప్రభాతవార్త బొద్దపువానిపాలెం అంగనవాడి కార్యకర్త ఉద్యోగానికి ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి.ఏంపిక ఎవిధంగా చేస్తారని వివరణ కోరగా తాను ప్రస్తుతం కార్యాలయంలో లేనని బొద్దపువానిపాలెం కార్యకర్త విషయంలో ఎన్ని ధరఖాస్తులు వచ్చాయో ఇప్పుడు చెప్పలేనని అన్నారు.తనకు అనేక పనులు ఉంటాయని తనకు వీలు కలిగినప్పుడు వివరణ ఇస్తానని అంటు విషయం దాటవేసారు.ఈ విషయంలో ఐసిడియస్ అధికారులు ఏరకంగా వ్యవహరిస్తారో వేచిచూడాలి.

# గ్రామాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించండి

## సింహాద్రి ఎన్టీపిసి సమీప గ్రామాల సర్పంచ్‌లు

**పరవాడ, జనవరి 20, ప్రభాతవార్త**



ఎన్టీపిసి సింహాద్రి సియస్ఆర్ నిధులు మరిన్ని కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలంటు సింహాద్రి సమీప గ్రామాల సర్పంచ్‌లు ఎన్టీపిసి హెడ్ గ్రూప్ జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా నుకోరారు. శుక్రవారం ఎన్టీపిసి సింహాద్రిలో సర్పంచ్‌లతో సియస్ఆర్ నిధుల ఖర్చు కోసం సూచనలు, సలహాలు కోరడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎన్టీపిసి అధికారులు తమ సంస్థ సియస్ ఆర్ నిధులు ఖర్చు విషయంలో ఎక్కువ శాతం సమీప గ్రామాల అభివృద్ధికి మౌళికయ సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తున్నామని సర్పంచ్‌లకు వివరించారు. అలాగే రాబోయె ఆర్థిక సంవత్సరంలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టవల్సిన అభివృద్ధి గురించి సర్పంచ్‌ల నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి అధికారులు జిజియం యస్‌కె సిన్హా,మాధ్యూ, పద్మప్రియ,వివిజయన్,రుమాడిశర్మ,అనిత్ కుమార్, శ్రీమంత మహాపాత్రో, ప్రకాశరావు, సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, బి కనకారావు, సన్యాసినాయుడు, మషేను, సుజాత ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**



ప్రతీ ఇంటా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయితీ జి.కొత్తపల్లి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ కూంట్రు కాంతం అద్యక్షతన కార్యక్రమం జరిగింది. జి.కొత్తపల్లి గ్రామంలో గిరిజన మహిళలు ఎమ్మెల్యేకు పూలమాలలను వేసి హారతులను ఇచ్చి ఘన స్వాగతం పలికారు. జి.కొత్తపల్లి గ్రామంలో ప్రతీ వర్షాకాలంలో కొంగ వాగు నీరు గ్రామంలోకి వచ్చి ఇళ్ళన్నీ చెమ్మగిల్లి నివాసం లేని పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రభుత్వ పధకంలో ఇళ్ళు, సిసి రోడ్లు, డెయినేజీలు కావాలని కోరారు. రూ.4లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణంలో జరిగిన రూ.2.50 లక్షలు పనికి బిల్లులు అవ్వలేదని వైసిపి నేత చవల జయబాబు ఎమ్మెల్యేకు వివరించారు. భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. స్కూల్ ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ చేతికి అందే ఎత్తులో ఉందని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని, విద్యుత్ స్థంబం లేక చెక్క స్థంబంపై ఏర్పాటు చేసుకున్న విద్యుత్ లైన్‌ను ఎమ్మెల్యేకు చూపించారు. సమస్యలను పరిష్కరించమని సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్‌ను ఆదేశించారు. గ్రామానికి చెంది కొచ్చా రావులమ్మ నిర్మించుకుంటున్న ప్రభుత్వ పధక ఇల్లును ఎమ్మెల్యే చూసారు. కొండలింగంపర్తి గ్రామ ఆర్అండ్‌బి రోడ్డు నుండి జి.కొత్తపల్లి వరకూ ఉన్న రహదారితోబాటు మధ్యలో వంతెన కావాలని గిరిజనులు ఎమ్మెల్యేను కోరారు. ఇప్పటికే ఈరహదారి సమస్యపై జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి అనుమతులను పొందామని నిధులు విడుదల కావాల్సి ఉందని యంపిపి గోము వెంకటలక్ష్మి గ్రామస్థులకు వివరించారు. వంచంగి గ్రామంలో లోఓల్టేజీ సమస్యపై నూతన ట్రాన్స్ పార్మర్ కావాలని, మినీ తాగునీటి పథకం కావాలని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. రాత్రి కావడంతో బాటు ఎమ్మెల్యే ధనలక్ష్మి ఒక్కసారి అలసటకు గురైనారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, మండల వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, తొంటా ఆదిరాజు, ఉపసర్పంచ్ కొర్రాబు పద్మావతి, యంపిడిఓ కోసు బాపన్నదొర, ఉపాధి ఏపిఓ సురేష్‌కుమార్, ట్రాన్స్‌కో సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్, హౌసింగ్ ఏఇ చలపతి, వెలుగు సిసి గౌరమ్మ, ఐసిడియస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, వైసిపి నేతలు జుర్రా జాన్‌బాబు, రాళ్ళగడ్డ అర్జున్, చవల జయబాబు, పాతగొలుసుల రమేష్‌బాబు, కోసూరి ధర్మరాజు, జర్తా సావిత్రి, జర్తా రాజేశ్వరి, గోము అక్కమ్మ, కూంట్రు అర్జున్, వేమా వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సుమ్మర్ల రాంబాబు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.

# జాతీయ రహదారి భూసేకరణలో 2013 సం. ప్రకారం పరిహారం చెల్లింపు

## : సబ్‌కలెక్టర్ శుభంబన్సల్





**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐపోలవరం నుండి రాజవొమ్మంగి మండలం శివారు వరకూ 516 ఈ జాతీయ రహదారి భూసేకరణలో 2013సం.సెక్షన్ 26 ప్రకారం భూములకు పరిహారం ఆధారాలు ఉంటే ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభంబన్సల్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి సచివాలయంలో జాతీయ రహదారి నిర్మాణ పనులల్లో జెడ్డంగి, మర్రిపాలెం గ్రామాలకు చెంది ఇళ్ళు, భూములు నష్టపోతున్న వారితో పరిహార అభ్యంతరాలపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా సభలో సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ 620 ఎకరాల భూమి రహదారి నిర్మాణంలో అవసరమని గుర్తించామన్నారు. ప్రస్తుతం 120 ఎకరాల భూమి కోసం మాత్రమే నాలుగు మండలాల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామని సభలో వెల్లడించారు. భూసేకరణలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, ఆధారాలు లేకుండా పరిహారం ఇవ్వబడదని అన్నారు. 28 రైతులుతో నష్టపరిహారంపై సబ్‌కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా 500 ఎకరాలపై 3ఏ అనుమతులు వచ్చిన తరువాత 3డి పబ్లికేషన్ జరుగుతుందన్నారు. అప్పుడు ఇదే తరహాలో గ్రామసభలను పెడతామన్నారు. వట్టిగడ్డ సచివాలయం వద్ద కూడా గ్రామసభ జరిగింది. ఈకార్యక్రమంలో అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్‌శ్రీవాస్తవా, మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, అల్లు సత్యనారాయణ, రంపచోడవరం డిప్యూటీ తహాశీల్ధారు శ్రీధర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, తంటికొండ ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ విఆర్వోలు సీతారపు నానాజీ, నాగేశ్వరరావు, మహాలక్ష్మి, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

# నక్కపల్లి హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం


**నక్కపల్లి, జనవరి 20 ప్రభాతవార్త**



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 1976-77లో పదవ తరగతి చదువుతున్న పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఉదయం స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణలో నిర్వహించనున్నామ నిర్వాహకులు డివిరామారావు, గోపాలాచార్యులు, నూకయ్యశెట్టి తదితరులు తెలియజేశారు.నాలుగు దశాబ్దాల క్రితం చదువుకున్న వీరంతా వివిధప్రాంతాల్లో వివిధ రంగాలలో స్థిరపడ్డారవారంతా ఒకేచోట కలుసుకోవాలనే ఆశ ఇంతకాలానికి నెరవేరనుందని ఆనందం వ్యక్తం చేస్తున్నట్టుతెలిపారు. కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధికి తామంతాసహకరించాలని నిర్ణయించామని తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు ఎ.రంగసాంమాష్టారును ఈ సంధర్భంగా సత్కరించనున్నామని వారు తెలియజేశారు.

# గంగవరంలో బిజెపి ప్రవాస్ యోజన

**గాజువాక, జనవరి 20, ప్రభాతవార్త**



గాజువాక 64వ వార్డు గంగవరంలో బిజెపి ప్రవాస యోజన శక్తి కేంద్ర ప్రముఖ్ సీనియర్ నాయకులు గరికిన పైడిరాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొని పోలింగ్ బూత్ 291, 292, 293 కమిటీలను వేసి బిజెపి ఓటర్లను వివరాలు అడిగి తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రవాస్ యోజన ఇంచార్జి కేంద్ర మంత్రి మురళీధరన్, రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు, జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర సూచనల మేరకు నియోజకవర్గంలో ప్రతి రోజు ఆయా వార్డులో గల నాయకుల ఇంటికి వెళ్లి కలసిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బూత్ స్దాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి కమిటీలకు వేస్తున్నామని చెప్పారు. జనవరి నెల ఆఖరు వరుకు నియోజకవర్గంలో పర్యటిస్తామని అన్నారు. కార్యక్రమంలో గరికిన మాధవి, కంబాల రాజన్న, గరికిన శివ, కావూరి సత్తమ్మ, కంబాల చిన్న పైడిరాజు, మైలిపిల్లి చిన ఏర్రయ్య, కంబాల నూకరాజు, కావూరి రాజన్న, కంబాల కాదమ్మ, గరికిన నూకాలతల్లి, పల్లేటి నందమ్మ, కంబాల దానయ్య, కావూరి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# యూపీ ఆవిర్భావ దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

**గాజువాక, జనవరి 20, ప్రభాతవార్త**



విశాఖ పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురంలోని జీవీఎంసీ మైదానం(కోరమండల్ గేటు ఎదురుగా)లో ఈనెల 22న జరగనున్న ఉత్తరాప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల గోడపత్రికను బీజెపి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు శుక్రవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపీ, బీహార్ ప్రాంతాల ప్రజలు ఎక్కువుగా ఉన్న ఈ ప్రాంతంలో వేడుకలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాలతో ప్రస్తుతం ఆ ప్రాంతం నుండి రాజ్యసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తున్నానిన గుర్తు చెశారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అన్న నినాదంతో జరుగుతున్న ఈ వేడుకలకు ఢిలీ ఎంపీ మనోజ్ తివారీ ముఖ్య అతిధిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దాడి రమేష్, రమాకాంత్‌సింగ్, మహేష్, ప్రసాద్ సింగ్, గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, సుబ్రమణ్యం, ఎల్.రామకృష్ణ, జి.పైడిరాజు, టి.సింగ్, మనీందర్‌సింగ్ మణి, ఎస్‌కె సింగ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, ఇతర రాష్ట్రాల ప్రజలు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ ఎంవీవీ

**గాజువాక, జనవరి20, ప్రభాతవార్త.**



పీవీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మెగా రక్తదాన శిబిరం గోడపత్రికలను శుక్రవారం విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతీ ఏటా జనవరి 26న జరిగే రక్తదాన శిబిరం ఈ ఏడాది కూడా గ్రాండ్ సక్సస్ ఆవ్వాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జీవీ, ట్రస్ట్ వ్యవస్థాపకులు, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# మదిని దోచిన మధుర గీతాలు



**జగదాంబ, జనవరి 20, ప్రభాతవార్త**

దేవీ సుస్వరాలు సినీ సంగీత సేవా సంస్థ అధినేత్రి లాయర్ శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర వ్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది.బొమ్మిడి సత్యనారాయణ,శ్రీదేవి కలిసి పాడిన ఇది కలయని నేననుకోనా, గంగాధర్, మనుపల్లా పాడినచిటపట చినుకుల తాళం, లోకేష్ లయ పాడిన వానవల్లప్పా, మహమ్మద్‌ఖాన్ పాడిన ఇదే పాటా ప్రతిచోటా, కోటేశ్వరరావు,మనోరమ పాడిన ఓ సీతా వదలనిక తోడవుతా, ఎస్ఎస్ఎన్ రాజు పాడిన చట్టానికి-న్యాయానికి వంటి మదుర గీతాలు ఆలపించి శ్రోతలను అలరించారు.వీరితోపాటు జాస్మిన్,శైలజ, రామ్మోహన్,రాంబాబు,రత్నకుమారి తదితరులుపాడారు. ముందుగా కళారంగ ప్రతనిధులు చెన్నా తిరుమలరావు,సన్‌మూర్తి, కె.మంజుల, పి.శ్యాంసుందర్, రాధారాణిలు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.

# స్వరమాలిక సంగీత సంస్థ సినీ సంగీత విభావరి నేడు

**జగదాంబ, జనవరి 20, ప్రభాతవార్త**

స్వరమాలిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సాయంత్రం 6 గంటలకు విశాఖ పౌరగ్రంధాలయంలో నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి తెలిపారు.ఈ సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయనీ, గాయకులు పలు చిత్రాల్లోని మధుర గీతాలనుఆలపిస్తారని తెలిపారు. సంగీత ప్రియులు,కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి

## లోకేష్‌తో జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న బొర్రా, ఎంవివి

**పాడేరు, జనవరి 20,ప్రభాతవార్త**




ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న యువనేత,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర విజయవంతం చేసేందుకు యువతరం ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,జి.సిసి మాజీ చైర్మన్,రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ పిలుపు నిచ్చారు.శుక్రవారం నారాలోకేష్ పార్టీ శ్రేణులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో వీరిద్దరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొర్రా నాగరాజు,ప్రసాద్‌లు మాట్లాడుతూ నారలోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆయనకు ఆయురారోగ్యాలను దేవుడు ప్రసాదించాలని దేవున్ని ప్రార్థించినట్టు ఈ యాత్ర అఖండ విజయవం సాధించాలని వారు ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో చాంపియన్‌షిప్ సాధించిన కొయ్యూరు విద్యార్థులు

## క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**పాడేరు, జనవరి 20,ప్రభాతవార్త**



ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ అనంతపురం జిల్లా దిమ్మగుడ జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సాప్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్-2023లో కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీలో శిక్షణ పొందిన కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలురుఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎనిమిది బంగారు పతకాలను,నాలుగు రజితం ,రెండు కాంస్య పతకాలను సాధించి రాష్ట్ర చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు.బంగారు పతకం,రజితం,కాంస్య పతకాలను సాధించిన క్రీడాకారులను అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశం మందిరంలో క్రీడాకారులకు చాంపియన్ షిప్ ట్రోపినిఅందజేసి,పతకాలను క్రీడాకారుల మెడలో వేసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాడేరు గిరిజనసంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణా కేంద్రం

**జగదాంబ, జనవరి 20, ప్రభాతవార్త**

ఉచిత నైపుణ్య శిక్షణా కేంద్రం ద్వారా గ్రామీణ నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్టు సంస్థ ప్రతినిధి ప్రకాష్ తెలిపారు.దీనిలో భాగంగా ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఇఎంటి), స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాల్టీ డెవలప్‌మెంట్ ఎంఎస్ ఆఫీస్, ఇంటర్‌నెట్ కాన్సెప్ట్ ఉంటాయని, 6 నెలలు ఉచిత శిక్షణ, ఉచిత శిక్షణతోపాటు శిక్షణా కాలంలో యూనిఫాం, పుస్తకాలు , ఉచిత భోజన వసతిసౌకర్యం కల్పిస్తారని తెలిపారు.దరఖాస్తుచేసుకునే వారు ఇంటర్ మార్కులలిస్టు ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు,కులధృవీకరణపత్రం, కలర్ పాస్‌పోర్ట్ ఫోటోలు ఆరు పంపాలన్నారు.అర్హత ఇంటర్ పాసై ఉండాలి.ఇతరవివరాలకు 9100466665లో సంప్రదించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన

## -జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

**అనకాపల్లి, జనవరి 20,ప్రభాతవార్త**



గత ఏడాదికన్నా 40 శాతం ప్రమాదాలను నివారించేందుకు కృషిచేస్తున్నామని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి తెలిపారు. రోడ్డుభద్రతా వారోత్సవాలులో భాగంగా శుక్రవారం స్థానిక రింగ్‌రోడ్ జంక్షన్ నుంచి నెహ్రూచౌక్ వరకు రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌతమి శాలి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్,రవాణా, ఇంజనీరింగ్, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని,నిర్మాణం, అవగాహన , రక్షణ అమలును ప్రధాన ఆయుధాలుగారోడ్ ప్రమాదాల నివారణకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. అవగాహన లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని, ప్రజలంతా రహదారి నియమాలపై అవగాహన పెంచుకోవాలని, రోడ్డపై ప్రయాణించేటప్పుడు పూర్తి అప్రమత్తతో ఉండాలన్నారు.సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ బాటసారులు వాహనదారులు నియమాలు పాటించాలన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపేవారిపై కఠినచర్యలుతీసుకుంటామని చెప్పారు. జిల్లా రవాణా అధికారి వీర్రాజు మాట్లాడుతూ రద్దు వినియోగదారలందరూ క్షేమంగా గమ్యానికి చేరాలని ఆకాంఓఇంచారు. ముఖ్యంగా హెల మ్మెట్/సీల్ట్‌బెల్ట్ ధరించడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడరాదని, పరిమిత వేగంతో వాహనాన్ని నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలువిజయభాస్కర్,సత్యనారాయణ, డిఎంహెచ్ఓ డాక్టర్ హేమంత పిడి ఆఆర్‌గ్రీఏ లక్ష్మీపతి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ప్రకాష్, రాజన్న, మురళీకృష్ణ, శివరాంగోపాల్, వెంకటరావు, పోలీస్ ఇన్‌స్పెక్టర్లుశ్రీను, మోహనరావు, పోలీస్, రవాణా, మెడికల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ శతశాతం పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

**అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 15వ తేదీ కల్లాఈక్రాప్ నమోదు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు.పిఎం కిసాన్ నూరుశాతం పూర్తిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం (ఇంటర్నేషనల్ మిల్లెట్ ఇయర్) సందర్భంగా చిరుధాన్యాలసాగు విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. తృణ ధాన్యాల ఉపయోగం, లాభసాటిసాగు గురించి రైఊతులకు అవగాహన కల్పించాలన్నారు. పశువులకు సంబందించి ఇన్స్యూరెన్స్ రైతులందరికి అందించాలన్నారు. అంతకుముందు ఆయన గత సమావేశంలోనే అంశాలలో ముఖ్యంగా రంగుమారిన ధాన్యం కొనుగోలు, పశువైద్యశాలల్లో ఔషధాల నిర్వహిన, వ్యవస పంటలపై నుండి వెళ్ళే విద్యుత్ తీగల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జి మామిడిలో సస్యరక్షణచర్యలు మొదలైన వాటిపై చేపట్టిన చర్యలను గురించి సమీక్షించారుసలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఏప్రిల్, మే నెలలో కూడా కొనసాగించాలని ప్రభుత్వానికి నివేదించాలనికోరారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూపౌరసరఫరాల ప్రధానకార్యాలయానికి అభ్యర్థనచేసామని వీలైనంత త్వరగా నూర్పిడి పూర్తిచేసుకుని రైతుబజార్ కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతుపొందడానికిరైతులకు అవగాహన కల్పిస్తూ ధాన్యం కొనుగోలుపూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని రైస్ బిల్లులు పూర్తి మద్దతుధర ఇవ్వడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని, వ్యవసాయ మండలి సభ్యులు తెలిపారు.రైతులకు అందుబాటులోఉంచాలని కోరారు. అనంతరం ఉద్యానవన శాఖకు చెందినఅరటిమామిడి తోటల పెంపకంలో సూచనలు కరపత్రాన్ని విడుదల చేసారు. సమావేశంలో జిల్లావ్యవసాయాధికారి మోహన్‌రావు,ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్‌రావు, డిఆర్‌డిఎపిడి లక్ష్మీపతి, పౌరసరఫరాల సంస్థ డిఎం.శ్రీలత, ఎల్‌డిఎం సత్యనారాయణ అనుబంధ శాఖల అధికారులు , సలహా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చినమదన గ్రామాన్ని సందర్శించిన జాయింట్‌కలెక్టర్

**అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలతోపాటుఅనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తుంది. అయితే అనకాపల్లి జిఇల్లా బుచ్చయ్యపేట మండలంలో పలుగ్రామాలతోపాటు అనకాపల్లి జిల్లా జాయింట్‌కలెక్టర్ చినమదన గ్రామాన్ని సందర్శించారు. గ్రామ అభివృద్ధిపై నేరుగా మ్రా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ , విఆర్వో, విలేజ్‌రెవెన్యూ అసిస్టెంట్, గ్రామ నాయకులు ,అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ



**జగదాంబ, జనవరి 20, ప్రభాతవార్త**

టిడిపి రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు డా.ఈతలపాక సుజాత తల్లి,మాజీ బర్మా కాఆందిశీకుల నిరుద్యోగుల సంఘం ఉపాధ్యక్షురాలు స్వర్గీయ అమరావతి వర్థంతిని పురస్కరించుకుని ఆమె తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు టిఫిన్,పండ్లు,దుప్పట్లు అందచేసారు.ఈ కార్యక్రమంలో హరి, ఈశ్వరరావు,వంశీ, యతీశ్వర్,దేవి, వర పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ వస్తువులకు అపారమైన అవకాశాలు

### ఏపి ఛాంబర్స్ అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఈఈపిసి) ఇండియా సహకారంతో ఐఈఎస్ఎస్-ఎక్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ ఇన్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌లో ఇంజనీరింగ్ వస్తువుల కోసం గ్లోబల్ ఎగుమతి అవకాశాలను మెరుగుపరచడంపై కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించింది. బి రాజశేఖర్, డిప్యూటీ కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ చాప్టర్, ఈఈపిసి ఇండియా స్వాగత ప్రసంగం చేశారు. ఏపి ఛాంబర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణ ప్రసాద్ తనకీ నోట్ ప్రసంగంలో ఇంజనీరింగ్ వస్తువులకు అపారమైన ఎగుమతి అవకాశాలు ఉన్నాయని ఆర్థిక వ్యవస్థకు ఎగుమతులు చాలా ముఖ్యమైనవని అన్నారు. ఎగుమతిదారుల ప్రయోజనం కోసం ఈసిజీసి యొక్క పథకాలను ఈసిజీసి లిమిటెడ్ రీజనల్ మేనేజర్ సుభాష్ చాహార్ వివరించారు. ఈఈపిసి భారతదేశంలో ప్రధాన వాణిజ్యం మరియు పెట్టుబడి ప్రోత్సాహక సంస్థ ఇది మిగతా 9లో

## నర్సీపట్నంలో సీఎం జగన్ సభ చూసి అయ్యన్నపాత్రుడు, కుప్పం సభ చూసి చంద్రబాబు సైకోలా మారిపోయారు

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ప్రతిపక్ష నేత నియోజకవర్గంలో కూడా అభివృద్ధి బావుట ఎగరవేసిన నేత సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ మంచిది కాదంటున్న టీడీపీ నేతలు, ఎందుకు మంచిది కాదో చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. టీడీపీ నేతల ఇంట్లో మీ నానమ్మ, మీ అమ్మమ్మ, తాతయ్యాలకు పింఛన్లు ఇవ్వడం తప్పా... ఒక్కసారి వాళ్ళను వెళ్ళి అడగండి మీకే తెలుస్తుంది. సంక్షేమ కార్యక్రమాలు కోసం మీ ఇంటికి వచ్చి దరఖాస్తు చేయడం తప్పా అని అన్నారు. లంచాలు మాట వినబడకుండా వివక్ష లేకుండా అర్హత ప్రకారం సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వడం మీకు మంచిది కాదు... వాలంటీర్ల వలన టీడీపీ నేతలకు వచ్చిన ఇబ్బంది ఏమిటో అందరికి అర్థం అయిందని అన్నారు. వాలంటీర్లపై కొంతమంది కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారం చేయడం అమానుషం అని తెలిపారు. జన్మభూమి కమిటీలలా మిగతా 9లో

## గ్రీన్ చానల్ ద్వారా అవయవాల తరలింపు





వార్త 10లో..

## సచివాలయాలు, ఆర్బికెలు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

- భీమిలి నియోజక వర్గంలో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



8లో



## చదువులతో పాటు ఆటల్లో రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



8లో

## ఘనంగా ఆడారి ఆనంద్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు





10లో

## చింతకాయల విజయ్‌కి సిఐడి నోటీసు



10లో

## ప్రతిపక్షాలు జగన్మోహన్‌రెడ్డిని ఆపలేరు : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక , జనవరి 20, ప్రభాతవార్త

ఇటీవల ఒక ప్రముఖ వార్తా పత్రికలో వాలంటీర్ వ్యవస్థపై వచ్చిన కథనం గురించి శుక్రవారం గాజువాక నియోజకవర్గం టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హుడైన ప్రతి పేదవాడికి కులం, మతం, ప్రాంతం, పార్టీలు అనే భేధాలు లేకుండా ఎక్కడ అవినీతి అన్నది లేకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా చేరుతున్నాయని నీతిగా నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్తున్నప్పుడు ప్రతి ఒక్కరూ ఈ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మిగతా9లో



## సత్యనారాయణమెట్ట రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముత్తంశెట్టి



విశాఖపట్నం జనవరి 20, ప్రభాతవార్త

ఇటీవల కాలంలో వర్షాలకు శుక్రవారం భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 12వ వార్డు సత్యనారాయణ మెట్ట ప్రాంతంలో గోడ కూలిపోవడంతో వెంటనే స్పందించిన శాసనసభ్యులు భీమిలి నియోజకవర్గం ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రెండో వార్డు ఇన్‌చార్జి నాయకులు తక్షణ చర్యలు నాడు చేపట్టడం జరిగింది. జీవీఎంసీ సాధారణ నిధులు అంచనా విలువ 74 లక్షల మిగతా9లో

## డ్రగ్ విక్రయాలపై నిఘా

- వన్‌టౌన్ పిఎస్ పరిధిలో నల్లమందు స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్
- కొనసాగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్... 43 కేసులు నమోదు
- అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు... 2.16 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం- నగరమంతా విస్తృత వాహనాల తనిఖీలు



11లో

## జగనన్న గోరుముద్ద రుచి చూసిన జిల్లా కలెక్టర్

- గోరుముద్ద రుచి బాగుంది,, రోజూ ఇలానే ఉంటుందా లేదా - నేను వచ్చానని రుచిగా వండారా అంటూ ప్రశ్నించిన కలెక్టర్- నాడు నేడు భవనాలు, విద్యార్థులతో మాటామంతీ
- టాయిలెట్స్ గోరుముద్ద వంటగది అన్నీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్

పాయకరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పాయకరావుపేట ఉన్నత పాఠశాల, బాలికల హైస్కూల్‌లో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నదానిపైశుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న గోరుముద్ద కింద విద్యార్థులకఅందిస్తున్న భోజనం పరిశీలించి అనంతరం స్వయంగా అన్నం వడ్డించుకుని వాటిని రుచి చూశారు. భోజనం చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేస్తూ రోజూ భోజనం ఇలాఉంటుందా లేక నేను వచ్చానని రుచిగా వండారా అంటూ నిర్వాహకులను సరదాగా ప్రశ్నింరోజూ భోజనం ఇలాగే ఉండాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించటాయిలెట్సును పరిశీలించారు. మంచి నీళ్ళట్యాంకు గోరుముద్ద వంటగది సరుకుల స్టాక్ పాయింట్ గది నాడు నేడు కింద నిర్మిస్తున్న భవన నిర్మాణపనులు పరిశీలించారు. అదేవిధంగా 10వ తరగతి మిగతా 9లో



## ప్లాన్‌తోనే నిర్మాణం సాగించండి... లేకుంటే అన్ని సేవలు బంద్

### జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



10లో



గిరిజన సమస్యలు పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ డా. బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్‌తో కలిసి వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 42 అర్జీలు స్వీకరించారు. స్పందనలో స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి ప్రతీ సమస్యకు పరిష్కారం చూపించాలన్నారు. (ప్రభాతవార్త, పాడేరు)

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



పాయకరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలని అనకాపల్లి జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అన్నారు. శుక్రవారం పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు సక్రమంగఅందుతున్నాయో లేదో అన్న విషయంపై పరిశీలించేందుకు వచ్చినమిగతా9లో

## జివిఎంసిని సందర్శించిన డోన్ మున్సిపల్ కౌన్సిలర్లు



8లో



## ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, జనవరి 20 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆనందరంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమీక్ష చేశారు. ఈ సమీక్షలో గర్భిణులను గుర్తించి వారికి బర్త్ ప్లానింగ్ గురించి తెలియజేయాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి ప్రయాణ సదుపాయం కల్పించాలని ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని ఎన్‌సిడి సర్వే చేయించాలని వైద్యాధికారికి సూచించారు. సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు, బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. రిజిస్టర్స్ తనిఖీ చేశారు. 100 శాతం సమయానికి హాజరు కావాలని పిహెచ్‌సీ వైద్యాధికారిని ఆదేశించారు. ప్రసవంను ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, ప్రసవానంతరం సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారులు, నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం

### ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జనవరి20,ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం మారుమూల చికుమద్దుల పంచాయితీ చివరి గ్రామాలు చికుమద్దుల గుమ్మడిగుంట, నందిపుట్ట, బొడ్డపాడు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు అధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నీ గ్రామాలలో మహిళలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని చికుమద్దుల నుండి గుమ్మడిగుంట వయ్యి డల్లపల్లి వరకు తారురోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హయాంలో చికుమద్దుల వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేశారని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గెలిచి నాలుగు సం,లు గడిచిన ఇప్పటికి తారు రోడ్డు సౌకర్యం కల్పించాలేదని గుమ్మడిగుంట గ్రామంలో కనీసం సీసీ రోడ్డు డ్రైనేజ్ సౌకర్యం లేదని తారు రోడ్డు లేక కనీసం ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలు వినియోగించుకోవడానికి కూడ అవకాశం లేకుండా పోతోందని గ్రామాలలో కనీసం ఒక్క ఇల్లు మంజూరు చేయాలని దుర్మార్గ పాలన రాష్ట్రంలో సాగుతుందని అదే విధంగా పివిటిజి సోదరులకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదనీ గతంలో సబ్సిడీ లోన్లు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని వైసిపి ప్రభుత్వం వచ్చి కనీసం ఒక్క సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ప్రజలందరు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టి గెలుపుకు ప్రజలందరు సిద్దంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలందరూ సిద్దంగా ఉన్నారని మారుమూల గ్రామాలలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేశారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, టీడీపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు, స్థానిక సర్పంచ్ సుకురు బొంజన్నదొర, గన్నేరుపుట్టు సర్పంచ్ సోకెలి కృష్ణారావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ కర్రిబాబు,మాజీ సర్పంచ్ గెమ్మెలి కన్నయ్య, ఎంపిటీసీ అభ్యర్ధి సుబ్బారావు,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు, మాజీ వార్డు మెంబర్ వలసనేని మహేష్, మర్రి సుబ్బారావు, పీసా కమిటీ సభ్యులు,జన్ని పవన్ కుమార్, గుమ్మడిగుంట టీడిపి యువ నాయకులు వలస బోయిన రాజ్ కుమార్, వలస బోయిన ప్రసాద్ రావు, వలస్నైని సంతోష్ కుమార్, కొర్ర నాగేశ్వరరావు, జన్ని చిరంజీవి, వలసనైని కొండబాబు, జాన్ని కొండబాబు, నరంగి సింహాచలం రాజు మురళి నందిపుట్ట గ్రామ టీడీపీ నాయకులు మర్రి సుబ్బారావు, గణేష్, అప్పారావు, సతీష్, అప్పన్న బాకురు గ్రామ టీడీపీ యువ నాయకులు శివకుమార్, రవి కుమార్, బాకురి మోహన్ రావు టీడీపీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు పాటించండి.. ప్రమాదాలు నివారించండి

### -జిల్లా రవాణ అధికారి ఎస్.లీలా ప్రసాద్




పాడేరు, జనవరి 20,ప్రభాతవార్త

ఈ నెల 18 నుండి 24 వరకు నిర్వహిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్ధులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డి.టి.ఓ. లీలా ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినప్పుడు మొదటి ఒక గంట చాలా ప్రభావం చూపుతుందని, ఆ సమయంలో అందించే సహాయం వల్ల మరణాలను నివారించ వచ్చని, అటువంటి గోల్డెన్ అవర్‌లో సహాయం తప్పనిసరిగా అందించాలని సూచించారు. ప్రస్తుతమున్న నిభంధనల ప్రకారం ప్రమాదంలో సాయం అందించిన వ్యక్తిపై ఎటువంటి వేధింపులు, విచారణ లు చేయటం జరగదని, అందువల్ల పోలీసుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాలన్న భయం లేకుండా చేతనైన సహాయం అందించాలని సూచించారు. అంటే కాకుండా ప్రమాద బారిన పడి న వ్యక్తిని రక్షిస్తే, రక్షకుడు ఇష్టపడి తన వివరాలు అందిస్తే అటువంటి రక్షకుడికి ప్రభుత్వం ఐదు వేల రూపాయలు నగదు పారితోషికం కూడా అందిస్తుందని, ఒకవేళ ఒకరికంటే ఎక్కువ మంది రక్షణలో పాల్గొంటే ఆ మొత్తాన్ని సమ భాగాలుగా పంపిణీ చేస్తారని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 180 మంది పైగా ప్రమాదాల బారిన పడి మృత్యు వాత పడగా అందులో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులే మృతి చెందారని, ద్విచక్ర వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కే.వాసు మాటాడుతూ అర్హత ఉన్న విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్సులు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరిస్తూ, సెల్ ఫోన్ డ్రైవింగ్, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని తద్వారా ప్రమాదాలు నివారించవచ్చని వివరించారు. అదేవిధంగా ఓవర్ రైడింగ్, స్పీడ్ రైడింగ్, చేయరాదని, అత్యవసర వాహనాలైన అంబులెన్స్, పోలీస్, ఫైర్ మొదలగు వాహనాలకు దారి ఇవ్వాలని కోరారు. డా.బి. శ్రీకాంత్ మాట్లాడుతూ, గోల్డెన్ అవర్‌లో చేయాల్సిన ప్రక్రియను ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రమాదం జరిగినపుడు నాడి పరీక్షకు మెడ కింద రెండు వేళ్ళు పెట్టి చూడాలని, నాడి స్పందించకపోతే ప్రథమ చికిత్సగా సి.పి.ఆర్. చికిత్స అందించాలని ఈ లోగా అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.చిట్టి బాబు, లెక్చరర్ విజయ్, పిఇటి ప్రసాద్ నాయుడు, డిపిఆర్‌ఓ పి.గోవింద రాజులు, డిగ్రీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలపై విద్యార్థులు భయందోళనలు వీడాలి



పాడేరు, జనవరి20,ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులు భయందోళనలు వీడాలని బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామ కృష్ణ విద్యార్థులకు తెలిపారు. ప్రతి రోజు ఉదయం ధ్యానం చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు ర్యాంకుల కోసం చూడకుండా, నైపుణ్యం పెంపొందించుకోవటానికి ప్రయత్నం చెయ్యాలన్నారు. మోదమాంబ విద్యామందిర్ పాఠశాలలో బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం, జాతీయ గీతాల పోటీలు నిర్వ హించడం జరిగింది. విద్యార్థులు పోటా పోటీగా పాడిన జాతీయ గీతాలు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్‌రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిను ముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ బూడిదే కొండబాబు, పాడేరు మండల అధ్యక్షులు పాంగి సురేష్ కుమార్, యువనాయకుడు త్రినాద్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో ఉద్యోగ సంఘాల జెఏసి అత్యవసర సమావేశం

పాడేరు, జనవరి20,ప్రభాతవార్త

ఈ నెల 21న గిరిజన ఉద్యోగ సంఘాల జెఏసి అత్యవసర సమావేశం పాడేరు తలారిసింగి గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె.రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నీలకంఠం, గిరిజ ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి శుక్రవారం పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని జరుగుతున్న దుష్ప్రచారంపై చర్చించనున్నామని వారు తెలిపారు. ఈ సమావేశానికి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, గిరిజన ఉద్యోగ సంఘ ప్రధాన బాధ్యులు, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన బాధ్యులు, అల్లూరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ ప్రధాన బాధ్యులు, ప్రధానో పాధ్యాయుల సంఘ బాధ్యులు, వసతి గృహ సంరక్షకుల సంక్షేమ సంఘ బాధ్యులు హాజరుకావాలని వారు కోరారు.

## విధులు నిర్వహిస్తున్న ప్రోగ్రామ్ అధికారులు, సిబ్బంది విధిగా

## రోజు కార్యాలయంలో హాజరై ముఖహాజరు తప్పనిసరి

### జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా




పాడేరు, జనవరి20,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా తెలియజేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ జమాల్ భాషా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రోగ్రామ్ అధికారులు, ఇతర సిబ్బంది విధిగా రోజు కార్యాలయంలో హాజరై ముఖ ఆధారిత అటెండెన్స్ (ఎఫ్.ఆర్.ఎస్)ను నమోదు చేసుకోవాలని అటెండెన్స్ ఆదారంగానే జీతాల చెల్లింపులు జుగునని విధులకు నిర్లక్ష్యంగా వ్యవహారించే వారి జీతాల కోత విధించబడునని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బంది రోజువారి విధులలో అందుబాటులో ఉంటూ వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పి.హెచ్.సిలలో విధులు నిర్వర్తిస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం పి.హెచ్.సీల నుండి సేకరించే అన్ని రిపోర్టులను సకాలంలో సేకరించి ఉన్నతాధికారులకు పంపించాలని, పూర్తి సమాచారం కార్యాలయంలో అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది అన్ని వేళలా రోగులకు అందుబాటులో ఉండాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే ప్రభుత్వ ఉత్తర్వులు సి.సి.ఏ రూల్స్ ప్రకారం చర్యలు తప్పవన్నారు. అల్లూరి జిల్లా పరిధి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బంది ముందస్తు అనుమతి లేకుండా తమ విధులకు హాజరావకుండా జిల్లా కార్యాలయానికి రాకూడదని కార్యాలయం పనుల నిమిత్తం వచ్చే సిబ్బంది విధిగా సంబంధిత అధికారి అనుమతి లేఖను తీసుకురావాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో నేరుగా కలవటానికి వచ్చే సిబ్బందికి సాయంత్రం 4గం.ల తరువాత అనుమతించబడునన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాంనకు అంతరాయం కలుగకుండా అత్యవసర సమయంలో వైద్యాధికారులకు సెలవు అవసరమైనప్పుడు సహాయ వైద్యాధికారి లుక్ ఆఫ్టర్ సంతకంతో పరిధి ప్రోగ్రామ్ అధికారి ద్వార అనుమతి కొరకు జిల్లా కార్యాలయంలో పంపించి అనుమతి పొందిన తర్వాతే విధుల నుండి సెలవులో వెళ్లాలన్నారు లేనియెడలా ఉపేక్షించేది లేదన్నారు. ఈ సమావేశంలో పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె లీలాప్రసాద్, జిల్లా డి.టి.సి.ఓ డా.విశ్వేశ్వరరావు, జిల్లా డి.ఐ.ఓ డా.ప్రభావతి, అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాక్సైట్ తరహాలోనే హైడ్రోపవర్ ప్రాజెక్టులో గిరిజన హక్కులు ఉల్లంఘన

### హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రతిపాదన నిలిపివేయాలి



పాడేరు, జనవరి20,ప్రభాతవార్త

అల్లూరి గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదనను వెంటనే నిలిపివేయాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి. అప్పలనరస కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.స్థానిక గిరిజన భవన్‌లో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ బాధితులతో సదసును జిల్లా అధ్యక్షుడు పి.లక్కు అధ్యక్షత వహించారు. పి. అప్పలనరస మాట్లాడుతూ ఎర్రవరం, పెదకోట, చిట్టంపాడు, గుజ్జెలి ప్రాంతాల్లో సుమారు 5100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర క్యాబినెట్లో 2022 డిశంబర్ 13న నిర్ణయం చేశారు. ఆంధ్రప్రదేశ్ నూతన పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెట్‌క్యాప్)ను నోడల్ ఏజెన్సీగా ఏర్పాటు చేసి కార్పొరేట్ కంపెనీలకు అటవీ సంపదను దోచి పెట్టడానికి ఆయా ప్రాంతాల్లో 8 డ్యాములు నిర్మిస్తామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నా గిరిజన గ్రామసభ అమోదం తప్పనిసరి అయితే పీసా కమిటీ కాలపరిమితి అయినందున నేడు వాటికున్నా అధికారాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి గ్రామసభ నిర్వహించాలి. గ్రామసభ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించిన ప్రాంతమంతా రిజర్వు ఫారెస్టు, పోడు వ్యవసాయం, జిరాయితీ భూమితోపాటు ఉమ్మడి, అటవీ వ్యవసాయ యాజమాన్య హక్కులు ఆదివాసులకు కలిగిఉందని రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మాణానికి అటవీ హక్కుల కమిటీ, (టిఏసీ) తీర్మానం పొందాలి కాని హైడ్రోపవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు గ్రామసభ, ఎఫ్.ఆర్.సి తీర్మానం అమోదం లేదని గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రోపవర్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రకటన జారీచేయడంతో గిరిజనులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అప్పలనర్స అన్నారు. ఎర్రవరం, పెదకోట, గుజ్జెలీ, చిట్టంపాడు హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణంలో సుమారు 100 గ్రామాలలో 15వేలమంది ప్రజలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టపోతారు. సాగులో వున్న వ్యవసాయ భూమి సుమారు 5000 ఎకరాలు, అటవీ భూమి సుమారు 12000 ఎకరాలు నష్టపోతారు. కాఫీ, పసుపు, ఫైనాపిల్, జామ, సీకాయ, కుంకుపూడి, చింతపండు, అడ్డాకులు, దుంపలు తదితర అటవీ ఉత్పత్తులు కోల్పోయి గిరిజనుల జీవనాధారం సర్వనాశనమౌతుంది. ఆదివాసీ ప్రాంతం జలసమాధి అవుతుంది. సీలేరు, మాండ్ విద్యుత్ పవర్ ప్రాజెక్టు వల్ల సుమారు 25వేల కుటుంబాలు తమ సొంత గ్రామాలను వదిలి మైదాన ప్రాంతాలైన చీడికాడ, దేవరాపల్లి, రావికమతం మొదలగు ప్రాంతాల్లో వలస వెళ్లి కౌలు రైతులుగా మారుతున్నారు. స్థానిక ప్రజలకు తెలపకుండా రహస్యంగా గత రెండు సంవత్సరాల నుంచి అటవీ ప్రాంతాల్లో టూరిస్టు లా, ఫారెస్టు, రెవిన్యూ, పోలీసు, ఇరిగేషన్ అధికారులు సర్వేలు నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతించడంతో గిరిజనుల పక్షాన మాట్లాడే నైతికత ప్రభుత్వం కోల్పోయిందని గిరిజనుల అబి.ప్రాయాలను గౌరవించి అదానీ, షిరిడిసాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ వారికి హైడ్రో పవర్ ప్రాజెక్టు అప్పగించాలనే రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఇప్పటికే గిరిజన ప్రాంతం తీవ్ర ఆందోళనకు గురవుతూ బంద్, ధర్నాలు నిర్వహిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారు. ప్రభు త్వం మోసపూరిత చర్యతో గిరిజన గ్రామసభ అభిప్రాయాలు లేకుండా కార్పొరేట్ కపెనీలతో చేసుకునే అగ్రిమెంట్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ మెమోరాండం) ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని సదస్సు డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి కె.పృథ్వీరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.ధనుంజయ్, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ నాయకులూ రామకృష్ణ పడల్, పేదకోట నాయకులు సింహాచలం, ఈశ్వరావు, చిట్టంపడు నాయకులు చంద్రరావు పాల్గొన్నారు.

## తపాలా శాఖ రూ.399కే 10లక్షల ప్రమాద బీమా

### టాటా ఏఐజీతో కలిసి తపాలాశాఖ కస్టమర్ల కోసం ప్రమాద బీమా పాలసీ



పాడేరు,జనవరి 20,ప్రభాతవార్త

ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోస్టల్ శాఖ ప్రమాద బీమా మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూప రింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్, అనకాపల్లి, జననాల ప్రసాద్ బాబు ప్రమాద బీమా పాలసీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాదబాబు మాట్లాడుతూ ప్రమాదాలు కుటుంబాల్లో వ్యక్తులనే కాదని మొత్తం కుటుంబాన్నే అనాధలుగా మారుస్తూ కుటుంబానికి అండగా నిలిచేవారు లేకపోవడంతో చాలా కష్టాలకు గురికావడం అలాగే ఇంటి పెద్ద ఒకవేళ రోడ్డు ప్రమాదం బారిన పడితే ఒక్కోసారి ఆ కుటుంబం మొత్తం ఆర్థిక ఇబ్బందులలో కూరుకుపోతుండని గుర్తించిన తపాలాశాఖ ఓ బీమా పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. టాటా ఏఐజీతో కలిసి తమ కస్టమర్ల కోసం గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పేరిట ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చిందని ప్రమాద బీమా చేయించుకోవడం ముఖ్యం అని కొనియాడారు. ఇటీవల వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెరిగే విధంగా అన్ని ప్రధాన కార్యాలయాల్లో బీమా మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవిత బీమా, ఆరోగ్య బీమా తరహాలో ప్రమాద బీమా కూడా తీసుకునే వారి సంఖ్య పెరిగిందని ఏడాదికి రూ.399తో రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందని 18 నుంచి 65 ఏళ్ల వయసు కలిగిన వారు ఎవరైనా ఈ బీమా పాలసీ తీసుకోవచ్చని పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా దీన్ని చెల్లించాల్సి ఉంటుందని అంటే ఈ బీమా తీసుకోవాలంటే పోస్టల్ పేమెంట్ బ్యాంక్లో ఖాతా తప్పనిసరిగా ఉండాలని ప్రమాదంలో మరణించినా, శాశ్వత వైకల్యం ఏర్పడినా, అవయవం కోల్పోయినా, పక్షవాతం వచ్చినా రూ.10 లక్షలు చెల్లిస్తారని తెలిపారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మురళి ఇమండి, పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల సబ్ పోస్టాఫీసు పోస్ట్ మాస్టర్లు ఆరుమూరు గిరీష్ కుమార్, ఈశ్వరరావు, రామకృష్ణ, పాడేరు సబ్ డివిజన్‌లో గల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు బంగారు నీలకంటేశ్వరరావు, అప్పారావు, రాజేష్, కాటా శ్రీను, జంపింగ్ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ కాలనీలో డ్రై డే - ఫ్రై డే



పాడేరు, జనవరి20,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుడివాడ కాలనీలో డ్రై డే - ఫ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సిజమాల్ భాషా తెలిపారు. ప్రతి ఇంటిలో గల నీటి కుండీలను డ్రమ్ములను, వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువ గుంటలను పూడ్చివేయాలని ఇంటి యజమానులకు తెలియజేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపును, మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి, జిల్లా డి.ఐ.ఓ డా.ప్రభావతి, ఏ.ఎం.ఓ ధనుంజయ్, ఆరోగ్య విస్తరణ అధికారి బి.లక్ష్మణ్, పి.హెచ్.సి మినుములూరు సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసిని సందర్శించిన డోన్ మున్సిపల్ కౌన్సిలర్లు

విశాఖపట్నం, జనవరి 20 ప్రభాతవార్త

డోన్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎస్.రాజేష్ నేతృ త్వంలోని 34 మంది కౌన్సిలర్లు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్, జివిఎంసి ఉన్నతాధికారులు వారికి స్వాగతం పలికి జివిఎంసిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా నగరంలో చేపడుతున్న 24/7 త్రాగు నీరు, మురుగునీటి శుద్ధి కేంద్రం, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య నిర్వహణ, రోడ్లు, కాలువల నిర్మాణం, మల్టీలెవెల్ కార్ పార్కింగ్, కాపులప్పాడ డంపింగ్ యార్డ్‌లో జిందాల్ విద్యుత్ ప్లాంట్, సోలార్ పవర్ పాయింట్, జివిఎంసి ఆదాయవనరులు, తదితర అంశాలను వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసిరావు, ఎస్ఎస్ వర్మ, పర్యవేక్షక ఇంజనీర్ వినయ్‌కుమార్ వివరించారు. అనంతరం కౌన్సిలర్లకు జివిఎంసి తర పున నగర మేయర్ జ్ఞాపికలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా డోన్ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ జివిఎంసి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఈ తరహా అభివృద్ధి డోన్ మున్సిపాలిటీలో అమలు చేయుటకు ప్రయత్నిస్తామని తెలిపారు.

## చదువులతో పాటు ఆటలలో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం, జనవరి 20 ప్రభాతవార్త

విద్యార్థులు చదువులతో పాటు ఆటలలో కూడా రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం ఉదయం మధురవాడ చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన ప్రతిభను చూపించి అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని అన్నారు. పరీక్షలలో వెనకబడటం అంటూ ఏమీ ఉండదని, కృషి చేస్తే విజయం సాధించవచ్చని అన్నారు. పరీక్షలలో విద్యార్థులు ఏకాగ్రతతో చదవడం ద్వారా 10వ తరగతి శతశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో పాల్గొంటే శారీరక, మానసిక దృఢత్వం పొందుతారన్నారు. మధ్యాహ్నం భోజన పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న గోరుముద్ద యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు పౌష్టిక విలువలతో కూడిన భోజనం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం 10వ తరగతి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన 10 మంది విద్యార్థని, విద్యార్థులను మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, ఉప విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక, పాఠశాల తల్లిదండ్రులు కమిటి చైర్మన్ బుడుమూరి మీనా, కమిటి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయాలు, ఆర్బికెలు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలను నిర్ణీత సమయంలో పూర్తిచేయాలి

భీమునిపట్నం, జనవరి 20 ప్రభాతవార్త

సచివాలయాలు, ఆర్బికెలు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆనందపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గంకి సంబంధించి అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ కమీషనర్ రాజాబాబుతో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో చాలా పనులు దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. సుమారు 85 సమస్యలు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల సమీక్ష కార్యక్రమం భీమిలిలో రెండవసారి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలో పేర్కొన్న సమస్యలు తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. మూడు మండలాల్లో సొంత ఇంటి స్థలం ఉన్న 3000 మందికి ఇళ్ళు మంజూరుకు ప్రతిపాదనలు తయారు చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. రూరల్ హౌసింగ్ మౌళిక సదుపాయాలుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఆదేశాలు అందగానే శాశ్వత రోడ్లు, కరెంటు, నీటి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్లు, వీధి లైట్లు, మంచి నీరు, స్మశాన వాటికలు, చెరువులు అభివృద్ధి, పెన్షన్స్ మొదలగు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి నియోజిక వర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. అనకాపల్లి -ఆనందపురం జాతీయ రహదారిలో 37 కిలోమీటర్ల పొడవునా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్స్ లేవని, స్థానికులకు చాలా ఇబ్బందిగా ఉందని పరిష్కరించాలని కోరారు. ఆనందపురం కూడలి వద్ద ఎన్‌హెచ్ వారి ప్రణాళిక సరిగా లేదని, దీనివలన రద్దీ అధికంగా ఉందని కలెక్టర్‌కు తెలిపారు. భీమిలి బీచ్ కోతకు గురి అవుతున్నదని, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆనందపురంలో జూనియర్ కాలేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అన్నారు. భీమిలి 30 బెడ్ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. పలు మండలాలలో రోడ్లు, కాలువలు, రోడ్ల వెడల్పు, రైతు బజార్లు ఏర్పాటు, జూనియర్ కాలేజీ మంజూరు, సచివాలయ సమస్యలపై పరిష్కారానికి కోరారు. జీవీఎంసీ కమీషనర్ రాజాబాబు మాట్లాడుతూ జీవీఎంసీకి సంబంధించి ముఖ్యమైన పనులు తక్షణమే ప్రారంభించాలని, సమస్యల పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలని తెలిపారు. ఇండ్లు, రోడ్లు, కాలువలు, అంగన్వాడీ, స్మశాన వాటికలు, కళ్యాణ మండపాలు, కరెంట్ కనెక్షన్స్ మొదలగు పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు జిల్లా కలెక్టరుకు వినతిపత్రాలు అందజేశారు. ఆర్డీవో భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, రెవెన్యూ, హౌసింగ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య, దేవాదాయ శాఖ, విద్యుత్ తదితర సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘంలోని అన్ని అంశాలు ఆమోదం



విశాఖపట్నం, జనవరి20 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయి సంఘం అజెండాలలో 13 అంశాలు, అనుబంధ అజెండాలలో 21 పొందుపరచగా అందులో అన్ని అంశాలు ఆమోదం పొందాయని, జివిఎంసిలోని వివిధ జోన్లలో అభివృద్ధి పనులకు రూ.288.76 లక్షలు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని, వాటిలో ముఖ్యంగా 3,4,6 జోన్లలో రహదారులు, కల్వర్టులు, కమ్యునిటీ హాళ్ళు, బిటి రోడ్లు, విఆర్సిసి స్మార్ట్ వాటర్ డ్రైన్స్ నిర్మాణం, నీటి శుద్ధి ఫిల్లర్ బ్లేడ్ మరమ్మత్తులు, నీటి శుద్ధి భవనం మరమ్మత్తులు చేయు టకు, అలాగే 5 విలీన గ్రామాలలోని 14 మంది పారిశుధ్య సిబ్బందికి రూ.31,73,664లతో ఆప్కోస్ ద్వారా జీతాలు చెల్లించుటకు జోన్-5లో అని వార్య కారణాల వలన గుల్లలపాలెం దుకా ణం నెం.8ని గుత్తేదారుని అభ్యర్ధన మేరకు వారి బకాయిలు చెల్లించి నందున వారి గుత్తను రద్దు పరచుటకు ఆమోదించామని, జోన్-4లో 28 దుకాణాలు నిబంధనల ప్రకారం గుత్తకాలం పున రుద్దరణ చేయుటకు ఆమోదం తెలిపామన్నారు. అలాగే టేబుల్ అజెండాలో 21 అంశాలలో జి-20 సదస్సు కొరకు అత్యవసర పనులు చేపట్టవలసి ఉన్నందున సుమారు రూ.702.19 లక్షలు పనులకు అమోదించడమైనదని తెలిపారు.

## 52వ వార్డులో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత : జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



విశాఖపట్నం, జనవరి20 ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలోని 52వ వార్డులో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ పి.రాజా బాబు పేర్కొన్నారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 52వ వార్డు పరిధిలోని రజక వీధి, న్యూ కరాస, షిరిడిపురం, గౌరీ నగర్ తదితర ప్రాంతా లలో డిప్యూటీ మేయర్ జీయ్యాని శ్రీధర్‌తో కలిసి పర్య టించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో డిప్యూటీ మేయర్ విన్నపం మేరకు పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టామని, అంతేకాకుండా న్యూ కరాసి వద్ద పార్కును ఆధునికరించాలని, జివిఎంసి ప్రైమరీ స్కూల్ ఖాళీ స్థలంలో విద్యార్థుల కొరకు అదనపు భవన నిర్మాణం చేపట్టాలని, కరాచీ పెట్రోల్ బంక్ గెడ్డకు రక్షణ గోడలు అడుగుభాగం ఆధునికరించాలని, 24/ 7 త్రాగునీటి పైపు లైన్లు, భూగర్భ డ్రైనేజీ కొరకు తీసిన గోతులను త్వరితగతిన పూడ్చాలని డిప్యూటీ మేయర్ తెలియ జేశారని వాటన్నింటినీ పరిశీలించి అభివృద్ధి చేస్తామన్నారు. గౌరీనగర్‌లోని నిర్మించిన 48 టిడ్కో ఇళ్లకు భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లను అనుసంధానము, ఎలక్ట్రికల్ మీటర్లు ఏర్పాటు చేసి నివాస తులకు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులో చెత్త సేకరణ పక్కాగా జరగాలని, ప్లాస్టిక్ నిర్మూలన పిన్ పాయింట్ వారిగా జరగాలని, క్లాప్ వాహనాలు ప్రతి ఇంటికి వెళ్లాలని తడి-పొడి చెత్త వేరువేరుగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చెత్త నిర్వహణకు వసూలు చేసే యూజర్ చార్జీలను వసూలు చేయా లని కార్యదర్శులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్‌జి శాస్త్రి, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, కార్య నిర్వాహక ఇంజనీర్లు పి వెంకటేశ్వర రావు, తారా ప్రసన్న, ఏసీపి ఐవి రమణ, ఏ ఎంఓ హెచ్ రాజేష్, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ ఏడుకొండలు, సహాయ క ఇంజనీర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు రక్తదానం చేయండి

పాడేరు, జనవరి 20 ప్రభాతవార్త

జిల్లా అధికారులు, వారి సిబ్బంది అవకాశం ఉన్న మేరకు రక్తదానం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్పందనలో జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21న ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది రక్తదానం చేయాలని కోరారు.

## చిప్పాడ, వుద్దపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

### ఎలమంచిలి శాసనసభ్యులు యువి కన్నబాబురాజు



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం భోగాపురం సచివాలయం చిప్పాడ, వుద్దపాలెం గ్రామాల్లో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తి (కన్నబాబు) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ జగనన్న పరిపాలనలో వాళ్ల కుంటుంబాలకు అందిన సంక్షేమ పథకాలు ద్వారా వారికి చేకూరిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకాలు అందని కుటుంబాలకు తక్షణమే వారికి ఆ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందిని, ప్రభుత్వ అధికారులను ఆదేశించడం అయినది.

ఈ కార్యక్రమంలో అచ్యు తాపురం మునగ పాక



రాంబిల్లి మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర శిబిరాన్ని వినియోగించుకోండి : ప్రసన్నకుమార్



గాజువాక, జనవరి 20, ప్రభాతవార్త

మై మదర్స్ విజనరీ ట్రస్టు వారు ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 9.30నిలకు ఉచిత నేత్ర శిబిరం గవర్నమెంట్ రీజనల్ ఐ ఆసుపత్రి వారి సహకారంతో హైస్కూల్ రోడ్డు నవతా ట్రాన్స్‌పోర్టు వద్ద తమ గృహం వద్ద నిర్వహిస్తున్నామని సినీనటుడు ఇన్నావోలు ప్రసన్నకుమార్ తెలిపారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ మల్లికార్జునరావు, గౌరవ అతిథిగా డాక్టర్ పి.విశ్వమిత్ర(సూపరండెంట్ ఆఫ్ గవర్నమెంట్ రీజనల్ ఐ హాస్పటిల్), జీవీఎంసీ హెల్త్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కెఎస్ఎల్‌జీ శాస్త్రీ, గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం, సింహగిరి హాస్పటిల్స్ అధినేత డాక్టర్ కెవీఎస్ కళ్యాణ్‌లు విచ్చేస్తున్నారని చెప్పారు. కంటి సమస్యలున్న వారు పరిక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, కంటి అద్దాలు తీసుకోవాలన్నారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్‌లు కూడా చేయిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 8520920988, 8897102323 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## మాతృక కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిళ్ళా సన్యాసిరావుకు ఘన సన్మానం

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



సంక్రాంతి సంబరాల్లో భాగంగా మాతృక కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెందుర్తిలో శ్రీ గౌరీసేవ సంఘం ఆడిటోరియంలో రంగస్థలములో 69 వసంతాలు పూర్తి చేసుకున్న రంగస్థల ప్రతినిధి మాతృక కల్చరల్ అసోసియేషన్ గురువర్యులు పిళ్ళా సన్యాసిరావు సంక్రాంతిని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. సీనియర్ రంగస్థల నటులు కె ఈశ్వరరావు, ఎస్ సత్యనారాయణమూర్తిలను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మాతృక కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాతృక, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభావెంకటరామకృష్ణ, పెందుర్తి గౌరి సేవా సంఘం అధ్యక్షులు ఎస్ వివెంకటేశ్, డి.సత్యం నారాయణ, అప్పారావు, ప్రముఖ రంగస్థల కళాకారులు మదీన (మల్లిక) పిళ్ళా సన్యాసిరావు, దత్త పుత్రుడు బి శేఖర్,మాతృక కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాతృక దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ పరీక్షలకు జంతువుల స్థానే ప్రత్యామ్నాయం

### గీతం ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ రామారావు




రుషికొండ, జనవరి 20, ప్రభాతవార్త

వివిధ రకాల వ్యాధులను నియంత్రించడానికి నూతన ఔషధాలను గుర్తించే క్రమంలో ప్రస్తుతం జంతువులపై జరుపుతున్న ప్రయోగాల స్థానే ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశోధకులు దృష్టి సారించారని త్వరలోనే అవి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల డీన్ ప్రొఫెసర్ పి రామారావు వెల్లడించారు. భారత ప్రభుత్వ యానిమల్ వెల్ఫేర్ విభాగం గీతం వేదికగా నిర్వహిస్తున్న ప్రాంతీయ శిక్షణకార్యక్రమంలో రెండవరోజైన శుక్రవారం ఆయన ప్రసంగించారు. నూతన ఔషధ ఫలితాలను తెలుసుకునేందుకు ఏటా ప్రపంచ వ్యాప్తంగా 20మిలియన్ల జంతువులపై ప్రయోగాలు జరుపుతున్నారని దీనిపై జంతు సంక్షేమ సంఘాలతో పాటు శాస్త్రవేత్తలలోను ఆందోళన వ్యక్తం కావడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారని తెలిపారు. ఔషధాలకు తుది అనుమతులు మంజూరు చేసే అమెరికాలోని ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్.డి.ఎ) సహితం ఔషధ పరీక్షలకు జంతువులపై ప్రయోగాలు అవసరం లేదని గత ఏడాది నిర్ణయించడంతో ప్రత్యామ్నాయ మార్గాల ఆవశ్యకత పెరిగిందన్నారు. ఔషధ పరీక్షలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ విధానాలతో ప్రత్యామ్నాయం ఇటీవల గుర్తించారని తెలిపారు. జీబ్రాఫిష్ నమూనా ఆధారంగా సహితం ఔషధ పరీక్షలకు అవకాశం ఏర్పాడిందన్నారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మళ్ళ రామారావు, పి గణపతి, కమిటీ ఫర్ కంట్రోల్ అండ్ సూపర్విజన్ ఆఫ్ ఎక్స్‌పరిమెంట్స్ ఆఫ్ యానిమల్స్ జాతీయ సలహాదారులు డాక్టర్ కృపాలిపాండే, డాక్టర్ రీచా రౌతేల, డాక్టర్ సమీక్షా సక్లాని, ఏయూ ఫార్మకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కె ఈశ్వర్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు.

## విశాలాక్షినగర్‌లో స్థల వివాదం


### పరిశీలించిన జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు

ఆరిలోవ, జనవరి 20, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు విశాలాక్షినగర్ నాటుకోళ్ళు అమ్మేదారిలో ప్రభుత్వ భూమి సుమారు 200 గజాల స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసేందుకు స్థలం చదును చేసినట్లు స్థానికులు ఎంఆర్వోకు, జోనల్ కమిషనర్‌కు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, టౌన్ సర్వేరు పున్నయ్య స్థానిక వార్డు కార్పొరేటర్ ఉమ్మరి స్వాతితో కలిసి చదును చేసిన స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం సచివాలయం సెక్రటరుకు స్థలం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నుండి గ్రీన్ బెల్ట్ ఎంత వరకు వస్తుంది.. స్థలంకు సంబంధించి పత్రాలు వివరాలు సేకరించి విచారణ చేయున్ననట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూములు ఎవరైన కబ్జాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదికారులు హెచ్చరించారు.

## జగనన్న గోరుముద్ద రుచి చూసిన జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

7వ పేజీ తరువాయి



విద్యార్డులతో ప్రభుత్వం అందిస్తున్న ఎస్ఎవన్ పరీక్షాపత్రాల గురించి విద్యార్డులను అడిగి తెలుసుకుని ఆ ప్రశ్నాపత్రాలు రాసిన విద్యార్డులతో మాట్లాడి మార్కులు అడిగితెలుసుకున్నారు. 10వ తరగతి చదివే 30 మంది విద్యార్థులలో కేవలం నలుగురు మాత్రమే హాజరుకావడంపై ఉపాధ్యాయున్ని ప్రశ్నించారు. పండుగ సెలవుల్లో కొంతమంది ఆదూరప్రాంతాలకు వెళ్ళడం వల్ల ఇలా రాలేదని చెప్పారు. అదేవిధంగా బాలికల హైస్కూల్లో విద్యార్డులతో గోరుముద్ద మెనూ గురించి అడిగితెలుసుకున్నారు. కొంతమంది విద్యార్డులు వారంలో శనివారం భోజనం బాగోలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ గోరుముద్ద వంటచేస్తున్న నిర్వాహకులకు హెచ్‌ఎంలకు ప్రతిరోజూ భోజనం మెనూప్రకారం ఒకేలా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, సిఐ అప్పలరాజు, ఎంఈఓ గాంధీ, హెచ్‌ఎం నరేష్ నాడు నేడు డిఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి క్షణం శ్రేయస్సే లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారు

### 48వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

### : ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు బాపూజీనగర్ సచివాలయం పరిధిలో బాపూజీనగర్, బర్మా క్యాంప్, శ్రీనివాసనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు, 48వ వార్డు ఇన్‌చార్జి నీలి రవితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటివరకు ప్రజాశ్రేయస్సు కోసం ప్రతి క్షణం పాటు పడుతున్నారని ప్రజలందరి సహకారంతో చల్లని దీవెనలతో 2024లో ముఖ్యమంత్రిగా మళ్ళీ వైయస్ జగన్మోహన్‌రెడ్డి కొనసాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాత కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు రాయుడు శ్రీను, మహేష్, భాస్కర్ ముక్క రమణ, శంకర్, దామోదర్‌రావు, సుందరావు, గుజ్జుబాబు ఆర్ రామిరెడ్డి, సీనియర్ నాయకులు వసంతల అప్పారావు, బోగవల్లి గోవింద్, చిరంజీవి షేక్ బాబ్జి, గురువాజి, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్‌యార్డు బ్రిడ్జి మూసివేత



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

విశాఖలో నేవల్ డాక్‌యార్డ్ సమీపంలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జి (ప్యారలాల్ బ్రిడ్జి) ని కొన్నాళ్ళు మూసి వేయనున్నారు. ఆ బ్రిడ్జిపై పరిమితికి మించి వాహనాలు వెళుతున్నాయి. పైగా లో లైట్ వాహనాలు కాకుండా పెద్ద పెద్ద వాహనాలు కూడా నిత్యం తిరుగుతుంటాయి. గతంలో నూ ఇక్కడి బ్రిడ్జిని కొన్నాళ్ల పాటు మూసేశారు. తాజాగా అక్కడి బ్రిడ్జిపై రిహాబిలిటేషన్ పనులు నున్నందును మూసివేసున్నట్టు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19నుంచి అక్కడ రిహాబిలిటేషన్ ఆఫ్ డెక్ స్ట్రక్చర్ ఆఫ్ బ్రిడ్జి పేరిట పనులు చేపట్టనున్నట్టు గుజరాత్ కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మెషినరీ ప్రాజెక్ట్స్ సంస్థ 15నెలల పాటు బ్రిడ్జిని నిలిపేయనుంది. అక్కడి వై జంక్షన్ వద్ద కూడా పనులు హుషారుగానే జరుగుతున్నాయని పోర్టు యాజమాన్యం కూడా తమ వంతు పాత్ర పోషిస్తోందని అధికారులు తెలిపారు. అంతవరకు ప్రజలు ప్రత్యామ్నాయాలు వెదుక్కోవాలని చీఫ్ ఇంజినీర్ కోరారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమం

### రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు సోమువీర్రాజు

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త




భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటర్లతోటి ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆద్వర్యంలో గెలిపిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు నిత్యవసర సరుకులపై అధికశాతం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని కానీ రాష్ట్ర ప్రభుత్వం నాసిరకం బియ్యం, పప్పు దినుసులను ఒరిస్సా నుంచి ఇతర పక్క రాష్ట్రల నుంచి సప్లై చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించాలని డిమాండ్ చేశారు. వాహనాలపై మోడీ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ర యువమోర్చా అధ్యక్షుడు కేతినేని సురేంద్ర నగర బిజేపి అధ్యక్షుడు ఎం రవీంద్రారెడ్డి, బిజెపి నేతలు విజయానందరెడ్డి, రూపాకుల రవికుమార్, రామ్‌కుమార్, ఉప్పాడ అప్పారావు, శివరాం, బిజెవైఎం అశోక్ సిహెచ్ రాజబాబు చొక్కాకుల రాంబాబు, ఎస్ లక్ష్మీనారాయణ, ఎస్ శ్రీలక్ష్మీ, యస్ మహేష్, ఎస్ చాతుర్య, పావని లక్ష్మణరావు, వై.సత్యనారాయణ అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాధవ్ ని బలపరచాలని ప్రజలను కోరారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

7వ పేజీ తరువాయి



కలెక్టర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్డులకు మంచివిద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించిందని ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు ఆ తరహా విద్య అందుతుందో లేదో పరిశీలించడం జరిగిందన్నారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్డులకు ఇటీవల ఎస్ఏ వన్ పేపర్ ఇవ్వడం జరిగిందని ఆ పేపర్‌ను విద్యార్డులు ఏవిధంగా ఆన్సర్ చేశారో లేదో పరిశీలించడం జరిగిందన్నారు. ఇందులో లోటుపాట్లు ఏమన్నా ఉంటే వాటిని సరిచేయడం ద్వారా విద్యార్డుల్లో మంచి నైపుణ్యత పెంపొందించవచ్చునని అన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్‌లో భాగంగా ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆదేశించామన్నారు. 10వ తరగతి విద్యార్డులకు ఏమైనా సందేహాలు ఉంటే వాటికోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని అలాంటి శిక్షణ ఇస్తున్నారో లేదో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా నాడు నేడు కింద అనకాపల్లి జిల్లాలో 1000కిపైగా పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. నాడు నేడులో నిర్మిస్తున్న పాఠశాలలు ఏదశలో ఉన్నాయో క్వాలిటీకూడా ఏవిధంగా ఉందో జిల్లావ్యాప్తంగా పరిశీలిస్తున్నట్టు చెప్పారు. పాయకరావుపేట హైస్కూల్లో ప్రభుత్వం విద్యార్డులకు ఇస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయని అన్నారు. మూడునాలుగు సమస్యలు ఈ కళాశాలలో తమ దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించమని ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నాయని పాయకరావుపేటలో టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకులను ప్రశంసించారు. పాయకరావుపేట హైస్కూల్లో 430మందికి పైగా విద్యార్డులు విద్యను అభ్యశించడం గర్వించతగ్గ విషయమని ఇందులో 10వ తరగతి విద్యార్థికి ఎస్ఏవన్‌లో 98 శాతం మార్కులు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలియజేశారు.

## ఎదురెదురుగా ఢీకొన్న బైకులు ... ముగ్గురుకు తీవ్ర గాయాలు

నక్కపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న బైకులు గురువారం రాత్రి ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వేంపాడుకు చెందిన కాంద్రకోట సింహాచలం, పెదపూడి లోవరాజు, బంగారమ్మపేటకు చెందిన కోడ వెంకటేష్‌లు వేరు వేరు బైకులపై వేంపాడు నుంచి లోవరాజు, నక్కపల్లి నుంచి వెంకటేష్‌లు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వెంకటేష్‌కు తలపై బలమైన గాయాలు కాగా, లోవరాజుకు నుదుటిపై బలమైన గాయాలు అయ్యాయి. కాంద్రకోట సింహాచలంకు ఎడమ చేతిపై గాయాలు కావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు 50 పడకలు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ జిల్లా తునికి తరలించి ఎస్ఐ శిరీషా వారి ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భద్రతలు పాటిస్తే... ప్రాణాలను కాపాడుకుంటాం: సిఐ నారాయణరావు

నక్కపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

జాతీయ రహదారిపై ప్రయాణం చేసే వాహనదారులు భద్రతా ప్రమాణాలు పాటిస్తే ప్రాణాలను కాపాడుకునే వాల్లమవుతామని నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణరావు అన్నారు. వేంపాడు టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి నాయుడు, ఇఎంటి మేనేజర్ సత్యనారాయణ, ఎజిఎం ఎన్.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా భద్రతా ప్రమాణాలతో కూడుకున్న గోడపత్రికలను, స్టిక్కర్స్‌ను బ్రోచర్స్ ఆయన చేతుల మీదుగా ఎస్.రాయవరం మండలం వేంపాడు టోల్‌ప్లాజాకు సంబంధించి అడ్డురోడ్డులో ప్రారంభించారు. రహదారుల్లో ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వాలు, పలు సంస్థలు ఎన్నో ప్రయోగాలు, వాహనదారుల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ వస్తున్నారని, నిర్లక్ష్యంగా వాహనదారులు ఉండడం వలన కొంత మంది అంగవైకల్యంతో బాధపడుతున్నారని ఈ విధంగా మానసికతకు గురవుతున్నారని అటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## వాలంటరీ వ్యవస్థపై వచ్చిన కథనంపై స్పందన

### -ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారథులుగా మీడియా

### : ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ఇటీవల ఒక ప్రముఖ వార్తాపత్రికలో వాలంటరీ వ్యవస్థ పై వచ్చిన కథనంపై శుక్రవారం అచ్చుతాపురంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆ కథనాలపై ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు(కన్నబాబు) విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హుడైన ప్రతి పేదవాడికి కులం, మతం, ప్రాంతం, పార్టీలు అనే బేధాలు లేకుండా ఎక్కడ అవినీతి అన్నది లేకుండా నీతిగా నిజాయితీగా విధులు నిర్వర్తిస్తు అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళు _న్నప్పుడు ప్రతి ఒక్కరూ ఈ వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మా ఇంటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అందజేస్తున్నారని, ఈ వాలంటరీ వ్యవస్థ ద్వారా ఎక్కడ ఎవరికి లంచాలు కమిషన్లు ఇవ్వాల్సిన పని లేకుండానే మా పనులు పూర్తవుతున్నాయని ముఖ్యంగా వృద్ధులు వికలాంగులు గత ప్రభుత్వ హయంలో పెన్షన్లు తీసుకోవడానికి మూడేసి రోజులు నాలుగేసి రోజులు కిలోమీటర్లు దూరం వెళ్లి పడిగాపులు కాశీ పెన్షన్ తీసుకునే వాళ్ళమని వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి దయవల్ల ఈ వాలంటరీ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు ఉదయం ఐదు గంగలకల్లా మా ఇంటికి వచ్చి పెన్షన్లు అందజేస్తున్నారని ప్రజలు ఈ వ్యవస్థ ద్వారా ఎంతో సంతోషంగా ఉన్నామని అంటున్నారు. కరోనా సమయంలో దేశంలో మరెక్కడా లేని విధంగా తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ధైర్యంగా ఈ రాష్ట్ర ప్రజలకు సేవలు అందించిన వాలంటరీ వ్యవస్థను అభినందించాల్సింది పోయి వారిపై, ప్రభుత్వంపై తప్పుడు రాతలు రాయడం మంచిది కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ అధికారులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

### ఘనంగా సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ పనిచేస్తున్నాయని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు. శుక్రవారం ఇక్కడ కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఏపీ ఎన్జీవో భవన్‌లో 2023కు సంబంధించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీనుబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణ్‌తో కలిసి శ్రీనుబాబు పాత్రికేయులతో మాట్లాడుతూ 15 రోజుల పాటు విశాఖ జిల్లా సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా సభ్యత్వ నమోదు ఉంటుందన్నారు. ప్రభుత్వానికి దాఖలు పరుస్తామన్నారు. అందువల్లే తమ రెండు అసోసియేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు యూనియన్లుగా గతంలోనే ప్రకటించడం జరిగిందన్నారు. త్వరలోనే ఢిల్లీ వేదికగా జాతీయ జర్నలిస్టుల అసోసియేషన్, ఢిల్లీ జర్నలిస్టు యూనియన్ల ఆధ్వర్యంతలో ఆయా రాష్ట్రాల కార్యవర్గాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్టులకు సంబందించిన పెండింగ్ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ సభ్యులు జి.శ్రీనివాసరావు, బ్రాడ్‌కాస్ట్ జిల్లా అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు ఉపాధ్యక్షులు కామాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తి, చింతా ప్రభాకర్‌రావు, నగేశ్, వివిధ ప్రాంతాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ వస్తువులకు అపారమైన అవకాశాలు

7వ పేజీ తరువాయి

భారత ప్రభుత్వం యొక్క వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖచే స్పాన్సర్ చేయబడింది. భారతీయ ఇంజనీరింగ్ రంగాన్ని అందిస్తుంది. ఒక సలహా సంస్థగా ఇది భారత ప్రభుత్వ విధానాలకు చురుకుగా దోహదపడుతుంది. ఇంజనీరింగ్ పరిశ్రమ మరియు ప్రభుత్వానికి మధ్య ఇంటర్‌ఫేస్‌గా పనిచేస్తుందన్నారు. ఇంజనీఇంగ్ ఎగుమతిదారులు ఐఈఎస్ఎస్-ఎక్స్ కోసం మార్కెంటింగ్‌లో ఈఈపిసి పాత్రను ఈఈపిసి ఇండియా సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విసి రవీష్ వివరించారు. ఈ సందర్భంగా ఎపి ఛాంబర్స్ మాజీ అధ్యక్షులు జి సాంబశివరావు, కె ఆర్ బి ప్రకాష్‌లు ప్రసంగించారు.

## నర్సీపట్నంలో సీఎం జగన్ సభ చూసి అయ్యన్నపాత్రుడు, కుప్పం సభ చూసి చంద్రబాబు సైకోలా మారిపోయారు

7వ పేజీ తరువాయి

వాలంటీర్లు దోచుకోలేదు అని, సర్పంచ్‌ల అధికారులకు జన్మభూమి కమిటీలు ద్వారా చంద్రబాబు చెక్ పెట్టారు. టీడీపీ నేతలకు ప్రతి విషయం పచ్చకామర్లవాడికి ప్రతీది పచ్చగానే కనబడుతుందని అన్నారు. వారికి ఏవిధానం నచ్చదు పేదప్రజలకు మంచి జరగడం అసలు నచ్చదు అని అన్నారు.

## ప్రతిపక్షాలు జగన్మోహన్‌రెడ్డిని ఆపలేరు : ఎమ్మెల్యే నాగిరెడ్డి

7వ పేజీ తరువాయి

మాఇంటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అందజేస్తున్నారని ఈ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎక్కడ ఎవరికీ లంచాలు కమిషన్లు ఇవ్వాల్సిన పని లేకుండానే మా పనులు పూర్తవుతున్నాయని చెబుతున్నట్లు తెలిపారు. అభినందిచాల్సిన వాలంటీర్ వ్యవస్థను తప్పుడు రాతలతో రాయడం మంచిది కాదని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలని దోచుకు తిన్నారని గత అవినీతి ప్రభుత్వంలా కాకుండా ఎక్కడ లంచాలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తెలియజేశారు.

## సత్యనారాయణమెట్ట రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి

రూపాయలతో శాశ్వత రక్షణ గోడ నిర్మాణంకి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్ రాజుతో జీవీఎంసీ అధికారులతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న దీర్ఘ కాలిక సమస్యలు త్వరితగతిన పూర్తి చేయడానికి సంపూర్ణ హామీ ఇచ్చి శ్రీకారం చుట్టారు ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానిక ప్రజలు సంతోషంతో దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు వార్డు ఇన్‌చార్జ వార్డు ప్రెసిడెంట్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సచివాలయం కన్వీనర్ ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాక్ట్ ఫైబర్‌నెట్ నెట్ ఫ్లిక్స్‌తో భాగస్వామ్యం

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

అదనపు ఖర్చు లేకుండా ఎంచుకోబడ్డ యాక్ట్ బ్రాడ్‌బ్యాండ్స్ ప్రణాళికలపైన ఇప ్వడు నెట్ ఫ్లిక్స్ అందుబాటులో ఉంటుంది. ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న వినోద సేవను ప్రసారం చేసే నెట్ ఫ్లిక్ స్ కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. అంతరాయలు లేని సేవ, ఉత్తమమైన బ్రాడ్‌బ్యాండ్ వేగాలు అనుభావానిన కిసామర్థ్యానిచ్చే అధునాతన సమర్థతలను అందిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా మా వినియోగదారులు మా కట్టలో భాగంగా ఏ అదనపు ఖర్చులేకుండా నెట్‌ఫ్లిక్‌స సభ్యత్వానికి పొందవచ్చు అని అన్నారు. డైరెక్టర్ ఆఫ్ బిజినెస్ డెవలెప్‌మెంట్ దక్షిణతూర్పు అసియో గౌరవప్రధాన్ అన్నారు. ఏసిటి ఫైబర్‌నెట్‌తో అసమానమైన సంబంధాన్ని విస్తరించడానికి ఎంతో సంతోషంగా వుందన్నారు. తప్పక చూడాల్సిన కథల సేకరణ, విశాలమైన ప్రేక్షకులకు మరింత ప్రాప్యత వచ్చేట్టుగా ఈ కథలు నేపధ్యంలో డబ్బింగ్ మరియు సబ్‌టైటిల్‌స పైన మేము చేసిన పనితో పాటుగా ఉన్న కాంబినేషన్ పెరుగుతుందన్నారు. సినిమాలలో సిరీస్, ఏసిటి ఫైబర్‌నెట్ యొక్క వినియోగదారులు వారి బ్రాడ్‌బ్యాండ్ ప్రణాళికలతో కి ప్రాప్యత పొందవచ్చు అని తెలిపారు.

## ఆల్-న్యూ బిఎండబ్లు ఎస్ 1000 ఆర్‌ఆర్ మోటార్రాడ్

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ఆల్ న్యూ బిఎండబ్లు మోటార్రాడ్ న్యూ వర్షన్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన సూపర్ స్పోర్ట్స్ బైక్ భారతదేశంలో విడుదలైంది. డెలివరీలు ఫిబ్రవరి అనంతరం ప్రారంభమవుతాయి. స్పీడ్‌లో థ్రిల్ కోరుకునే వారిలో ఇష్టపడేదిగా నిలిచింది. దీన్ని 2009లో విడుదల చేసినప్పటి నుంచి ప్రతి జనరేషన్ ఆటలో నియమాలను సరికొత్తగా కొనసాగుతుంది. ఇంజిన్, సస్పెన్సన్, ఛాసిస్, ఏరో డైనమిక్స్ డిజైన్ అసిస్టెన్స్ సిస్టమ్స్ అప్‌డేట్స్ మద్దతుగా నిలిచాయి. బిఎండబ్లు గ్రూపు ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ పావాహ్ మాట్లాడుతూ ఎస్ 1000ఆర్‌ఆర్ అసలైన బిఎండబ్లు మోటర్రాడ్ డీఎన్ఏను ఒంటబట్టించుకుంది, రేస్‌ట్రాక్‌లో లేదా రోడ్డుపై ఆర్ ఆర్ అంటే ఎప్పటికీ రెండవ స్థానం లో ఉండదు, ఎప్పుడూ ముందుకే కొనసాగేలా చేస్తుంది. అలాగే పెర్‌ఫర్మెన్స్‌కు సంబంధించిన రోమాంఛనాన్ని ఇష్టపడతారు. మెరుగైన ఏరోడైనమిక్స్‌లో అసంఖ్యాత ఆవిష్కరణలతో సిద్ధంగా ఉండే దీని ప్రయాణంలో పునర్జీవాన్ని పొందుతుంది. రైడర్లకు ఎప్పటికీ సవాళ్లను విసరండంలో నిలపకుండా ఉండేందుకు స్ఫూర్తి నింపుతుందన్నారు.

## ప్రణాళిక విభాగ స్పందనలో 11 ఫిర్యాదులు



విశాఖపట్నం, జనవరి20 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిదవ జోన్‌లో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో స్పందనలో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారి బి.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్య రత్నకుమార్, నరేంద్రనాథ్ రెడ్డి ఫిర్యాదులను జివిఎంసి ప్రధాన కార్యాలయంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ స్పందన కార్యక్రమంలో ఒకటవ జోన్-1, రెండవ జోన్-2, మూడవ జోన్ -2, ఐదవ జోన్-4, ఆరవ జోన్ -1, ఎనిమిదవ జోన్-1, మొత్తం 11 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 81878 97569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు.

## ప్లాన్‌తోనే నిర్మాణం సాగించండి... లేకుంటే అన్ని సేవలు బంద్

### -జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు

విశాఖపట్నం, జనవరి20 ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్న ప్లాన్ తీసుకొని నిర్మించుకోవాలని లేకుంటే అన్ని సేవలు త్వరలో బంద్ చేస్తామని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో ఇప్పటివరకు 200 అనధికార నిర్మాణాలు గుర్తించామని, వీటన్నింటికి నోటీసులు జారీ చేశామని, ఇప్పటికే అనేక భవన నిర్మాణాలు కూల్చివేతలు చేపట్టామన్నారు. అనుమతులేని భవనాలకు త్వరలో రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేస్తారని, విద్యుత్, నీటి సౌకర్యం అందించబోమన్నారు. ప్లానలేని భవనాలకు 100శాతం ఇంటి పన్ను చెల్లించాల్సి వస్తుందన్నారు. జివిఎంసి వద్ద కేవలం 170 ప్లాన్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని తెలియజేశారు. 2016 నుండి ఇప్పటివరకు లైసెన్స్ సర్వేయర్లు వద్ద దాదాపు 3,300 భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులు వివిధ షార్ట్ ఫాల్స్ కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ఏడాది 174 భవన నిర్మాణ అనుమతులు ఇచ్చామన్నారు. లైసె న్సుడ్ సర్వేయర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న షార్ట్ ఫాల్స్ ఫైల్స్‌పై త్వరలో వార్డు ప్లానింగ్ సెక్రటరీల ద్వారా పరిష్కార చర్యలు చేపడతామని తెలియజేశారు. నగరంలో భవిష్యత్తు ట్రాఫిక్ అవసరాలు రీత్యా విఎంఆర్డీఏ రూపొందించిన 2041 మాస్టర్ ప్లాన్ ప్రకారం జివిఎంసి పరిధిలో 656 కిలోమీ టర్ల పొడవుతో 286 రోడ్ల విస్తరణలో భాగంగా ఇప్పటికే రోడ్డు అభివృద్ధి ప్రణాళికలు(ఆర్‌డీపీ) ద్వారా 43 రోడ్లను ఆమోదించినట్లు కమిషనర్ తెలియజేశారు. మరో 11 రోడ్లు ఆర్‌డిపి ఆమో దానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఆర్డీపీ ఆమోదం పొందిన రోడ్లలో భవన యజమాను దారులు టిడీఆర్ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని, నెలరోజులు గడువులోనే టీడీఆర్ లు అందజేస్తామని తెలియజేశారు. నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీ-20 సదస్సుకు సుందరీకరణ నిమిత్తం వాల్ పెయింటింగ్స్, కాలమ్స్ డిజైన్స్, ట్రీ డిజైన్స్, ఎలక్ట్రికల్ బాక్స్ డిజై న్స్, ల్యాండ్ స్కేపింగ్ డిజైన్స్ వంటి కార్యక్రమాలు టౌన్ ప్లానింగ్ విభాగం చేపడుతున్నట్లు కమి షనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో డిసిపిలు సంజయ్ కుమార్, నరేందర్ రెడ్డి, ఏసీపీలు కె.వెంకటేశ్వరరావు, ఐవి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



జి.మాడుగుల, జనవరి 20 ప్రభాతవార్త

నుర్మతి గ్రామంలో నోర్మనీ శ్రీను ఆధ్వర్యం సంక్రాంతి సందర్భంగా సంప్రదాయంగా వస్తున్న ఆచారాలలో థింసా కోలాటం భారీజం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం.వెంకటగంగారాజు సొలభం సర్పంచ్ ఐ.హనుమంతరావు చిన్నబ్బాయి ఆచారి ఎల్.వేణు బాబు ఎంపీటీసీ లువ్వాసింగ్ సర్పంచ్ రాంబాబు ఎన్. మత్యకొండబాబు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుల సుడిగాలి పర్యటన



యలమంచిలి, జనవరి 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.కాంతారావు యలమంచిలి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలో వీరభద్రస్వామి ఆలయం వద్ద గల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతపై అక్కడున్న నిర్వాహకులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి కొత్తపేట పాఠశాలలో ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన అక్కడ పిల్లల హాజరు పట్టినీ తనిఖీ చేసి 20వ తారీఖుకు బదులు 21 తారీఖున వేయడాన్ని పరిశీలించిన ఆయన టీచర్‌తో మాట్లాడుతూ మనం నిజాయితీగా పనిచేస్తున్నామని మన సాక్షికి అనిపిస్తే అధికారులు వచ్చినా కంగారు పడక్కర్లేదని హితవు పలికారు. పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసి అక్కడ విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత కల విద్యని అందించాలనే ఉద్దేశ్యంతో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకు రావడం కొరకు నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన ఇలా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అలాగే పాఠశాలల్లో పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పోర్టిఫైడ్ బియ్యంతో రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారన్నారు. కాబట్టి విద్యార్థులంతా పాఠశాలలోనే భోజనం చేయాలని, అలా చేసే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులలో ప్రేరణ కల్పించాలని సూచించారు. యలమంచిలి మండలం లైన్ కొత్తూరులో గల సివిల్ సప్లై గోడౌన్‌ని తనిఖీ చేసిన ఆయన అక్కడి అధికారులు ఇచ్చిన నివేదికలు సంతృప్తిగా లేకపోవడంతో విస్మయం వ్యక్తం చేశారు. అంతే కాకుండా గోడౌన్ నిర్వాహకుల అధికారుల వద్ద ఉన్న నివేదికలకు భౌతికంగా నిల్వ ఉంచిన ఆహార సరఫరా వస్తువులకు వ్యత్యాసం ఉండని గమనించిన ఆయన అక్కడి డిటిని ప్రశ్నించారు. అదే విధంగా గోడౌన్‌లో ఉన్న వివిధ దాడులలో సీజ్ చేసిన బియ్యాన్ని పబ్లిక్ ఆక్షన్ ఎందుకు వేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, డిఎస్ఓ కె.వి.ఎస్.ప్రసాద్, తహశీల్దార్ రాణిఅమ్మాజీ, ఎమ్.ఈ.ఓ. విశ్వనాథం, ఐసిడిఎస్ అధికారులు, జిల్లా సివిల్ సప్లై అకౌంట్స్ మేనేజర్ బాల ఇతరులు పాల్గొన్నారు.

## అంతర జిల్లా స్థాయి హాకీ పోటీల్లో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



యలమంచిలి, జనవరి 20 ప్రభాతవార్త

రాష్ట్ర అంతర జిల్లా స్థాయి హాకీ పోటీల్లో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు. నంద్యాల జిల్లాలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర జిల్లా స్థాయి జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొన్న మోహన్, నవీన్‌లు బంగారు పతకాన్ని సాధించారు. రాష్ట్రం అంతర జిల్లా స్థాయి, ఏలూరులో జరిగిన సీనియర్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీల మహిళల విభాగంలో కుమారి సాయి సంధ్య కాంస్య పతకాన్ని సాధించారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ వీరి విజయాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపాల్ రేఖా రామారావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై పోలిరెడ్డి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.చంద్రమౌళి, ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా అవగాహన



యలమంచిలి, జనవరి 20 ప్రభాతవార్త

రహదారిపై వాహనదారులు తప్పనిసరిగా భద్రత నియమాలు పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుందని ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం యలమంచిలి పట్టణం కొత్తపేటలో గల శ్రీ చైతన్య స్కూల్లో ఏర్పాటు చేసిన జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి, బీపీ పరీక్షలు జరిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రజ్ఞ స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.దేముడు బాబు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ డి.హ్యాపీకెన్ దాస్,డాక్టర్ వెంకట్రావ్, స్వాతి, నరేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## కొరుప్రోలు గ్రామ సర్పంచ్ హఠాన్మరణం



ఎస్.రాయవరం,జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు గ్రామ సర్పంచ్ పోలరాజు లోవలక్ష్మి హఠాన్మరణం చెందారు. శుక్రవారం తెల్లవారు ఝామున విశాఖలో ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భర్త లోవరాజు తెలిపారు. గడచిన పది రోజులుగా అనారోగ్యం పాలవడంతో విశాఖలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు భర్త లోవరాజు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామంలో పలువురు షాపులు స్వచ్ఛందంగా మూసివేశారు. సర్పంచ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, కొరుప్రోలు పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి రామచంద్రరాజు, ఉపసర్పంచ్ కొరుపాటి గోపాల నాయకులు కార్యకర్తలు గ్రామ స్తులు సర్పంచ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.

## ఘనంగా ఆడారి ఆనంద్ పుట్టినరోజు వేడుకలు

యలమంచిలి, జనవరి 20 ప్రభాతవార్త

విశాఖ డైరీ వైస్ చైర్మన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ ఆడారి ఆనంద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలో గల మున్సిపల్ గ్యారేజ్ నందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు యల్లపు నాగరాజు మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు. మొదటిగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ బొడ్డేటి చంద్రరావు, కాంగ్రేగుల సతీష్లు కేక్ కట్ చేసి ఆనంద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## హాకీ విజేతలకు ఘన పురస్కారం



యలమంచిలి, జనవరి 20 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఏర్పాటు అయిన హాకీ ఇండియా మెంబెర్ యూనిట్ హాకీ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన 13వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల జూనియర్ మెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు హాకీ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నంద్యాలలో ఈ జనవరి 14 నుండి 16వరకు జరిగిన పోటీలలో హాకీ అనకాపల్లి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్, వైస్‌చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, గుప్తా, యలమంచిలి పట్టణ వైసీపీ నాయకులు ఎర్రయ్య దొర పాల్గొన్నారు. జట్టులోని క్రీడాకారులను జట్టుని విజేతగా తీర్చి దిద్దిన జట్టు కోచ్ రమేష్‌ను ఈ విజయంలో భాగమైన అనకాపల్లి జిల్లా అసోసియేషన్‌కు ప్రతినిధి జిల్లా కోఆర్డినేటర్ నరేష్‌ను ఘనంగా గౌరవించి, యలమంచిలి హాకీకి మరింత అభి వృద్ధికి పాటుపడతామని ఎమ్మెల్యేని ఎంపీని సంప్రదించి వారి సహాయ సహకారాలతో యలమం చిలి హాకీ ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యల మంచిలి హాకీ సీనియర్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యుడి వేధింపులు తాళలేక వైద్యసిబ్బంది ఆకస్మిక ధర్నా



ఎస్.రాయవరం,జనవరి 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి బి.ఎల్.రామ్‌నాయక్ వేధింపులు తాళలేక ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్‌లు ఆకస్మికంగా ధర్నా చేపట్టారు. శుక్రవారం ఉదయం పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద టెంటు వేసుకుని ధర్నాకు దిగారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఏఎన్ఎమ్‌లు, ఆశాల పట్ల ఆయన దురుసుగా ప్రవర్తించడంతోపాటు, పని చేస్తున్న వారిని మెమోలతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ నలుగురిలో అవహేళనగా మాట్లాడుతున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈయన వేధింపులు తట్టుకోలేని స్థాయికి చేరడంతో ఆయనను ఇక్కడి నుండి బదిలీ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎమ్‌లు ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి : ఎస్సై అరుణ్ కిరణ్



చింతపల్లి జనవరి 20 ప్రభాతవార్త

గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలని, అలాగే అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అరుణ్ కిరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెదపరడ పంచాయితీ కేంద్రంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఇతర జిల్లాలు, మైదాన ప్రాంతాలకు చెందిన కొంతమంది యువకులు ఏజెన్సీ ప్రాంత యువకులతో స్నేహం చేసి గ్రామాలలో ఆశ్రయం పొంది ఆ సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అటువంటి వారికి ఆశ్రయం కల్పించి యువకులు, గ్రామస్తులు నష్టపోవద్దని గిరిజనులకు తెలిపారు. అదే క్రమంలో ద్విచక్ర వాహనాలతో బయట ప్రాంతాలకు ప్రయాణం చేసేటప్పుడు యువకులు అతి వేగంగా వెళ్లి ప్రమాదాలు బారిన పడుతున్నారని, ప్రమాదాలలో యువకులు మృతిచెందితే ఆ కుటుంబాలు తీవ్ర సంక్షోభానికి గురవుతున్నారన్నారు. యువకులు వేగంగా వాహనాలు నడపరాదని తల్లిదండ్రులు హిత బోధన చెయ్యాలని ఆయన సూచించారు. పెదబరడ, గొంది పాకల, ఎర్ర బొమ్మల సచివాలయాల మహిళా సంరక్షకులు మద్దెల హేమ సౌజన్య, వనము రత్నకుమారి, పిట్టల సంతోషి కుమారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫీ పండ్లు దళారులకు విక్రయించి మోసపోకండి

### ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ ఎండి శ్రీనాథ్ రెడ్డి గిరిజన రైతులకు పిలుపు



చింతపల్లి జనవరి 20 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ ఏజెన్సీలో గిరిజన రైతులు పండిస్తున్న కాఫీ, పసుపు, మిరియాలు వంటి పంటలను పాడేరు ఐటీడీఏ సహకారంతో పాడేరు కేంద్రంలో మన్య తోరణం, చింతపల్లి, జీకే వీధి మండలాలలో మా తోట, అమ్మ చైతన్య ప్రవంతి స్ఫూర్తి ద్వారా కొనుగోలు చేపడుతున్నామని ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ ఎండి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం కో-ఆపరేట్ బ్యాంకు కార్యాలయంలో పిఎసిఎస్ అధ్యక్షులు, డిసిసిబి జిల్లా డైరెక్టర్ కిముడు సీతారామరాజు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు రోజులు ఏజెన్సీ పాడేరు, చింత పల్లి, గూడెం కొత్త వీధి ప్రాంతాలలో డిసిసిబి జిల్లా కార్యనిర్వాక అధికారి (సీఈవో) డివిఎస్ వర్మ, నాబార్డ్ విశ్రాంత సిజెఎం బి సూరిబాబులతో కలిసి సందర్శించి గిరిజనులు పండిస్తున్న కాఫీ, పసుపు, మిరియలు పంటల సేకరణపై గిరిజనులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. గిరిజనులు పండించిన పంటలను దళారులకు విక్రయించడం వలన గిరి రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. గిరిజనులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పాడేరు ఐటిడిఏ సహకారంతో స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి గిరి రైతుల పండిస్తున్న కాఫీ, పసుపు, మిరియలు కొనుగోలు చేయడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికే సుమారు రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయలతో కాఫీ పండ్లు కొనుగోలు చేయడం జరిగిందని, గిరిరైతుల ఖాతాలలో కాఫీ పండ్లు కొనుగోలు చేసిన నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన లబ్ధిదారులకు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి గిరి రైతులు పండిస్తున్న పంటలపై క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సేవ సంస్థలు గిరి రైతులు పండిస్తున్న పంటలను కొనుగోలు చేయడంతో దళారుల మోసాలను అరికట్టేందుకు ఎంతగానో దోహద పడతాయని వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాతోట స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నెల్లూరు సత్యనారాయణ, కో-ఆపరేట్ బ్యాంకు సిబ్బంది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు

### పెదబరడ సర్పంచ్ గోపాల్



చింతపల్లి జనవరి 20 ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రధాన రహదారి ఇరువైపులాలో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగిందని పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ అన్నారు. పంచాయితీ కార్యదర్శి కె పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో లోతు గడ్డ జంక్షన్ కూడలి నుంచి కృష్ణాపురం, మడిగుంట, రాజుపాకలు దిగుపాకల, చిత్రాలగొప్ప వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోయాయని, దీనివలన అనేక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు చెత్త తొలగించడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఆంధ్ర కాశ్మీర్ లంబసింగి ప్రాంతంలో పర్యటించే పర్యాటకులు లోతగడ్డ జంక్షన్ వరకు విచ్చలవిడిగా సందర్శించి అనేక రకాల పలసాయాలు కొనుగోలు చేసి తిన్న తర్వాత ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ పడవేయడంతో సమస్యలు తలెత్తుతున్నాయని, పర్యటకులు గుర్తు ఎరిగి ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ పడవ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం గ్రేడ్-5 కార్యదర్శి అశోక్ కుమార్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్స్ చర్చిలో దక్షిణ సినిమా షూటింగ్



భీమునిపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

భీమిలిలో పురాతనమైన సెయింట్ పీటర్స్ చర్చిలో మంగళ, మంత్ర సినిమాల డైరెక్టర్ ఓస్ తులసీరామ్ చే దక్షిణ సినిమా షూటింగ్ శుక్రవారం జరిగింది. నిర్మాత అశోక్ షిండే కలషా కాంసెప్ట్ బ్యానర్‌పై కబాలి ఫ్రేం సాయి ధనిష్క హీరోయిన్‌గా లేడీ ఓరియంటల్ క్రైమ్ థిల్లర్ దక్షిణ సినిమా షూటింగ్ చిత్రీకరిస్తున్నారు. మొదటి రెండు షెడ్యూలు గోవా, హైదరాబాదులోను, చివరి షెడ్యూలు భీమిలిలో చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత అశోక్ షిండే మాట్లాడుతూ ఓ లేడీ ఓరియంటల్ క్రైమ్ థిల్లర్ సినిమా చిత్రీకరిస్తున్నామని చెప్పారు. ఇటీవల్ల జరుగుతున్న సైకో హత్యలు ఆధారంగా సమాజంలో చైతన్యం తేవాలని సినిమా ఉంటుందని అన్నారు. సినిమా అంతటికి ఒకటే పాట సాగుతుందని అన్నారు. సినిమాలో పాత్రలకు అనుగుణంగా బెంగాలీ నటులు ఆనంద్ భారతి, స్నేహ సింగ్, రాషభా, అంకిత ముల్లార్ నటిస్తున్నారన్నారు. సినిమాకి సంగీతం బాలాజీ, కెమెరామెన్ ఆర్కే అందిస్తున్నారని చెప్పారు. మే నెలలో విడుదల చేస్తామని చెప్పారు. కొత్త తరహాలో తీసిన సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నానని అన్నారు.

## మోదీకి తొత్తులుగా వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు

### నర్సీపట్నం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి



నర్సీపట్నం జనవరి 20 ప్రభాతవార్త

మోదీకి తొత్తులుగా వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్లో ముగింపు జనవరి 30న ముగియనుందన్నారు. సుమారు ఐదు నెలల పాటు 150 రోజుల్లో 3520 కిలో మీటర్ల మేర రాహుల్ గాంధీ ఆయా రాష్ట్రాల్లో పర్యటించి అనేక వర్గాల ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా పర్యటించారని, ఇక్కడ ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకున్నారని, అలాగే కాంగ్రెస్ పార్టీ యొక్క వైఖరి, పార్టీ విధివిధానాలు తెలియజేయడం జరిగిందన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో జగన్ భావితరాల భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి నరేంద్రమోడీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రత్యేక హెూదా రావాలన్నా, పోలవరం పూర్తి కావాలన్నా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వంటి అంశాలు సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాహుల్‌గాంధీ జూడో యాత్ర ముగింపును పురస్కరించుకొని ఈ నెల 26 నుంచి మార్చి 26 వరకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రుద్రరాజు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ యొక్క విధివిధానాలు తెలియజేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పార్టీ కన్వీనర్ మీసాల సుబ్బన్న, నాయకులు నంగిన వెంకటరమణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



నర్సీపట్నం జనవరి 20 ప్రభాతవార్త

నర్సీపట్నం డివిజన్ పరిధిలోని ఖాళీగా ఉన్న 52 అంగన్వాడీ పోస్టులకు శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. నర్సీపట్నం, నక్కపల్లి, కోటవురట్ల, రావికమతం, మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 52 అంగన్వాడీ పోస్టులకు 228 మంది దరఖాస్తు చేసుకున్నారని 27 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని అర్హతల 201 మందికి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని లేఖలు పంపించారు. శుక్రవారం ఆర్డీవో హెచ్వి.జయరాం, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ జ్యోతి, నర్సీపట్నం ప్రాజెక్టు ఆఫీసర్ మేరీ సువార్తతో పాట ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉషారాణి, ఆయా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు, తదితరులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## నర్సీపట్నం మండల సచివాలయం కన్వీనర్‌గా శానాపతి వెంకటరత్నం



నర్సీపట్నం జనవరి 20 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం రూరల్ సచివాలయాల కన్వీనర్‌గా శానాపతి వెంకటరత్నం (చిన్నబాబు)ను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నియమించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నర్సీపట్నం మండలంలో వైసిపి పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు. గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహ సారధుల ద్వారా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తానన్నారు. ఈ సందర్భంగా చినబాబును ఘనంగా సన్మానించారు. వైసిపి మండలాధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గొంప కన్నయ్యనాయుడు, మండలంలో సర్పంచ్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## చింతకాయల విజయ్‌కి సిఐడి నోటీసు

నర్సీపట్నం జనవరి 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌కి జనవరి 27న మంగళగిరి సిఐడి ఆఫీస్‌కి విచారణకు హాజరు కావాలని 41ఎ నోటీసు ఇవ్వటానికి శుక్రవారం ఏపీ సిఐడి పోలీస్ అధికారులు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఇంటి వద్దకు వచ్చారు. విజయ్ ఇంట్లో లేకపోవడంతో ఆమె తల్లి చింతకాయలు పద్మావతికి నోటీస్ ఇచ్చి సంతకాలు తీసుకున్నారు. సిఐడి పోలీసులు మాట్లాడుతూ గతంలో సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టినందుకు కేసు నెంబర్ 14/2022 సంబంధించి తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ చింతకాయల విజయ్‌కి 41ఎ నోటీసు హైదరాబాదులోని వారి ఇంటి దగ్గర ఇవ్వడం జరిగిందని, వారు విచారణకు హాజరు కాలేదని, కాబట్టి మరొకసారి ఈ కేసుపై 41ఎ నోటీసు ఇవ్వటానికి రావడం జరిగిందన్నారు. అయితే చింతకాయల విజయ్ అందుబాటులో లేకపోవడంతో చింతకాయలు పద్మవతికి నోటీస్ ఇవ్వడం జరిగిందని అన్నారు.

## బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందాం


### పిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



నర్సీపట్నం జనవరి 20 ప్రభాతవార్త

బిజెపి ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందామని, విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందామని పిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం బ్యాంక్ కాలనీ వద్ద సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపుమేరకు విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవాలని జనవరి 23,24,27 తేదీలలో దీక్షలు, నిరసనలు, కార్మిక మహాగర్జన గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ 32 మంది బలిదానాలతో 26వేల మంది రైతులు త్యాగ కాలతో 67 మంది శాసనసభ్యులు ఏడుగురు పార్లమెంటు సభ్యులు రాజీనామాలతో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు వివాదంతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలు చేయడం కార్పొరేట్ కంపెనీలైన పాస్కో, ఆదాని, అంబానీలకు లాభాలు చేకూర్చడమే బిజెపి లక్ష్యమన్నారు. ఈ ఉద్యమానికి బిజెపి ప్రభుత్వంపై రణభేరి మోగించడానికి ఈనెల 23,24 తేదీల్లో అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో సిపిఐ, ఏఐటియుసీ, ఆధ్వర్యంలో కార్మికులు ఇతర ప్రజా సంఘాలతో నిరసన దీక్షలో జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి ఎల్‌వి రమణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా రైతు సంఘం నాయకులు జి.గురుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు జి.రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర, సిపిఐ నర్సీపట్నం రూరల్ కార్యదర్శి వల్ల చెల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ క్యాలెండర్ ఆవిష్కరణ



భీమునిపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను భీమిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.లక్ష్మణ మూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దానితో పాటు పౌరులందరూ తమ బాధ్యతలను కూడా గుర్తెరగాలని తద్వారా సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందుతారని ఆయన చెప్పారు. భీమిలి ప్రాంత హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు సూర్య శ్రీనివాస్ ముసునూరి, సన్నీ కాళ్ళ, పిట్ట సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

## గ్రీన్ చానల్ ద్వారా అవయవాల తరలింపు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

షీలానగర్ కిమ్స్ ఐకాన్ నుంచి ఎయిర్ పోర్ట్‌కు గ్రీన్ చానల్ ద్వారా శుక్రవారం అవయవాలు తరలించారు. ఈ మేరకు విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిటీలో అన్ని పోలీస్ స్టేషన్స్ విభాగం ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులు ఎంతో చాకచక్యంగా సమయానికి ఎయిర్‌పోర్ట్ చేరుకునేలా బందోబస్తు చేశారు. ఐకాన్ ఆసుపత్రి నుంచి ఎయిర్ పోర్టుకు భారీగా పోలీస్ బందోబస్తు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. బిహెచ్‌ఇఎల్ ఉద్యోగి ఆనందరావు భార్య జంజూరు సన్యాసమ్మ (48) సంక్రాంతికి పండుగకు వెళ్ళి వస్తుండగా ఎయిర్ పోర్టు సమీపంలో బైక్‌పై నుండి జారిపడింది. దీంతో సన్యాసమ్మకు బ్రెయిన్ డెడ్ అవ్వడంతో 16వ తేదీ నుంచి చికిత్స పొందుతుంది. ఈ నేపథ్యంలో అవయవదానం చేసేందుకు కుటుంబం సభ్యులు అంగీకరించడంతో వైద్యులు అన్నిఏర్పాట్లు చేసి పోలీసుల సహకారంతో ఆమె అవయవాలను తిరుపతి శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్‌కి తరలించారు. మనిషి మాముందు లేకపోయినా అవయవదానంతో మరొకరికి పునఃజన్మనిస్తుందని బంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్‌పర్సన్ చింతలపాటి వంశీ కృష్ణవర్మ (మాధవధార, ప్రభాతవార్త)

## కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

భీమునిపట్నం, జనవరి 20, (ప్రభాతవార్త

చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం వారు కార్మికుల బకాయిలను డిసెంబర్ 30లోగా చెల్లిస్తా మని, ఇంతవరకు ఎందుకు చెల్లించలేదు సమాధానం చెప్పాలని చిట్టివలస జ్యూట్ ఐక్య కార్య చరణ కమిటీ సభ్యులు జె.వి.కైలాష్ రెడ్డి, ఎమ్. ఆదినారాయణ రెడ్డి, దల్లి అప్పల రెడ్డి అన్నారు. విశాఖపట్నం జేసీఎల్ ఎమ్.రామారావు సమక్షంలో భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస రావు దగ్గర జరిగిన చర్చలలో చిట్టివలస జ్యూట్ మిల్లు యాజమాన్యం ప్రతినిధి లలిత మోహన్ డిసెంబర్ 30వ తేదీ లోగా కార్మికులకు ఇవ్వవలసిన బకాయిలను చెల్లిస్తామని ఒప్పుకొని, ఇంత వరకు కార్మికుల బకాయలు చెల్లించకపోవడం విచారకరంగా ఉందని, యాజమాన్యం వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని, కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించా లని, ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యాజమా న్యం స్పందించకపోతే, ఆందోళన చేయక తప్పదని యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

## చికిత్స పొందుతున్న అప్పారావును పరామర్శించిన బిజెపి నాయకులు



ఆనందపురం జనవరి 20 (ప్రభాతవార్త

విశాఖపట్నంలో కేజీహెచ్ హాస్పటల్లో ఈఎండి వార్డులో బెడ్ నెంబర్ సిక్స్‌లో చికిత్స పొందుతున్న విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామ కాపురసుడైన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, పద్మనాభ మండలం ఉపాధ్యక్షులు వాడపల్లి వెంకట్రావును రాష్ట్ర భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ పెద్దిపాలెం గ్రామానికి చెందిన ఉప్పాడ అప్పారావు చికిత్స పొందుతున్న వెంకట్రావును పరామర్శించారు. వారి సతీమణి వాడ పల్లి మంగకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కేజీహెచ్ సూపరిం టెండెంట్‌ను కోరారు. వాడపల్లి వెంకటరావు చాలా కాలం నుండి భారతీయ జనతా పార్టీకి సేవలందిస్తూ కష్టకాలంలో ఉన్నందున పార్టీ పెద్దలందరూ ఆదుకోవాలని వారు తెలిపారు.

## కోరాడపేటలో ఫ్రై డే -డ్రై డే కార్యక్రమం



భీమునిపట్నం, జనవరి 20, (ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 2వ వార్డ్, వలందపేట దరి కోరాడపేటలో శుక్రవారం జోనల్ కమీషనర్ బి.రాము ఆధ్వర్యంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ రాము మాట్లాడుతూ చుట్టుపక్కల కాలువలలోను, గుంటలలోను మురుగునీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. దోమల వలన డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని అనారోగ్యం రాకముందే ఆరోగ్యం కాపాడు కోవాలన్నారు. చెత్త పనులు అందరూ కట్టాలని, ఇది సుప్రీం కోర్టు నిర్ణయించిందని పరిసరాలు - పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు కోరాట పేటలోని కాలు వలు పరిశీలించారు. కాలువ అవుట్ లెట్ పూర్తిగా వెళ్లినట్లు చూడాలని సిబ్బందికి ఆదేశించారు. సచివాలయం వి.ఆర్.ఓ. పైడిరాజు, రాపోవడంతో కమీషనర్ మండిపడ్డారు. సచివాలయం సిబ్బం ది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికులు మూడు నెలలు బట్టి కొళాయిలు రావట్లేదని కమీషనర్ నకు చెప్పారు. కొళాయిలు ఎందుకు రావట్లేదని ఆరా తీశారు. వెంటనే సమస్య పరి ష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. మార్వెల్ రాక్ అపార్ట్‌మెంట్ తడి పొడి చెత్త సేకరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శర్మ, రేగాన రవి, శ్రీను, జగదీష్, సచివాలయ సిబ్బంది శివ, మనోజ్ కుమార్, వాలంటరీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో ఇదేం ఖర్మ కార్యక్రమం



హుకుంపేట, జనవరి 20 (ప్రభాతవార్త

ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజలు తెలుగుదేశం ప్రభు త్వానికి బ్రహ్మరథం పడుతున్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం హుకుంపేట మండలం నందికొట్టు చీకుమద్దుల గ్రామాలలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కుర్ర తులసీరామ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి శూన్యమని రోడ్లు మంచినీటి సౌక ర్యం విద్యుత్ వైద్యం అందక ప్రజలు విలవిలలాడుతున్నారని ఆయన తెలిపారు. గత తెలుగు దేశం ప్రభుత్వం హయంలో చీకు మద్దిల నుంచి డల్లాపల్లి వరకు రోడ్డు సౌకర్యం నందిపుట్టు నుండి సీసీ రోడ్లు డ్రైనేజీ సౌకర్యం కల్పించిన ఘనత గల తెలుగుదేశం ప్రభుత్వం దేనిని ఆయన అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఇటువంటి నయవంచన కలిగిన వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు చూడలేదని కష్టాలే తప్ప మరేమీ లేదన్నారు. మారుమూల ప్రాంతాల సైతం రోడ్డు సౌకర్యం చిందరవందరగా ఉండడంతో గ్రామంలో ఏ చిన్న పిల్లవానికి అనారోగ్యం చేసిన కనీసం 108 వాహనాలు రావడానికి కూడా ఇబ్బంది కలిగి దుస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. ప్రజలకు నేనున్నానంటూ కష్టాలు తీర్చుతామంటూ ఉన్నటువంటి నాయకులు సైతం నయ వంచనకు గురువుతున్నారని అలాంటప్పుడు అభివృద్ధి ఎక్కడ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు కొరిగిందేమీ లేనటువంటి దగాకోరు ప్రభుత్వాన్ని దించేదాకా తెలుగుదేశం పార్టీ నిద్రపోదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు రాష్ట్ర ఎస్టీసెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాగర సుబ్బారావు బాకూరు సర్పంచ్ వెంకటరమణ స్థానిక సర్పంచ్ బంజన బొర గన్నేరు పుట్టు సర్పంచ్ సోకలి కృష్ణారావు పాండురంగ స్వామి కుర్ర బాబు ఎమ్మెల్యే కన్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందక చిన్నారి మృతి చెందాడని తల్లిదండ్రుల ఆవేదన

హుకుంపేట, జనవరి 20 (ప్రభాతవార్త

ఐదు రోజుల క్రితం జన్మించిన బాబుకు శ్వాస అందక పోయి మరణించారని తల్లి రూన్సీ తండ్రి సింహాచలం ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని తాడిపుట్టు పంచాయితీ గడుగుపల్లి గ్రామానికి చెందిన కొండోరి రూన్సీ ఈ నెల 16 సోమవారం పురిటి నొప్పులు రావటంతో ఆమెకు కుటుంబీకులు పాడేరు జిల్లా ఆరోగ్య కేంద్రంలోని వైద్యం నిమిత్తం తరలించుకున్నారు. బాబు జన్మించటంతో శ్వాస సమస్య ఉందని వైద్యాధికారులు విశాఖ కేజీహెచ్‌కి సిఫారు చేశారని తెలిపారు. కేజీహెచ్‌లో సేవలు పొందుతూ బాబు పరిస్థితి మరింత విషమించి శుక్రవారం మర ణించాడని కుటుంబీకులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ కేజీహెచ్ కూడా తమకు సరైన వైద్యసేవలు అందక పోవటంతోనే తమబాబు మరణించాడని అలాగే ఆ గ్రామం లో 6నెలలు క్రితంలో కూడా 6 మంది చిన్నారులు మరణించారని బిజెపి పార్టీ నాయ కుడు మత్యకొండబాబు తెలిపారు. ఇంత మంది శిశువు మరణిస్తుంటే వైద్య అధికారులు ఎక్కడ మెరుగైన సేవలు అందిస్తున్నారో సమాధానం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శివు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పశువు ప్రాణం తీసిన ఫైబర్ గుంత

### కారకులపై చర్యలు తీసుకోవాలంటున్న బాధితులు



గూడెంకొత్తవీధి జనవరి 20 (ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం అసరాడ పంచాయితీ అసరాడ గ్రామంలో ఫైబర్ నిర్మాణాల కోసం గోతులు తీసి వదిలేయడంతో మూగజీవులు ప్రమా దాలకు గురై మరణిస్తున్నాయి. గోతులు తీసి పూడ్చిపోవడంతో గురువారం రాత్రి దుక్కిటెద్దు గుంతలో పడి మరణించింది. దీనితో బాధితుడు లబోదిబోమంటున్నారు. దుక్కిటెద్దు మృతికి కారకులైన ఫైబర్ నిర్వాహకులపై చర్యలు చేపట్టి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## డ్రగ్ విక్రయాలపై నిఘా

(విశాఖ క్రైమ్ - (ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అసాంఘిక, సంఘ విద్రోహ శక్తులపై పోలీసులు కొరడా ఝులిపించారు. గంజాయి విక్రయాలు, రవాణాపై నిఘా పెట్టి నిందితులను అరెస్ట్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఈ నెల 19న ఇసుక, మద్యం, ఎన్. డి.పి.ఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్డిపిఎస్ కేసు నమోదు చేసి, ముగ్గురిని అరెస్టు చేసి కేజీ నల్ల మందు స్వాధీనం చేసుకున్నారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 325 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. నగరంలో పలు ప్రాంతాలలో 82 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల గురించి అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలు, షాపులను తనిఖీ చేశారు. రెండు కేసులు నమోదు చేసి, ఇద్దరిని అరెస్ట్ చేసి, 2.16 లీటర్ల అక్రమమద్యం స్వాధీనం చేసుకొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 170 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 43 కేసులు నమోదు చేశారు. ఆటో వైలేషన్ కేసులు 110, ఆర్.టి.సి బస్ వైలేషన్ కేసులు 3 నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1571 కేసులు నమోదు చేశారు. నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తూ, 299 మందితో దిశా యాప్‌ను డౌన్లోడ్ చేశారు. నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందో బస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## సుస్థిర అభివృద్ధి కావాలంటే మళ్లీ జగన్ సీఎం అవ్వాల్సిందే

### బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేసే సత్తా జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యం

### -గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ప్రకటన



గూడెంకొత్తవీధి జనవరి 20 (ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల పెదవలస పంచాయితీ పరిధిలో రంపుల, డోకులూరు, పెద లంక, సాగులు కొక్కిదపాడు గ్రామా లలో గడపగడపకు మన ప్రభుత్వ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుస్థిర మైన అభివృద్ధి సాధించాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాడేరు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాల వల్ల ప్రజలలో ఆర్థిక సామర్థ్యం పెరిగిందని ఆ విషయం గడపగడపకు తిరుగుతున్న సందర్భంగా గుర్తించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పుడు అమలవుతున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ భవిష్యత్తులో కూడా ఇంకా మెరుగ్గా కొనసాగాలంటే కచ్చితంగా వైఎస్సార్ పార్టీని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆమె తెలిపారు. గడప గడపకు ఈ మూడేళ్ల కాలంలో ప్రతి అవ్వ తాత ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుందని గతంలో ఎప్పుడూ అందించినటువంటి అధిక మొత్తంలో పించను పథకాన్ని సీఎం జగన్ మాత్రమే ఇవ్వ గలిగారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దఫ దఫాలుగా పించను సొమ్ము పెంచుకుంటూ పోతున్నారని ఆమె పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 450 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణారావు, వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనందరావు, పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడి శివరత్నం, మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఏఎంసి చైర్మన్ జైతి రాజులమ్మ, వైస్ ఎంపీపీ దేవుడు, వీరేంద్ర ప్రసాద్, డైరెక్టర్లు వీరోజి త్రిమూర్తులు, ఎంపిటిసి సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు సరస్వతి, ఉపసర్పంచ్ లంబసింగి కుమారి, మాజీ సర్పంచ్ బాలరాజు, సీనియర్ నాయకులు బాలరాజు, మాజీ జడ్పిటిసి యచ్చల మత్స్యరాజు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంపిటిసి నాగమణి, అరుణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఉద్యమ ప్రభంజనం -స్వర్గీయ సుంకర ఆళ్వార్ దాస్

విశాఖపట్నం, జనవరి 20 (ప్రభాతవార్త



నడవండి- నడిపించండి నినాదంతో 1986 సం.లో స్వర్గీయ సుంకరి ఆళ్వార్‌దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు రెండు లక్షలకు పైగా 1350 శాఖలుగా విస్తరించి విశ్వ వ్యాప్త మయిందని, వాకర్స్ ఉద్యమంలో ప్రభంజనాన్ని సృష్టించిన స్ఫూర్తి ప్రధాత డా.సుంకర ఆళ్వారదాస్ అని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.ఎస్ పి.రవీంద్ర పేర్కొన్నారు. ఆళ్వార్‌దాస్ 20వ వర్ధంతి పురస్కరించుకుని డా.ఎస్పి రవీంద్ర నేతృత్వంలో డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పులపాటి శుభ పర్యవేక్షణలో రాష్ట్రంలో పలు జిల్లాల నుండేగాక విశాఖనగరంలో అనేక వాకర్స్ క్లబ్స్ చెందిన అధినేతలు, సభ్యులు మూ డు వందలకు పైగా పాల్గొన్నారు. ఆర్‌కె బీచ్ కాళీమాత ఆలయం నుండి వైఎంసిఏ వరకు జరిగిన ఈ శాంతి రాలీలో భారత మాజీ ఉప రాష్ట్రపతి మాన్యశ్రీ ఎం.వెంకయ్య నాయుడు పాల్గొ ని వాక ర్స్ బృందాలను అభినందించడం విశేషం. తదనంతరం ఐఐఎం ఆడిటోరియంలో జరి గిన సం తాప సభలో డా.ఎస్ పి.రవీంద్ర, పూర్వ అధ్యక్షులు ఎహెచ్ఎన్. వెంకటరావు, ఎఎస్ ఎన్. ప్రసాద్, ఎవి పి.డా. డిడి నాయుడు డిస్ట్రిక్ట్ గవర్నర్ యు.శుభ, ఎ.లక్ష్మి రెడ్డి, నండూరి రామకృష్ణ, డా. విజయరవీంద్ర, కె.ద్వారకానాథ్, సిహెచ్.వంశీకృష్ణ వర్మ, సిహెచ్ శ్రీనివాసరాజు తదితర వాకర్స్ క్లబ్స్ అధినేతలు స్వర్గీయ సుంకరి ఆళ్వార్‌దాస్ చిత్రపటానికి, పూలమాలలు నివాళులు అర్పించారు.

## అప్రమత్తతో ప్రమాదాలను నివారించండి : డిటిసి రాజారత్నం



మాధవధార, జనవరి 20 (ప్రభాతవార్త

డ్రైవర్లు రహదారిపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తతో వ్యవహరించి ప్రమాదాలను నివారించాలని డిటిసి రాజారత్నం తెలిపారు. శుక్రవారం విశాఖపట్నం లారీ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్ హాలులో డ్రైవర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో 2021 సం.లో 4,12,432 ప్రమాదాలు జరుగగా అందులో 1,53,972 మంది మరణించారని, ఇందులో కేవలం అతివేగం కారణంగా 2,95,522 ప్రమాదాలతో 1,07,236 డ్రైవర్లు మరణించారని విశాఖ నగరంలో 2344 ప్రమాదాలతో 755 మంది మరణించారన్నారు. ప్రతీ క్షణం అప్రమత్తంగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను నివారించొచ్చని ఆయన తెలిపారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా హెల్మెట్, సీటు బెల్ట్ ధారణ ఆటో, టాక్సీ, మాక్సీ ఇతర డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రమాదరహితంగా వాహనాలు నడుపుతున్న 10 మంది డ్రైవర్లను సర్టిఫికెట్లతో సన్మానించారు. డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు, విశాఖ ఐ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్‌టిఓ ఐ.వేణుగోపాల్, మోటారు వాహనాల తనిఖీ దారులు ఎం.బుచ్చిబాబు, గణేష్ రెడ్డి, హార్బర్ ట్రాఫిక్ సిఐ తులసీదాస్, ఎస్ఐ లారీ యజమానులు, 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం విజయవంతం చేయండి



మాడుగుల జనవరి 20 (ప్రభాతవార్త

ఈనెల 26తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన జూడయాత్ర ముగుస్తున్న నేపథ్యంలో అదే రోజు నుంచి ప్రారంభం కానున్న చేయి చేయి కలుపుదాం రాహుల్‌ని బలపరుద్దాం కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు విజయ వంతం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పడాలకొండలరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి మార్చి 26 వరకు రెండు నెలలపాటు శ్రీకాకుళం నుంచి విజయవాడ వరకు చేయి చేయి కలుద్దాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు పీసీసీ అధ్యక్షుడు రుద్రరాజు ఆధ్వర్యంలో జరిగే ఈ పాదయాత్రలో భాగంగా ఈ నెల 26న ఉమ్మడి విశాఖ జిల్లాలో డిసిసి కార్యాలయం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బి భవాని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి అమరయ్యగుప్త, నాయకులు కే పెంటారావు రాజు జగ్గారావు బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి పలువురు చేరిక



చోడవరం జనవరి 20 (ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనితీరుకు ఆకర్షితులై నియోజకవర్గంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ చేసిన కృషికి గాను శుక్రవారం పలువురు వైఎస్ఆర్సిపి పార్టీ లోకి చేరారు. వారిని ఎమ్మెల్యే ధర్మశ్రీ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి అభినందించారు. చోడవరంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో చోడవరం టౌన్ పరిధిలోగల లిపిల్ల వారి తోటకు చెందిన మువ్వల రమణ, పి.లక్ష్మి, ఎర్రబాల సత్య, సైపు రెడ్డి వరలక్ష్మి, అమ్మేటి చంద్రావతి, కొమ్మాజి రామలక్ష్మి, కొమ్మాజీ భారతి, అప్పికొండ అంబికా, పప్పికొండ రాజా, చుక్క నాగమణి, అప్పికొండ పద్మావతి, పప్పికొండ రమణమ్మ, వెంకట సూర్యనారాయణ, చిక్కాల కుమారి, కర్రి జ్యోతి, పప్పు దేవి, సుమారు 50 మంది వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, ఓరుగంటి నెహ్రూ, సర్పంచ్ శ్రీను, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో కార్మికుడు మృతి

చోడవరం జనవరి 20 (ప్రభాతవార్త

విద్యుత్ ఘాతంతో కార్మికుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోడవరంలో చోటు చేసుకుంది. చోడవరం నుంచి లక్ష్మీపురం వెళ్లే రహదారిలో నిర్వహిస్తున్న ఒక పౌల్ట్రీ బ్రిక్స్‌లో విద్యుత్ షాక్‌కు గురై పీల ఆదిబాబు అనే కార్మికుడు మృతి చెందాడు. మాడుగుల మండలం వీరనారాయణ గ్రామానికి చెందిన ఈ కార్మికుడు గత కొంత కాలంగా ఈ బ్రిక్స్‌లో పనిచేస్తున్నాడు అయితే శుక్రవారం మధ్యాహ్నం ఇటుకలు తయారు చేసే మోటార్ మిషన్ నుంచి విద్యుత్ సరఫరా జరగడంతో అక్కడే పని చేస్తున్న కార్మికుడు ఆది బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య వెంకటలక్ష్మి, కుమారులు పవన్, భాస్కర్ ఉన్నారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడ చేరుకుని బోరున విలపించారు. అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలం చేరుకుని కేసు నమోదు చేశారు.



కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక (వనభోజన) కార్యక్రమానికి కళింగ కుటుంబ సభ్యులను ఆహ్వానించిన వైసీపీ నాయకురాలు పేడాడ రమణి కుమారి. కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక (వపబోజన) కార్యక్రమం ఈనెల 29వ తేదీ ఆదివారం మాధవధారలో గల మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేడాడ రమణకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా కలింగ బృందంతో కలిసి మాధవధారలో పర్యటించారు.

## పోలీస్ కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

### -భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ శ్రీకాంత్



(విశాఖ క్రైమ్ - (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 22న జరిగే పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేశారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ ఆదివారం జరగనున్న పోలీస్ కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ వ్రాత పరీక్ష నిర్వహించనున్న పరీక్షా కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పోలీస్ కానిస్టేబుల్ (సివిల్), (ఏ.పి.ఎస్.పి) అభ్యర్థుల నియామకం కొరకు 97 పరీక్ష కేంద్రాల వద్ద ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నియామకం కొరకు 41,434 మంది పురుషులు, 13,338 మంది మహిళలు మొత్తం కలిపి 54,772 అభ్య ర్థులు ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.

### అభ్యర్థులు పాటించవలసిన నియమ నిబంధనలు

పరీక్షకు హాజరగు అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ఒక గంట ముందు పరీక్ష హాలులో హాజరుగా ఉండవలెను. పరీక్షకు హాజరగు అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీచేసిన ఏదైనా ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావలెను. పరీక్షకు హాజరగు అభ్యర్థులు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించవలెను. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యం అయిన పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడరు. పరీక్షా కేంద్రంలోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరములు (సెల్ ఫోన్, స్మార్ట్‌వాచ్‌లు, బ్యాగ్‌లు, బ్లూటూత్ వంటి పరికరాలు) అనుమతించబడవు. పరీక్షకు హాజరగు అభ్యర్థులు వారివెంట తెచ్చుకొన్న విలువైన సామాన్లు వారే భద్రపరచుకోవలెను. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఎటువంటి లౌడ్ స్పీకర్స్, మైకులు అనుమతించబడవు. పరీక్షా కేంద్రం వద్ద జెరాక్స్ షాపులు, ఫోటో స్టూడియోలు పరీక్ష సమయంలో మూసి ఉంచవలెను. పరీక్షా కేంద్రం వద్ద సెక్షన్ 144 సి.ఆర్.పి.సి అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా ఉండకూడదు. బందోబస్తు నిర్వర్తించు సమయంలో పోలీసులకు పరీక్షకు హాజరగు అభ్యర్థులు, ప్రజలు సహకరించవలెను.

## దివీస్‌చే పాఠశాలకు గేట్లు ఏర్పాటు



భీమునిపట్నం, జనవరి 20 (ప్రభాతవార్త

సమీప ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా మెరుగైన వాతావరణాన్ని కల్పించడం ఒకటే మార్గమని తూడెం సర్పంచి గాలి నర్సయమ్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల సదుపాయాలను కల్పిస్తున్న దివీస్ లేటోరేటరీస్ లిమిటెడ్, చిప్పాడ వారు సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో తూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు ప్రధాన ద్వారాలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వారు అమలు చేస్తున్న అనేక రకాల కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలన్నీ కార్పొరేట్ స్థాయికి తీసుకువెళ్తుండగా దివీస్ వంటి సంస్థలు అందిస్తున్న సహకారం వల్ల విద్యలో నాణ్యత పెరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివీస్ సామాజిక బాధ్యత అధికారి ఇవస్ నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణాన్ని పెంపొందించేందుకు ఇప్పటికే థీమ్ పెయింటింగ్ చేశామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఉపాధ్యాయులు చంద్రమోహన్, సత్య మల్లిక్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్డురోడ్డులో బంగారయ్య పుట్టినరోజు వేడుక



ఎస్.రాయవరం, జనవరి 20 (ప్రభాతవార్త

ప్రముఖ వైద్యులు, వైకాపా నాయకులు, మాజీ కేజీహెచ్ ఆర్ఎంతో బంగారయ్య పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, స్నేహితులు ఎస్.రాయవరం కేంద్రంగా అడ్డురోడ్డు వద్ద శుక్రవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి గుడిలో బంగారయ్య పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నక్కపల్లి 50 పడకలు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్లు డాక్టర్ జనార్ధన్, నక్కపల్లి ఉపసర్పంచ్ వీసం రాజుల చేతుల మీదుగా డా.వంశీకృష్ణ, వెదుళ్ల తాతబాబు, వియ్యపు సింహాద్రి, సన్యాసిరావు, రవిల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

## వరాహనదిలో మునిగి యువకుడు మృతి



కోటవురట్ల, జనవరి 20 (ప్రభాతవార్త

తాత సంవత్సరీకం కోసం వచ్చి మృత్యువాత పడిన సంఘటన ఇది. తల్లిదండ్రులు పూజా కార్యక్రమంలో ఉండగా కుమారుడు ప్రక్కనే ఉన్న వరాహనదిలో స్నానం కోసం దిగి మృత్యువాత పడ్డాడు. వివరాలిలాఉన్నాయి. మండలంలోని జల్లూరు సమీపంలో వరాహనది వద్ద ఉన్న శివాలయం వద్దకు కాకినాడ జిల్లా కాకినాడకు చెందిన గోపాల వర్జున వెంకటేశ్వరస్వామి అతని కుటుంబ సభ్యులతో ఇక్కడకు మామ సంవత్సరీకానికి వచ్చారు. వెంకటేశ్వరస్వామి కుమారుడు నాగభార్గవరామ శర్మ (16) ప్రక్కనే ఉన్న వరాహనదిలోకి స్నానానికి దిగాడు. అంతే లోతు ఎక్కువగా ఉండడంతో ఊపిరాడక మృతి చెందాడు. 18న ఇక్కడకు వచ్చిన స్వామి కుటుంబం మూడు రోజుల అనంతరం వెళ్లాల్సి ఉండగా శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకోవడంతో కన్నీరు మున్నీరై విలపించారు. తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేద్దాం : ఎండీవో, తహశీల్దార్



నక్కపల్లి, జనవరి 20 (ప్రభాతవార్త

మండలంలోని అన్ని లే అవుట్లలో నూటికి నూరుశాతం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసినట్లు ప్రతీ ఒక్క ఇంజ నీరింగ్ అసిస్టెంట్స్ ప్రణాళికలు ప్రకారం పూర్తి చేయాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి, ఎండివో దెందుకూరి సీతా రామరాజులు కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యా లయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గృహ నిర్మాణా లపై సమీక్ష నిర్వహించారు. నిర్లక్ష్యంగా ఉండ వద్దని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా లక్ష్యాలను పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ఉంటుం దని వేగవంతంగా పూర్తి కావాలంటే లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు మెటీరియల్ అందేటట్లు ప్రయత్నించాలన్నారు. డిఇ విజయ్‌కుమార్, ఎఇ రామకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నాయుడు ఉన్నారు.

## మా భవిష్యత్తు ఏమిటి...

### ఈ ప్రభుత్వం తీరులో గందరగోళంలో ప్రజలు : రాష్ట్ర టీడీపీ మహిళా నేత అనిత



నక్కపల్లి, జనవరి 20 (ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపట్ల గందరగోళంలో ఉన్న ప్రజలు వారి భవిష్యత్తుపై ఆందోళన మొదలైందని, ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నడూ చూడలేదని అనే భావన మొదలైందని రాష్ట్ర మహిళా టీడీపీ అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత ఎద్దేవ చేశారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదతీనార్ల గ్రామానికి వచ్చిన వంగలపూడి అనితకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజుల ఆధ్వర్యంలో ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు గోసల చినతాతారావు, మాజీ ఎంపీటీసీ పిక్కి కొర్లయ్య, బొందిదేముడు, గోసల కిషోర్, వెంకటరమణ, పల్లేటి దేముడు, అర్జెల్ల చిట్టిబాబు, పిక్కి కొర్లయ్య, గిరిక నూకరాజు, నల్ల బ్బాయి, కాశీరావు, అమ్మోరయ్య, మేరుగు జగ్గ, కోడ ఆదిరాజు, పేర్ల శ్రీను, మైలపల్లి అప్పలరాజులతో పలువురు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రధానంగా మత్స్యకార మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి, హారతులు పట్టి ఆహ్వానించారు. ఈ ముఖ్యమంత్రి దిగిపోవాలి సైకిల్ రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఇంటింటికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ 9261292612కి కాల్ చేసి మీ అభిప్రాయాన్ని తెలియజేయాలని అనిత కోరారు. ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వంగలపూడి అనిత మాట్లాడుతూ నిత్యావసరవస్తువులు ధరలు చూసి సామాన్యులు, ఏమి తినాలో ఏమి కొనాలో తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. మత్స్యకారులు టీడీపీకి అండగా ఉండేదని, అటువంటిది మత్స్యకారులకు ఇచ్చే సబ్సిడీలో కూడా కోత విధించడమే పనిగా పెట్టుకున్న ఈ ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మత్స్యకారులు మాటకి కట్టుబడి ఉండేవారని, ఆ మాట ప్రకారం ఎన్ని కష్టాలొచ్చినా ఈ నాటికి టీడీపీలోనే ఉన్నారని వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఐదేళ్లలో వెయ్యికోట్లతో అభివృద్ధి చేశామని, కాని ప్రస్తుత ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. శాశ్వత పథకాలు మరచిపోయారని, ఒక చేతితో ఇచ్చి మరో చేతితో లాగేసే పరిస్థితని అన్నారు. టీడీపీ అధికారంలో సామాన్యుడు ఇళ్లు కట్టుకోవాలంటే ఇసుక, సిమెంటు, అతి తక్కువగా ఉండేది అటువంటిది ఈనాడు అందని విధంగా ధరలు ఉన్నాయని, ఆ విధంగా ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే చంద్రన్న ముఖ్యమంత్రిగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, రాష్ట్ర పార్టీ నాయకులు వి.వినోదరాజు, గుర్రం రామకృష్ణ, ఉపమాక మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, ఎస్.రాయవరం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పార్టీ నాయకులు ఏడిద సత్యనారాయణ, పిక్కి గంగరాజు, మడతా రాంబాబు, పిక్కి కోదండరావు, గోసల అశోక్, జిల్లా మత్స్యకార నాయకులు గోసల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆర్‌జెడి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఆకస్మిక తనిఖీ



**రామభద్రపురం, జనవరి 20 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సందర్శించారు. మొట్టమొదటి ఎం.డి.ఎం పరిశీలించి అక్కడ పదార్థాలను పరిశీలించి సంతృప్తి చెందారు. తరువాత విద్యార్థుల చదువుని, వర్క్‌బుక్, నోట్స్‌లు ఏరకంగా రాస్తున్నారో అందరి పిల్లల బుక్‌లను పరిశీలించారు. యాప్ ద్వారా ఎప్పటి సమాచారం అప్పుడే పంపించాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రుల ఉపాధ్యాయులపై నమ్మకంతో పంపుతారన్నారు. అన్ని క్యాడర్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేసి కిందస్థాయి నుంచి ఉన్నతస్థాయికి చిరు దివ్వెలను వెలిగించాలని హితవు పలికారు. ఆర్‌జెడి డిఇఒ, డిప్యూటీ డిఇఒ, ఎంఇఒ, తహశీల్దార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలపై ఆటంకం కలిగిస్తే ఫిర్యాదు చేయండి

### – గృహ నిర్మాణ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్



**మక్కువ, జనవరి 20 ప్రభాతవార్త :**

జగనన్న కాలనీల్లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం మక్కువ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల గృహ నిర్మాణ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులతో గృహ నిర్మాణాల పురోగతిపై శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మంజూరైన ఇళ్లను సకాలంలో నిర్మించుకోవాలని ఆయన కోరారు. మక్కువలో ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయకపోవడం కలెక్టర్ దృష్టికి రాగా తహసిల్దార్‌ను ప్రశ్నించారు. తక్షణమే కాలనీల వారీగా లాటరీ పద్ధతిలో సంబంధిత లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ ను హెచ్చరించారు. నిర్మాణాల్లో అలక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతను పాటించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉగాది నాటికి 5 లక్షలు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉందన్నారు. జిల్లాలో 24 వేల ఇళ్ల నిర్మాణాలు లక్ష్యంగా ఉందని, 9 వేల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ఇళ్ల నిర్మాణాలే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. మండలంలో ఇళ్ల నిర్మాణాలు ఏఏ దశలో ఉన్నవి లేఅవుట్‌ల వారీగా అడిగి పురోగతిని తెలుసుకున్నారు. గృహ నిర్మాణం సామగ్రి అందివ్వడం లోను, అప్రోచ్ రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల వద్ద ప్రతి ఇంటి లబ్ధిదారుల పూర్తి సమాచారం ఉండాలని, ఎస్ హెచ్ జి రుణాలు రూ.30 వేలు అందించడంలో ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలపై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం ఆశించిన పనితీరును సచివాలయం సిబ్బంది చూపాలని, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను సక్రమంగా అందే విధంగా నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.రఘురాం, డిఈజి సోమేశ్వరరావు, తశీల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఓ దేవ్ కుమార్, గృహ నిర్మాణశాఖ ఏఈ సింహాచలం, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై మోటార్ సైకిల్ ర్యాలీ



**పార్వతీపురం, జనవరి 20 ప్రభాతవార్త :**

రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా పార్వతీపురంలో శుక్రవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన నిర్వహించిన ర్యాలీని శాసన సభ్యులు అలజంగి జోగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ విధిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. రహదారిపైకి వచ్చిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రాణాలు అతి విలువైనవి ఆయన పేర్కొన్నారు. కుటుంబ యజమాని ఆ కుటుంబం మొత్తానికి కీలకమని, కుటుంబ సభ్యులు పూర్తిగా ఆధారపడి ఉంటారని ఆయన చెప్పారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ విధిగా వినియోగించాలని ఆయన సూచించారు. వాహనాలను ఓవర్ టేక్ చేయడంలో అప్రమత్తంగా ఉండాలని, రహదారి పరిస్థితిని, టర్నింగ్ పాయింట్‌లను గమనించాలని చెప్పారు. చిన్న పాటి పొరపాటు వలన అంగవైకల్యం కలిగితే జీవితాంతం అనుభవించాల్సిన పరిస్థితి గుర్తించాలన్నారు. అతి వేగం ప్రమాదకరమని గ్రహించాలని ఆయన అన్నారు. డ్రైవింగ్ చేసే వ్యక్తికి కుటుంబం గుర్తుండాలని పేర్కొన్నారు. వాహన కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణం కోరుకోవాలని అందుకు అనుగుణంగా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సి.మల్లిఖార్జున రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శశి కుమార్, రవాణా శాఖాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చురుగ్గా సాగుతున్న జన్‌ధన్ ఖాతాల ప్రక్రియ



**వేపాడ జనవరి 20 ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి జన్ ధన్ ఖాతాలు రెండు వేలు పైగా నమోదు చేయడానికి కృషి చేస్తున్నామని నీలకంఠరాజపురం సీఎస్పీ నిర్వాహకుడు వేచలపు రామకృష్ణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వఆదేశాల మేరకు స్థానిక స్టేట్ బ్యాంక్ వారి సౌజన్యంతో వేపాడ మండలంలో గడప గడపకు ప్రధాన మంత్రి జన్‌ధన్ ఖాతాల నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. కాగా ఆదర్శపాఠశాల, కస్తూరిబా స్కూల్, వేపాడ, నీలకంఠరాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోను, బానాది, బల్లంకి, కుమ్మపల్లి, ఎన్.కె.ఆర్ పురం, భర్తవానిపాలెం తదితర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సుమారు 6వందల వరకు జన్‌ధన్ ఖాతాల నమోదు జరిగింది. ఈ ఖాతాలను 10ఏళ్ల నుంచి 18ఏళ్ల వయసు గల విద్యార్థులకు, 18ఏళ్ల వయసు పైబడిన వ్యక్తులందరికీ ఉచితంగా ఖాతాలు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆసక్తి గల ఖాతాదారులు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఆధార్ కార్డు జీరాక్స్ సిద్ధంగా ఉంటే వెంటనే జీరో బ్యాలెన్స్ ఖాతాలను ప్రారంభించనున్నట్లు సిఎస్పీ రామకృష్ణ తెలిపారు. వేపాడ ఎఫ్ఎసి మేనేజర్ మహేష్ నాయుడు, ఎస్‌బిఐ మేనేజర్ మురళికృష్ణ సహకారంతో జన్‌దన్‌ఖాతాల నమోదు జరుగుతోందని సిఎస్పీ తెలిపారు.

## టికెట్ నాదే.. గెలుపూ నాదే..



**బాడంగి, జనవరి 20 (ప్రభాత వార్త) :**

వచ్చే ఎన్నికల్లో టికెట్‌నాదే..గెలుపు నాదే అని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కల్యాణ మండపంలో వైసిపి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తానే ఎమ్మెల్యేగా పోటీచేస్తానని, సందేహాలు వద్దని అన్నారు. సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారధులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. గ్రామాల్లో సమస్యలు, ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీను, జెడ్‌పిటిసి పెద్దింటి రామారావు, ఎంపిపి బోగి గౌరి, తెంటు మధు సూదనరావు, జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## నవోదయ అప్లికేషన్లు ఆన్‌లైన్ పూర్తి చేయాలి

**గరివిడి, జనవరి 20 ప్రభాతవార్త :**

జనవరి మాసాంతరంలోగా నవోదయ పరీక్షకు సంబంధించి విద్యార్థులు అప్లికేషన్లు ఆన్‌లైన ప్రక్రియ పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి పి.రామారావు ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలన్నారు. ఉదయం 9 గంటలకు టీచర్ 9.30కి విద్యార్థి పాఠశాలలో ఉండాలన్నారు. బైజోస్ యాప్‌ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఏ నెల సిలబస్ ఆ నెల పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నభోజన మెనూ పాటించాలని, మెనూ ప్రదరిశంచాలని ఆయన స్పష్టీకరించారు. విద్యార్థుల పఠనాశక్తి పెంపొందించి, అభ్యాసనా ఫలితాలు సాధన దిశగా పురోగమించాలని టీచర్లకు సూచించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించాలని అన్నారు. ఆ దిశగా బోధన చేయాలన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

### – మాజీ మంత్రి పతివాడ



**నెల్లిమర్ల, జనవరి 20 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్నదని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారా యణస్వామి నాయుడు విమర్శించారు. మండలంలోని పారసాం, పెదబూరాడపేట, చిన్న బూరాడపేట గ్రామాల్లో శుక్రవారం టిడిపి మండల కమిటి అధ్యకుడు కడగల ఆనంద్ కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ. మన రాష్ట్రానికి' కార్య "క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పతివాడ పార్టీ నాయకులు ఇంటింటి కి వెళ్లి వైసిపి పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా పతివాడ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల వస్తువులతో పాటు విద్యుత్, ఆర్టీసి తదితర ధరలు పెరి గిపోయాయని అన్నారు. పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల వారు కొనుగోలు చేయలేని స్థాయిలో నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఉన్నాయన్నారు. ధరలు నియంత్రించడంలో సీఎం జగన్మోహనరెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్లతో పాటు పార్టీ జిల్లా అదికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ, పారసాం సర్పంచ్ గొలజాన నారాయణరావు, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, బెల్లాన రాజానాయుడు. కోటపాటి తిరుపతిరావు, గురాన అస్తరినాయుడు. మొయిద చిన్నంనాయుడు, లోగిశ్ల శ్రీను, మక్కువ రాజారావు, కోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాపై పత్రికలు బురదజల్లితే ప్రజలు నమ్మరు!



**గజపతినగరం, జనవరి 20 ప్రభాతవార్త :**

రెండు ప్రదాన పత్రికలు, ఒక చానల్ వైకాపా ప్రభుత్వంపై బురదజల్లే విషపు ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి చెందిన చంద్రబాబును గద్దెనెక్కించడానికి వాళ్లు నానా హైరానా పడుతున్నారన్నారని అది సాధ్యం కాదని అన్నారు. బి.సిలను ఎంత రెచ్చగొట్టినా వారంతా వైకాపాకే మద్దతు ఇస్తారని ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలు వైకాపా సానుభూతి పరులన్నారు. అందువల్ల దత్తపుత్రుడుని ఆశ్రయించారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఆ రెండు పత్రికలు వలంటీర్ వ్యవస్థపై విషం చిమ్మడం కాదని ప్రజల్లోకెళ్ళి నిజానిజాలు తెలుసుకోవాలని సవాల్ చేశారు. వలంటీర్ల వల్ల ప్రభుత్వానికి మంచి జరుగుతోందని అందవల్ల తెలుగుదేశం పార్టీకి వణుకుపుడుతుందన్నారు. సమావేశంలో జడీపటీసీ గార తవుడు, బెల్లాన త్రినాథ, కరణం ఆదినారాయణ, ముత్యాలనాయుడు, పల్లి సంజీవి, బూడి వెకంటరావు, మండల సురేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశం



**గరుగుబిల్లి, జనవరి 20 ప్రభాతవార్త :**

పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. గామాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కల నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించడమైంది. పశు వైద్యుల, సహయకులు సహయంతో వీధి కుక్కలకు వాక్సినేషన్ స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపట్టాలని కోరడమైంది. ఈ నెలాఖరులోపు వందశాతం పన్నులు వసూలు చేయాలని గ్రామాభివృద్ధి ప్రణాళికలు (జిపిఒపి) ఇ గ్రామస్వరాజ్ పోర్టల్‌లో ఆప్‌లోడ్ చేయాలని గ్రామాలలో మౌలిక వసతులకు సంబంధించిన మిషన్ అంత్యోదయ సర్వే పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించమైంది. సంక్రాంతి తరువాత గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్ర మాలు విస్తృతంగా చేపట్టాలని, శంబర జాతరకు పది మంది క్లాప్ మిత్రలు పంపించాలని ముఖ ఆధారిత హాజరు నమోదు చేయాలని ఆదేశించారు.

## రహదారి భద్రతపై ర్యాలీలు.. సదస్సులు



**విజయనగరం క్రైం జనవరి 20 ప్రభాత వార్త :**

రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలీసు శాఖ జిల్లా వ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించింది. అన్ని సర్కిల్స్ పరిధిలో రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులతో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించారు. అతివేగంగా వద్దని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, సీటు బెల్టు, హెల్మెట్ ధరించాలని విహనదారులను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో అధికారులు వివిధ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించారు. అదే విధంగా ఆటో, లారీ, డ్రైవర్లకు స్థానిక వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రమాదాల నియంత్రణకు భద్రత నియమాలు పాటించాలని కోరారు.

## పాఠశాలల్లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి తనిఖీలు



**బొబ్బిలి (ప్రభాత వార్త) :**

విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, రామభద్రపురం మండలాల్లో పలు పాఠశాలలను శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పరిశీలించారు. ఎస్ఎ 1 పరీక్షా పేపర్లు వాల్యూయేషన్ చేయలేదని ఒక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని ఆదేశించగా, పర్యవేక్షణ సరిగా లేదంటూ ఆర్‌జెడి, పాఠశాల హెచ్‌ఎం, నాడు-నేడు పనులు పర్యవేక్షిస్తున్న ఎఇ, డిఇ, ఇఇలకు ఛార్జీ మెమోలు జారీ చేస్తామని తెలిపారు. బొబ్బిలి పట్టణంలోని నరేంద్రదేవ్ మున్సిపల్ పాఠశాలను తొలుత తనిఖీ చేశారు. 4,5 తరగతులను ఒకే గదిలో నిర్వహిసూంత ఒక తరగతి విద్యార్థులకు బెంచీలు ఉండగా మరో తరగతి విద్యార్థులు నేలపై కూర్చున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రవీణ్ ప్రకాష్ ఎందుకు నేలపై కూర్చోబెట్టారని ఉపాధ్యాయులను ప్రశ్నించగా నాడునేడులో పూర్తి స్థాయిలో బెంచీలు రాలేదని వారు చెప్పారు అదే తరగతి గదిలో విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్‌ను ఎస్ఎ1 పరీక్షలలో విద్యార్థులకు మార్కులు ఎలా వచ్చాయని ప్రశ్నించగా పరీక్ష పేపర్లు వ్యాల్యూషన్ చేయలేదని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెలా జీతాలు తీసుకుంటున్నా, సక్రమంగా పని చేయకపోతే ఎలా అని అసహనం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలను సక్రమంగా పర్యవేక్షణ చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్‌జెడి జ్యోతికుమారికి ఛార్జి మెమో జారీ చేస్తామని చెప్పారు. అనంతరం పిరిడి జెడ్‌పి ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆయన విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు, వర్క్ బుక్‌లు పరిశీలించారు జనవరి నెలకు ఒకటవ వర్క్ బుక్ పూర్తి కావాల్సి ఉన్నా సగం కూడా పూర్తి చెయ్యక పోవడంతో ప్రధానోపాధ్యాయినిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకు ఛార్జి మెమో ఇవ్వాలని ఆర్‌జెడిని ఆదేశించారు. పాఠశాలలో 40 రోజులుగా ఆర్ఒ ప్లాంట్ పనిచేయకపోవడంతో ఎఇ, డిఇ, ఇఇలకు జిల్లాలో ఇలాంటి ప్లాంట్‌లు ఉన్నాయని అడిగారు. వారు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో వారి ముగ్గురికి ఛార్జీ మెమోలు జారీ చేస్తామని తెలిపారు. మీలాంటి వాళ్ళను తీసేస్తే చాలా పోస్టులు ఖాళీలు అవుతాయని హెచ్చరించారు. అనంతరం రామభద్రపురం జెడ్‌పి హైస్కూలును తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తెన్నులు పరిశీలించి స్వయంగా విద్యార్థులకు భోజనాలు వడ్డించి, ఆయన కూడా రుచి చూశారు. మిడ్‌డే మీల్స్ వివరాలను ఎంఇఒను అడిగి వారు చెప్పిన లెక్కలు తన వద్ద నున్న రికార్డులతో సరిచూసి తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఇఒ, డిప్యూటీ డిఇఒ, ఆర్‌జెడి కూడా తడబడి సక్రమ గణాంకాలు చెప్ప లేకపోవడంతో ఒకింత అసహనానికి గురయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యే ప్రభుత్వ లక్ష్యంగా అనేక సంస్కరణలు ప్రభుత్వం తీసుకు వస్తుందని, అందుకోసం రూ.40వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఆయన వెంట ఆర్‌జెడి జ్యోతి కుమారి, డిఇఒ లింగేశ్వర రెడ్డి, డిప్యూటీ డిఇఒ తిరుపతి నాయుడు, తదితరులు ఉన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 21 జనవరి 2023

## స్కోచ్ అవార్డుల ఎంపికలో నగరపాలక సంస్థ

### – రజత పతకం కైవసం






**విజయనగరం కార్పొరేషన్, జనవరి 20 ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా నిర్వహించిన స్కోచ్ అవార్డుల ఎంపికలో విజయనగరం నగరపాలక సంస్థ రజత పతకాన్ని సొంతం చేసుకుంది. వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే అందించే విధానంలో శతశాతం నిర్వహణతో పాటు, పాదర్శకంగా అందించే విధానానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. ఈ మేరకు స్కోచ్ అవార్డు కమిటీ శుక్రవారం సాయంత్రం నగరపాలక సంస్థకు లభించిన రజత పతకాల వివరాలను వెల్లడించింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వ సేవలు సకాలంలో సత్వరమే అందుతున్నాయని చెప్పారు. జాతీయస్థాయిలో విజయనగరం నగరపాలక సంస్థకు స్కోచ్ అవార్డుల ఎంపికలో రజత పతకం రావడం సంతోషంగా ఉందన్నారు. నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల సహకారంతో ఈ అవార్డు లభించిందన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీరాములునాయుడును నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీప్లానర్ అమ్మాజీరావు, టౌన్ సర్వేయర్ రెడ్డి సింహచలం, జూనియర్ అకౌంట్స్ అధికారి ఆర్.శివరామకిరణ్, సీనియర్ అకౌంటెంట్ నర్సింగరాజు, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్.వి.ఎం గాంధీ, సిసి టు కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

## శంబర జాతర ఏర్పాట్లను పరిశీలించిన జేసీ



**మక్కువ, జనవరి 20 ప్రభాతవార్త :**

శంబర జాతర సందర్భంగా ఏర్పాట్లను జేసి ఓ ఆనంద్ పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులు కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శంబరలో క్యూలైన్లను, రహదారులను, శానిటేషన్ ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హేమలత పందుల శాలలను వెంటనే తొలగించాల్సిందిగా పంచాయతీ అధికారులను ఆదేశించారు. డిఎస్పి సుభాష్ బందోబస్తు ఏర్పాట్ల గురించి క్యూలైన్ల గురించి, పార్కింగ్ స్థలాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఈవో రాధాకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు,సబ్ ఇన్‌స్పెక్టర్ పైడిరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పైపులైన్లకు మరమ్మతు

### – వార్తకు స్పందన



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 20 ప్రభాతవార్త :**

నగరంలోని ప్రధానపైపులైన్ల మరమ్మతు పనులను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం చేపట్టారు. 'పైపులైన్ల లీకు-వృధాపోతున్న మంచినీరు' అనే శీర్షికతో శుక్రవారం వార్తలో వచ్చిన వార్తపై ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. ఈ మేరకు యుద్ధప్రాతిపదికన ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్, ఆర్టీసీకాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో పైపులైన్ల మరమ్మతులు చేపట్టారు. గత కొంతకాలంగా పైపులైన్ల లీకుల వల్ల మంచినీరు వృధాగా పోతోంది. పైపులైన్ల లీకులను అరికట్టడంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో పైపులైన్ల లీకులపై వార్తలో వార్త ప్రచురితమైన సంగతి పాఠకుల విదితమే. పైపులైన్ల లీకులపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆరా తీసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 20 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై తగిన అవగాహన కలిగి ఉండాలని రోడ్ సేఫ్టీ ఎన్‌జిఓ విజయనగరం జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు మజ్జి అప్పారావు అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో డ్రైవర్లు,కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతా అవగాహన కల్పించారు. తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే తగిన అవగాహన అవశ్యం అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ సభ్యులు దేవరశెట్టి శ్రీరాంమూర్తి, జి.రాంబాబు, ఎస్.నారాయణరావు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ఏనుగుల స్వైర విహారం



**జియ్యమ్మవలస (ప్రభాత వార్త) :**

మండలంలోని పరజపాడు సచివాలయం తలుపులను ఏనుగులు ధ్వంసం చేశాయి. గురువారం రాత్రి ఏనుగులు ప్రధాన రహదారి గుండా వచ్చి రహదారి పక్కనే ఉన్న సచివాలయం తలుపులను రాత్రి సమయంలో ధ్వంసం చేసి వెళ్లిపోయాయి. ఏనుగులు సచివాలయం లోపలికి వెళ్లలేకపోవడంతో ఎటువంటి నష్టం వాటిల్లలేదని, లేకుంటే వేలాది రూపాయల విలువ చేసే కంప్యూటర్లు పాడయ్యేవని సచివాలయ పంచాయతీ కార్యదర్శి ఆర్.రాజగోపాల్ తెలిపారు. ఏనుగులు ఇలా స్వైరవిహారం చేస్తుండడంతో గ్రామాల్లోకి ఏరాత్రి సమయంలోనైనా ప్రవేశించి ఇళ్లను కూడా ధ్వంసం చేస్తాయేమోనన్న ఆందోళన ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా జనవరిలో ఎక్కడో ఒకచోట, ఎవరో ఒకరు ఏనుగుల బారినపడి చనిపోతున్నారని, కావున వీటి నుంచి రక్షించాలంటూ ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఏనుగుల సంచారం వల్ల భయంతో పొలం పనులకు వెళ్లలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ సమయంలో ఎటు నుంచి వస్తాయో తెలియడం లేదని, వ్యవసాయ పనుల సమయంలో మళ్లీ ఏనుగులు ఈ ప్రాంతానికి రావడం వల్ల పనులను చేపట్టలేకపోతున్నామని రైతాంగం విలవిలలాడుతున్నారు. ఏనుగుల భారిన పడకుండా ప్రభుత్వం, అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## మండల సచివాలయాల కన్వీనర్‌గా సన్యాసినాయుడు



**నెల్లిమర్ల, జనవరి 20 ప్రభాతవార్త :** నెల్లిమర్ల మండలంలోని సచివాలయాల పార్టీ కన్వీనర్‌గా జడ్పీటీసీ గదల సన్యాసినాయుడును పార్టీ అదిష్టానం నియమించింది. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు శుక్రవారం కొండవెలగాల గ్రామానికి చేరుకుని సన్యాసినాయుడు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపేట, పిఎసిఎస్ చైర్మన్ కోట్ల వైడినాయుడు, బూరడపే ఎంపిటిసి సంగంరెడ్డి జగన్నాథం, పార్టీ నాయకులు కర్రోతు వెంకటరమణ, వి.అప్పలనాయుడు, బెల్లాన రామారావు, ఎడ్ల గోవిందరావు, తరాడ శంకరరావు, సంగంరెడ్డి సాంబ, కోట్ల కృష్ణ మొయిద ఆదినారాయణ, నేతేటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ పార్టీ అదిష్టానం అపపగించిన బాద్యతను శతశాతం విజయవంతమయ్యేలా కృషి చేస్తానని అనానరు. సచివాలయ సేవల్లో మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు



**విజయనగరం క్రైం, జనవరి 20 ప్రభాతవార్త :** రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లుకు శుక్రవారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ ఆసుపత్రుల నుంచి వైద్య నిపుణులు డ్రైవర్లకు వైద్య పరీక్షలు చేశారు. రక్త నమూనాలు సేకరించి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కంటి వైద్య నిపుణులు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి పలు జాగ్రత్తలు సూచించారు. ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి షుగర్, బీపీ, నేత్ర సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. 96 మంది వాహన డ్రైవర్లు, రవాణా శాఖ అధికారులు సిబ్బంది పాల్గొని వైద్య సేవలను పొందారు. డ్రైవర్లలో ఎనిమిది మందికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు.వైద్య శిబిరాన్ని ఉప కమిషనర్ సుందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య పరీక్షలు బయటచేస్తే అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుందని, ఇది సాధారణ ప్రజలకు భారంగా ఉంటుందనే ఉద్దేశంతో అన్ని రకాల వైద్య సేవలు, పరీక్షలను ఉచితంగా అందించడం జరిగిందన్నారు.ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వైద్యుల సలహాల మేరకు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు చేయించాలని సూచించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటే ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీవో ఆదినారాయణ, మోటార్ వెహికల్ ఇనస్పెక్టరలు, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇనస్పెక్టర్లు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు వందన



**నెల్లిమర్ల, జనవరి 20 ప్రభాతవార్త :** హిమాచల్ ప్రదేశ్లోని ధర్మశాల పట్ట ణంలో మార్చి 3 నుంచి 12వ తేదీ వరకు జరుగునున్న జాతీయస్థాయి వైద్య కళాశాలల పవర్‌అఫ్టింగ్ పోటీలకు నెల్లి మర్ల మిమ్స్ వైద్య కళాశాల ఫిజియో థెరపీ విద్యార్థిని రావాడ వందన ఎంపి కైంది. విజయవాడలో ఇటీవల జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మిమ్స్ పిజియోథెరపీ కళాశాల నుంచి పాల్గొన్న వందన మంచి ప్రతిభ కనబరచడంతో ఆమెను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వందన మిమ్స్ ఫిజియో థెరపీ కళాశాలలో ప్రధమ సంవత్సరం చదువుతున్నది. వందనకు డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులు స్పాన్సర్షిప్ అందజేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వందనను మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణరాజు మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ బి.హెచ్ఐకె ప్రవీణ్ వర్మ, లైవ్ ట్రస్టీ డాక్టర్ బిహెచ్ రామకృష్ణరాజు డీన్ సిహెచ్ లక్ష్మీకుమార్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి.వేణుగోపాలరావు, మెడి కల్ డైరెక్టర్ డాక్టర్ సి.రఘురామ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, పిజియోదెరపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికు మారో. హోమియోపతిక్ కళాశాల ప్రిన్సిపాల్ డివిఎస్ శ్రీధర్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ షమీ పీర్ బేగం, ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటరావు అభినందించారు.

## ఎస్.సి, ఎస్.టి శాశ్వత చట్టం ఏర్పాటు చేయాలి

### – సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితి పెంచాలి – జనసేన నాయకులు ఆదాడ మోహనరావు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఎస్.సి, ఎస్.టి. శాశ్వత చట్టం ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితిని పెంచాలని, జనసేన పార్టీ నాయకులు, రాష్ట్ర దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఆదాడ మోహన రావు శుక్రవారం ఉదయం డిఆర్ఓ గణపతిరావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనుల సమాగ్రాభివృద్దే లక్ష్యంగా 2012వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మూడు రోజులపాటు ప్రత్యేకంగా చర్చించి ఏకగ్రీవంగా రూపొందించిన ఎస్సి, ఎస్టీ, సబ్ ప్లాన్ ప్రణాళిక కేటాయింపు, ఆర్థిక వనరుల వినియోగం చట్టం 2013 పేరున పది సంత్సరాలపాటు నాటి రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో రూపొందించారు. దళితులకు, గిరిజనులకు ప్రత్యేక స్మశాన వాటిక స్థలం కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితి ఈ నెల 23వ తేదీన ముగియడంతో కాల పరిమితి పెంచాలని వినతిపత్రం అందజేశారు. సబ్ ప్లాన్ చట్టానికి బలపరచాల్సిన అంశాలను కూడా వినతిపత్రం జతచేసామని, దళితుల, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు ఆర్.ఈశ్వరరావు, వై.భాస్కరరావు, కె.వరలక్ష్మి, టి.కళ, అర్.నాగమణి పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ



**సంతకవిటి, జనవరి 20 ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారం జి.ఎన్.పురం పంచాయతీని ఎంపీడీవో రఘురాచార్యులు జిఎన్ఆర్ ఆధార్ సెంటర్ని విజిట్ చేయడం జరిగింది. అందరూ విధుల్లో ఉన్నారో లేదో పరిశీలించారు. జీవన్ పురంలో సిమెంట్ రోడ్లు ఏవిధంగా చేస్తారో పరిశీలించడం జరిగింది. వాల్తేరు గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. బాలింతలకు గర్భిణీలకు ఆహారం ఏవిధంగా ఇస్తున్నారు చూడడం జరిగింది. భోజనం ఎలా ఉందో తిని చూడడం జరిగింది. ఎందులో కూడా నాణ్యత లేకుండా ఉండకూడదని చెప్పారు.

## ఎస్ఐ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఆరోగ్య తనిఖీలు



**సంతకవిటి, జనవరి 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డు భద్రత వారోత్సవాలు సంతకవిటి ఎస్ఐ జనార్దన్‌రావు ఆధ్వర్యంలో పాఠశాల గ్రౌండ్ బస్సు డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య సమస్యలు తెలుసుకుని బిపి, షుగర్, హిమోగ్లోబిన్ డాక్టర్‌తో పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంగా ఉన్నారో లేదో తెలుసుకోవడం జరిగింది. అలాగే భద్రతా నియమాలు గురించి డ్రైవర్లకు చెప్పడం జరిగింది ట్రాఫిక్ రూల్స్‌ను సక్రంగా పాటించాలని చెప్పడం జరిగింది. అలాగే జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో పాఠశాల, కాలేజీ పిల్లలతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైస్ చైర్మన్ ఎస్.జగన్మోహన్ రావు, ఎస్సై జనార్దన్‌రావు, పిహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెటర్నరీ పోలీక్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం





**విజయనగరం కార్పొరేషన్, జనవరి 20 ప్రభాతవార్త :** నగరంలోని వెటర్నరీ పోలీ క్లినిక్ ఆధ్వర్యంలో గోశాలలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డాక్టర్ వై.వి.రమణ మాట్లాడుతూ పాడిపరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ముఖ్యంగా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రైతుభరోసా కేంద్రాల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామస్థాయిలో వ్యవసాయంతో పాటు పశుసంపదను కూడా రైతులు వృద్ధి చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 1962 మొబైల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెటర్నరీ పోలీక్లినిక్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వి.వి.భాస్కరరాజు మాట్లాడుతూ నగరంలోని పశువులకు అవసరమైన పశువైద్యసేవలను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ పోలీక్లినిక్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.రమణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మోహనరావు, గోశాల అధ్యక్షుడు హిమ్మాత్‌లాల్ పాల్గొన్నారు. సుమారు వంద పశువులకు చికిత్సలు అందించారు. అనంతరం కస్పాహైస్కూల్‌లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగుగంటల వరకు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జంతువులపట్ల విద్యార్థులు దయ, కరుణ చూపించాలని వెటర్నరీ పోలీక్లినిక్ డిప్యూటీ డైరెక్టర్ భాస్కరరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ టి.ధర్మారావు సూచించారు. ముఖ్యంగా జూనోటిక్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ టి.మోహనరావు, కస్పాహైస్కూల్ హెచ్.ఎం శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

**విజయనగరం కలెక్టరేట్, జనవరి 20 ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని గంట్యాడ సెక్టర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంగన్వాడీ కార్యకర్తలకు తెలిపారు. శుక్రవారం స్థానిక 30వ వార్డు పరిధిలోని ధర్మపురి 3వ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చిన్నారుల్లో పౌష్టికాహార లోపం ఉండకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం వార్డులోని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తోందని అందులో భాగంగా పౌష్టికాహార వారోత్సవాలు, మిల్లెట్స్ మహోత్సవ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ తగిన అవగాహన కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా పిల్లలకు,బాలింతలకు అందజేయాలన్నారు. వార్డు పరిధిలో ఉన్న మొత్తం 5కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు,సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలనుకోవద్దు



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలన్న దురుద్దేశం తగదని ప్రతిపక్ష పార్టీకీ, ఆ పార్టీకి వత్తాసు పలికే ఓ దినపత్రిక యాజమాన్యానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి హితవు పలికారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఓ దినపత్రికలో వాలంటీర్ వ్యవస్థ పైన, వాలంటీర్లు చేస్తున్న సేవలపైన తప్పుడు కథనాలను ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చేయడాన్ని తప్పుపట్టారు. ఆ పత్రిక టిడిపి పత్రికని అందరికీ తెలుసని, దానిని చంద్రనాడుగా మార్చుకోవాలన్నారు. వాస్తవాలు రాస్తే ప్రజలు నమ్ముతారని లేదంటే అటువంటి దినపత్రికలపై విశ్వసనీయత కోల్పోతారన్నారు. తొలినాళ్ళలో ఎన్టీఆర్‌ని పొగుడుతూ రాసిన యాజమాన్యం ఆ తర్వాత ఆయన పైనే వ్యతిరేక వార్తలు రాస్తూ స్వలాభాలకి తలొగ్గారన్నారు. కేవలం 5000 రూపాయలు గౌరవ వేతనాన్ని తీసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను నేరుగా ప్రజలకు వాలంటీర్ వ్యవస్థ అందిస్తోందన్నారు. లబ్ధిదారుల గుర్తింపు ప్రధాన లక్ష్యమని, వాలంటీర్లకు పథకాలు మంజూరు చేసే అర్హత లేదన్న విషయం గుర్తించాలన్నారు. ఇతర రాష్ట్రాలలో సచివాలయ వ్యవస్థను తీసుకురావాలని ఆయా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ అద్భుతంగా సేవలు అందించడాన్ని కంటగింపుగా చేసుకొని అక్కసును వెళ్ళగక్కుతున్నారన్నారు. చెడును చిత్రీకరించే పనిని మానుకోవాలని సలహా ఇచ్చారు. ఆనాడు జన్మభూమి కమిటీల్లో జరిగిన అన్యాయాన్ని ప్రచురించలేకపోయారన్నారు. 600 హామీలను ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయకపోవడం వల్లే తెలుగుదేశం పార్టీని ఇంటికి పంపారని గుర్తు చేసారు. ఈ దినపత్రిక తెలుగుదేశం గజెట్ పేపర్‌గా మారిందని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో సచివాలయ వ్యవస్థ ద్వారా కిందిస్థాయికి చేరువవుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముమ్మరం చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నగర అధ్యక్షులు ఆసపు వేణు, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, మండల పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, విజయనగరం జడ్పిటిసి కేల్ల శ్రీనివాసరావు, జనవరి పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లత్రినాథ్, మండల పార్టీ ఇన్‌ఛార్జి మజ్జి అప్పారావు, జోనల్ ఇన్‌ఛార్జీలు ఎస్వీవీ రాజేష్, ఈశ్వర్ కౌశిక్, బంగారు నాయుడు, ముద్దాడ మధు, రెడ్డి గురుమూర్తి, గుజల నారాయణరావు, బోడసింగి ఈశ్వరరావు, అల్లు చాణిక్య, యవర్ణ కుమారస్వామి, కాళ్ల సూరిబాబు, తమ్ము పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి ఆత్మార్పణ రోజు ప్రత్యేక పూజలు

**గరివిడి, జనవరి 20 ప్రభాతవార్త :** ఈ నెల 23న వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినం సందర్భంగా వాసవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు గరివిడి ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు ఎస్.వెంకటరాజు, వి.వి.ఎస్.ఎన్.గుప్తా తెలిపారు. 23న నగర సంకీర్తన, సుప్రభాతసేవ, చండీ సప్తశతిహోమం, మహిళల కుంకమ పూజ, తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు వెంకటరాజు, గుప్తా పేర్కొన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి ప్రాప్తులవ్వాలని వారు కోరారు.

## తక్షణ సహాయం కింద రూ.10వేలు అందజేత



**రేగిడి, జనవరి 20 ప్రభాతవార్త :** మండలం పెద్ద సిర్లాం పంచాయతీ సచివాలయ పరిధిలో గల సంచాన అప్పలనారాయణమ్మకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు గ్రామ సర్పంచ్ లెంక రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన సంచాన విష్ణుమూర్తి భార్య అప్పలనారాయణమ్మకు తక్షణ సహాయం కింద 10వేలు రూపాయలు అందజేయడం జరిగిందని తెలిపారు. అప్పలనారాయణమ్మ మాట్లాడుతూ తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు అందజేసిన అధికారులకు ప్రజాప్రతినిధులకు, గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వావిలపల్లి జగన్మోహన్, అచ్చంనాయుడు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పాడి సుధీర్‌కుమార్, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొండపల్లికి శుభాకాంక్షలు



**నెల్లిమర్ల, జనవరి 20 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ కొండపల్లి అప్పల నాయుడుకు ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు నెల్లిమర్ల మండల టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్‌తో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అదికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, గురాన అసిరినాయుడు, కోటపాటి తిరుపతిరావు, బొంతు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వినియోగం పెరగాలి

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం (ప్రభాత వార్త) :** మన ఆరోగ్యం కోసం ఆహారంలో చిరుధాన్యాల వినియోగాన్నిపెంచాలని, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి కోరారు. చిరుధాన్యాల వినియోగాన్ని పెంచి, తద్వారా పోషకాహార లోప రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఈ నెల 21, 22 తేదీల్లో జరగనున్న చిరుధాన్యాల మహోత్సవంలో భాగంగా, ప్రజల్లో చిరుధాన్యాల వినియోగం పట్ల అవగాహన పెంచేందుకు, ఎపిఎఫ్‌పిఎస్ ఆధ్వర్యంలో, పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ఆనందగజపతి ఆడిటోరియం వరకు 2 కిలోమీటర్ల రన్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ రన్‌ను కాంప్లెక్స్ వద్ద కోలగట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి మాట్లాడుతూ చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాల వినియోగం, దాని ద్వారా కలిగే ప్రయోజనాలు, పిల్లలలో రక్తహీనత తగ్గించడమే లక్ష్యంగా మిల్లెట్స్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. గత కొన్నేళ్లుగా చిరుధాన్యాల వాడకం తగ్గిందని, దీనివల్ల అనారోగ్యం భారిన పడుతున్నవారి సంఖ్య పెరిగిందని అభిప్రాయపడ్డారు. చిరుధాన్యాల వాడకాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జగనన్న గోరుముద్ద, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ తదితర కార్యక్రమాల ద్వారా ప్రబుత్వం ఒకవైపు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు మంచి పోషకాహారాన్ని అందించడమే కాకుండా, మరోవైపు చిరుధాన్యాల ఆవశ్యకతను రైతులకు తెలియజేయాలన్న లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. చిరుధాన్యాలు, వాటి ద్వారా చేకూరే ప్రయోజనాలతో పాటు సాగుకు అనువైన భూములు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు కలిగే లాభాలు వంటి అంశాలపట్ల రైతులకు, ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్కారు కృత నిశ్చయంతో ఉందని ఆయన కోలగట్ల స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల్లో చిరుధాన్యాల వాడకాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మహోత్సవాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలంటే, చిరుధాన్యాలను తప్పనిసరిగా ఉపయోగించాలని కోరారు. చిరుధాన్యాలను ఆధునిక పద్దతుల్లో సాగుచేయడం, వాటిద్వారా కలిగే లాభాలు, సాగుచేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన వంగడాలను అందజేయడం తదితర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే చిరుధాన్యాల ద్వారా కలిగే ప్రయోజనాలు, వాడే విధానం, లభించే పోషకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సి ఉందని ఛైర్‌పర్సన్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, జిల్లా వ్యవసాయాధికారి త్రినాధస్వామి, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, మెప్మా పిడి సుధాకరరావు, సెట్విజ్ సిఈఓ రామ్‌గోపాల్, ఎపిఎఫ్‌పిఎస్ పిడి సుభాష్, వివిధ శాఖల అధికారులు, డిఆర్‌డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతిని ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన

### – శనివారం కల్లా శకటాల డిజైన్లు సమర్పించాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన వుండాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు చెప్పారు. శకటాలను ప్రదర్శించే ప్రభుత్వ శాఖలన్నీ తమ శకటాల డిజైన్లను శనివారం సాయంత్రం కల్లా సమర్పించాలని సూచించారు. గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై డి.ఆర్.ఓ. శుక్రవారం తన ఛాంబరులో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఆయా శకటాల్లో ఏయే అంశాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నదీ తెలియజేయాలన్నారు. కనులవిందుగా వుండేలా శకటాలను ఆకర్షణీయంగా, పూర్తి సమాచారంతో రూపొందించాలని, ఈ అంశంలో అధికారులు వ్యక్తిగతంగా శ్రద్ధ వహించాలన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా వివిధ ఉత్పత్తుల విక్రయం కోసం కౌంటర్లు ఏర్పాటుచేసే ప్రభుత్వ శాఖలు ఇప్పటి నుంచే తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**తహశీల్దార్లతో రెవిన్యూ అంశాలపై సమీక్ష :**

జిల్లాలోని తహశీల్దార్లతో పలు రెవిన్యూ సంబంధ అంశాలపై డిఆర్ఓ శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వై.ఎస్.ఆర్.జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమంలో భూపట్టాల పంపిణీ, లబ్దిదారుల జాబితాల తయారీపై పలు సూచనలు చేశారు. శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితాలను మరోసారి సరిచూసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి మొదటి వారంలో విశాఖలో జరగనున్న ఉత్తరాంధ్ర జిల్లాల రెవిన్యూ అధికారుల ప్రాంతీయ సదస్సులో మన జిల్లా రెవిన్యూ అంశాల్లో అగ్రస్థానంలో నిలిచేలా అధికారులంతా కృషి చేయాలని డిఆర్ఓ ఆదేశించారు.

## 26న రైతుల ట్రాక్టర్ ర్యాలీ



**బొబ్బిలి, జనవరి 20 (ప్రభాత వార్త) :** ఢిల్లీ పోరాటం విరమించిన సమయంలో రైతు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా బొబ్బిలిలో నిర్వహించనున్న ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ కోరారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం అధ్యక్షతన అఖిలపక్షం సమావేశం జరిగింది. ఢిల్లీ పోరాటంలో అన్ని పంటలకూ స్వామినాథన్ కమిషన్ సూచన ప్రకారం మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేస్తామని హామీ ఇచ్చిన మోడీ దాన్ని అమలు చేయడం లేదన్నారు. హామీలను అమలు చేసి రైతులు, కౌలు రైతులు రుణాలను, విద్యుత్ బిల్లు రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు అమార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరుతూ 26న ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ర్యాలీని రైతులంతా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, అఖిలపక్షం రైతు సంఘం నాయకులు వి.లక్ష్మనాయుడు, టి.అప్పలనాయుడు, జి.సింహచలం, కర్రి అప్పలనాయుడు, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు ఎం.శ్రీనివాసరావు, పి.శంకరరావు, కె.అప్పన్న పాల్గొన్నారు.

## వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో విజిలెన్స్ తనిఖీలు



**విజయనగరం, జనవరి 20 (ప్రభాత వార్త) :** రాష్ట్ర వ్యాప్తంగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లపై విజిలెన్స్ శాఖ జరిపిన తనిఖిలలో భాగంగా శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ఎ.సురేష్ బాబు ఆదేశాల మేరకు గురువారం విజయనగరం జిల్లాలో దత్తిరాజేరు చీపురుపల్లిలో గల పలు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను విజిలెన్స్ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులుతో పాటు తనిఖీ చేయడమైంది. నిబంధనలు పాటించని కారణంగా సంభందిత యాజమాన్యంపై చర్యలకు సిఫార్సు చేయనున్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ డిఈ సత్యన్నారాయణ, ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఏజి సురేష్, ఏఈ గణేష్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కావ్యరెడ్డి పాల్గొన్నారు.

## లోకాయుక్త కేసుల్లో సకాలంలో స్పందించాలి

**విజయనగరం (ప్రభాత వార్త) :** లోకాయుక్త కేసుల్లో వచ్చిన నోటీసులపై సంబంధిత శాఖల అధికారులు సకాలంలో ఆయా కేసులు విచారణకు వచ్చే ముందుగానే సమాధానాలు ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో విచారణకు రానున్న కేసులకు సంబంధించి నోటీసులకు జవాబులు ఇచ్చే అంశంపై డిఆర్ఓ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను తెలుసుకొని అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శ్రీకాంత్, విభాగాధికారి నీలకంటరావు తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్‌లో 'ఐకాన్‌స్టార్'కు ఘనస్వాగతం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ పాన్‌ఇండియా మూవీ 'పుష్ప ది రూల్' లో నటిస్తున్నారు.. ఈచిత్రం షూట్ ఆల్‌రెడీ ప్రారంభమైంది.. తాజాగా మేకర్స్ బన్నీతో సహా వైజాగ్‌కు చేరుకున్నారు.. దీంతో వైజాగ్‌లో ఉన్న భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ అల్లు అర్జున్‌కు ఘనస్వాగతం పలికింది..బుధవారం రాత్రి వైజాగ్‌కు బన్నీచేరుకోగానే ఆయనకు ఘనస్వాగతం లభించింది.. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్‌అయ్యాయి.. ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్‌లు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.


## విశ్వక్‌సేన్ ' దాస్ కా ధమ్కీ'



డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం దాస్ కా ధమ్కీ.. అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. విశ్వక్ సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత కూడ. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఫస్ట్‌సింగిల్ అల్మోస్ట్ పడిపోయిందే పిల్ల...కు మంచి స్పందన వచ్చింది... దీంతో సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి.. ఈ వీడియో సాంగ్‌కు కూడ అద్భుతమైన స్పందన వచ్చింది. శుక్రవారం మేకర్స్ సింగిల్ మావాబ్రో.. లిరికల్ సాంగ్ వీడియోను విడుదల చేశారు.. ఇది రామ్ మిరియాల స్పెషల్ లైవ్లీ బీట్‌లతో పెప్పీ నంబర్‌ను స్కోర్ చేశారు. అతని వాయిస్ కూడ లవ్లీగా ఉంది.. నిజానికి రామ్ మిరియాల వాయిస్ మరో స్థాయికి తీసుకెళ్తుంది.. ట్యూన్ క్యాచీగా ఉంది.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. విశ్వక్‌సేన్ ఈసాంగ్‌లో లవ్లీగా కన్పించారు.. ఆయన డ్యాన్స్ చూడటానికి ట్రీట్‌గా ఉంది.. ఆది ఆల్బమ్ నుంచి మరొక బ్లాక్ బస్టర్ నవంబర్ అవుతుందని అంటున్నారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు.. ప్రసన్న కుమార్ బెజవాడ డైలాగులు అందిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# బాలకృష్ణకు 'ఆకృతి'-ఎల్వీప్రసాద్ పురస్కారం ప్రదానం

స్వశక్తితో అత్యున్నత స్థితికి వెళ్లాలంటే అకుంఠిత దీక్ష కావాలి నిరంతరం ప్రయత్నం జరగాలి..అలాంటి వారిలో శిఖర సమానులు ఎల్వీ ప్రసాద్ అని ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. తాజాగా బంజారా హిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆకృతి-ఎల్వీ ప్రసాద్ పురస్కార ప్రదానోత్సం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలకృష్ణ పురస్కారం స్వీకరించి భావోద్వేగంతో ప్రసంగించారు.. నాన్నగారితో ప్రసాద్‌గారికి అనుబంధం ఎంతో ప్రత్యేకమైందన్నారు.. ఆయనలోని ప్రతిభను మొదట గుర్తించింది ఎల్వీ ప్రసాద్‌గారే అన్నారు. అందుకే మనదేశంలో వేషం ఇచ్చి పల్లెటూరి పిల్లలో హీరోని చేశారన్నారు. అంతే కాక ఆయన వెనుదిరిగి చూసుకో లేదని, ప్రసాద్‌గారి కుటుంబంతో మా అనుబంధం ఎంతో ప్రత్యేకమైం దన్నారు. ఆ ప్రత్యేకతను రమేష్ ప్రసాద్‌గారితో మేం కొనసాగిస్తున్నామని అన్నారు.



ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి రమణ పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు.. ఎల్వీ ప్రసాద్ సంపాదించిన ప్రతి పైసా తిరిగి సినిమాకే ఖర్చుపెట్టారన్నారు. అందుకే ఈ రోజు ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రపంచంఽలన అత్యుత్తమ ఆసుపత్రిగా పేరు పొందిన ఆసుపత్రిగా నిలిచిందన్నారు.. రమేష్ ప్రసాద్‌గారు ఎల్వీ ప్రసాద్ పేరు నిలబెడితే.. ఎన్టీఆర్ పేరను బాలకృష్ణ నిలబెట్టారనాన్రు.. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తూ మూడు భాషల తెలుగు టాకీలో నటించిన ప్రసాద్‌గారు చిరస్మరణీయులన్నారు.. సినిమాల్లోనే కాకుండా అన్‌స్టాపబుల్ టివిషో ద్వారా ఎంతో ప్రజాదరణ బాలకృష్ణ సొంతం చేసుకున్నారనాన్రు. మురళీమోహన్, ఎన్టీఆర్, బాలకృష్ణతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సీల్‌వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు అధ్యక్షత వహించారు.. రమేష్ ప్రసాద్ తమ తండ్రితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.. ఆకృతి సుధాకర్ పర్యవేక్షించారు.

## నందమూరి కళ్యాణ్‌రామ్, మైత్రీ మూవీ కాంబినేషన్

వైవిధ్యమైన సినిమాలు పాత్రలతో తనకంటూ ప్రత్యేక క్రేజ్, ఇమేజ్‌ను సంపాదించుకున్న టాలీవుడ్ స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్.. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అమిగోస్.. శాండిల్‌వుడ్ బ్యూటీ అషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆమె తొలి తెలుగు సినిమా ఇది.. రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.. హై స్టైలిష్ యాక్షన్ మూవీగా రూపొందనుంది.. ఈ మూవీ నుంచి శుక్రవారం



యెక యెక.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటను గమనిస్తే ఇది ఒకేలా ఒకరికొకరు.. సంబంధంలేని ముగ్గురు వ్యక్తులు మంజునాథ్, సిద్ధార్థ్, మైకేల్ మధ్య ఉన్న అను బంధాన్ని తెలియజేస్తుంది.. ఈ మూడు పాత్రలను నందమూరి కళ్యాణ్‌రామ్ పోషించారు.. అలాంటి ముగ్గురు అమిగోస్ ఎంతో సంతోషంగా ఉన్నారు. బీచ్‌లో ఎలా ఆడి పాడారనే విషయాలను పాటలో ఎలివేట్ చేశారు. జిబ్రాన్ సంగీత దర్శకుడిగా పనిచేసిన ఈచిత్రంలోని ఈ పాటను రామజోగయ్యశాస్త్రి అద్భుతంగా రాశారు.. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఫిబ్రవరి 10న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా

### 'రైటర్ పద్మభూషణ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో యూనిట్

టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్‌పద్మభూషణ్'తో వస్తున్నారు. ఈచిత్రం ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్.. అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మాతలు కాగా జి. మనోహరన్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ కథాంశాన్ని వెల్లడించింది. విజయవాడకు చెందిన ఒక మధ్యతరగతి యువకుడు పద్మభూషణ్ గుర్తింపు పొందిన రచయిత కావాలని కలలు కంటాడు.. చివరకు అతను తన మొదటి పుస్తకాన్ని ప్రచురిస్తాడు. అది నిరాశపరుస్తుంది.. అందరూ అతన్ని కించపరిచినపుడు టీనా అతన్ని గొప్ప రచయితగా గుర్తిస్తుంది. కానీ కథలో ఒక ట్విస్ట్





ఉంది.. ఇది ప్రేమ కథకు ట్రబుల్స్ తెస్తుంది... కథాంశం, కథనం ఫ్రెష్‌గా అన్పిస్తోంది.. క్యారెక్టరైజేషన్స్ నుంచి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రజెంట్ చేయటం వరకు.. దర్శకుడు షణ్ముక ప్రశాంత్ అద్భుతంగా పనిచేశారు.. సుహాస్ తన హిలేరియస్ పాత్రతో కొత్తదనం తెచ్చారు.. రొమాంటిక్ ట్రాక్ కూడ ఆకట్టుకుంటోంది.. టీనా శిల్పరాజ్ తన చార్మ్‌తో ఆకట్టుకుంది.. ఈ సందర్భంగా నిర్మాత అనురాగ్ మాట్లాడారు. తాము కొత్తవారితో సినిమాలు చేయటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. సుహాస్ ఇపుడు హీరోగా మా ప్రొడక్షన్‌లో సినిమా చేయటం ఒక సర్కిల్ పూర్తయినట్టు అన్పించిందన్నారు.. సుహాస్ అనే నటుడ్ని మనం సెలబ్రేట్ చేసుకోవాలన్నారు.. మనం ఎంత సపోర్ట్‌చేస్తే అతను అన్ని మంచి సినిమాలు ఇస్తూనే ఉంటాడన్నారు.. తన నుంచి మరిన్ని సినిమాలు వస్తూనే ఉంటాయన్నారు. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు. అడివిశేష్ మాట్లాడుతూ, ఇది ఫ్యామిలీ వేడుకలా ఉందన్నారు. సుహాస్ టెర్రిఫిక్ యాక్టర్ అన్నారు ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హరీశ్ శంకర్, సుహాస్, హను రాఘవపూడి, శశికిరణ్ తిక్క, టీనా, దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్, నిర్మాత శరత్, నిర్మాతచంద్రు, రోహిణి తదితరులు మాట్లాడారు.




## శీతాకాలంలో హాట్ సమ్మర్!


బాలీవుడ్ బ్యూటీ వాణీకపూర్.. హిందీలో 'శుద్ధ్ దేశి రొమాన్స్' మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఉత్తరాదిన పలు సినిమాలు చేసి హాట్ భామగా పేరొందింది.. సౌత్‌లో నాచురల్ స్టార్ నానితో కలిసి 'ఆహా కల్యాణం' అనే చిత్రంలో నటించింది.. తమిళ, తెలుగులోకూడ ఈచిత్రం రిలీజైంది.. బాలీవుడ్‌లో బేఫికర్ మూవీలో రణబీర్‌కపూర్‌తో నటించింది.. ఆ తర్వాత హృతిక్ రోషన్‌తో కలిసి నటించిన వార్ సినిమా ఆమెకు కొంత వర్కవుట్ అయ్యింది.. ఇదిలా ఉండగా, తాజాగా సోషల్‌మీడియాలో అభిమానులకు మంచి ట్రీట్ ఇస్తోంది. ఎప్పటికపుడు తన హాట్ ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా షేర్ చేస్తోంది.. తాజాగా ఒక డిజైనర్‌గౌనులో మెరిసింది.. తన పొడవాటి కాళ్ల సోయగంను చూపిస్తూ, మరోవైపు వీపు అందాలతో ఫ్యాన్స్‌కు అందాల విందు వడ్డన చేసింది.. అంతేకాదు ఈ ఫొటోలకు ఒక క్యాప్షన్‌కూడ పెట్టింది.. ' ప్రస్తుతం ప్రపంచమంతా శీతాకాలంలో ఉంటే.. కొన్ని చోట్ల మాత్రం సమ్మర్ ఉంది' అని పోస్ట్‌చేసింది..ఇక ఆమె అభిమానులు ఊరికే ఉంటారా... మరింత రెచ్చిపోయి కామెంట్లు పెడుతున్నారు.

## 'ఆర్‌ఎక్స్ 100' దర్శకుడి చిత్రానికి 'కాంతార' సంగీత దర్శకుడు



ఆర్‌ఎక్స్ 100 సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన దర్శకుడు అజయ్ భూపతి తన సొంత బ్యానర్ ఏ క్రియేటివ్ వర్క్స్ మరియు ముద్ర మీడియా వర్క్స్ పై న్యూ జానర్ కథతో తన మూడవ చిత్రం చేయనున్నారు.. విక్రాంత్ రోనా, కాంతార వంటి చిత్రాలకు సెన్సేషనల్ ఆల్బమ్ అందిందిచన అజనీష్ లోకనాథ్ . ఒకవైపు డివైన్ ఆల్బమ్స్ ఇస్తూనే మాస్ పాటలతో ఉర్రూతలూగించారు.. ఎలాంటి కథలో అయినా తన నేపథ్య సంగీతం , పాటలతో మరోస్థాయికి తీసుకెళ్లే అజనీష్ లోకనాధ్ అజయ్ భూపతి మూడవ చిత్రానికి సంగీతం అందించనున్నారు.. సరికొత్త కథ కథనాలతో తెరకెక్కుతున్న ఈచిత్రం టైటిల్, ఇతర నటీనటుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని దర్శకుడు అజయ్ భూపతి అన్నారు.

## మనోజ్ మంచు 'వాట్ ది ఫిష్'



మీరు హార్ట్ పంపింగ్, యాక్షన్ ప్యాక్డ్, సైడ్, స్ప్లిటింట్లీ హిలేరియస్ రైడ్ కోసం సిద్ధంగా ఉన్నారా? సరే.. మీ సీట్లలో ఉండంది.. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు మీకు ఓ ప్రత్యేక 'వార్త' అందిస్తున్నారు.. ఆరేళ్ల విరామంలో ఉన్న మంచు మనోజ్ శుక్రవారం అధికారికంగా ప్రకటించిన కొత్త ప్రాజెక్టుతో గతంలో కంటే ఎక్కువ ఎనర్జీతో తిరిగి వస్తున్నారు.. వాట్ ది ఫిష్ అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వరుణ్ దర్శకత్వంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రపంచ స్థాయి వైబ్‌లను కల్గిస్తోంది.. పోస్టర్ చిత్రానికి సంబంధించిన ముఖ్య అంశాల అంతర్గత వివరాలను వెల్లడిస్తోంది.. ఈ ఆసక్తికరమైన పోస్టర్‌లో చాలా మంది తెలియని వ్యక్తులను ఎదుర్కొవటానికి మనోజ్ సిద్ధమైనట్టు తెలుస్తోంది.. గోగల్ మాస్క్‌తో ఉన్న అమ్మాయి క్యారికేచర్ చిత్రాన్ని చూపిస్తోంది.. బ్యాక్ ఫోజ్‌లో మనోజ్ ఫిట్‌గా కన్పిస్తున్నారు. మనోజ్ ఒకింత మేకోవర్ అయ్యారు. ఆయన కొత్త గెటప్‌నుచూడటానికి మరికొంత సమయం వెయిట్ చేయాల్సిందే.. దర్శకుడు వరుణ్ మాట్లాడుతూ, మనోజ్ మంచుగారితో సినిమాచేయటం ఒక గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. డార్క్ కామెడీ, హై ఆక్టేన్ థ్రిల్లింగ్ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఉంటుందనారను.. భారతీయ సాంస్కృతిక కంటెంట్‌ను అంతర్జాతీయంగా చూపించాలనే చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. ఈసినిమా అడ్వెంచర్ షూటింగ్ అందమైన టొరంటో నగరం, కెనడాలోని వివిధ ప్రాంతాల్లో 75 రోజులపాటు జరగనుందని అన్నారు. ప్రతిభావంతులైన తెలుగు నటీనటులు, ప్రపంచ ప్రఖ్యాత నటీనటులు, సిబ్బంది ఈచిత్రం కోసం పనిచేస్తున్నారని అన్నారు. త్వరలోనే వివరాలు తెలియజేస్తామన్నారు. వివిధ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## హాట్ బ్యూటీ మరో క్రేజీ ప్రాజెక్టు

హాట్ బ్యూటీ శ్రద్ధా కపూర్.. సాహోసినిమాతో తెలుగుప్రేక్షకులకు చేరువైంది.. బాలీవుడ్‌కు పూర్తిగా సమయం కేటాయిస్తూ తాజాగా 'తూ జూతీ మైన్ మక్కార్' మూవీలో నటించింది.. ఈచిత్రంలో రణబీర్‌కపూర్ హీరోగా నటిస్తున్నారు. ఈసినిమా ట్రైలర్‌ను ఈనెల 23న విడుదల



చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ మేరకు ఒక పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. ఈపోస్టర్‌లో శ్రద్ధాకపూర్ అందాల ఆరబోతకు అభిమానులు ఫిదా అవుతున్నారు.. అందరి అంచాలకు తగ్గట్టుగా ఈ మూవీ ఉంటుందని అంటున్నారు. కాగా రణబీర్, శ్రద్ధా జోడీకి బాలీవుడ్‌లో యమా క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. మార్చినెలలో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## కరకట్టలు నిర్మించాలి

గార, జనవరి 20 ప్రభాతవార్త



వంశధార నదీ పరివాహక ప్రాంతాలైన బూడవల్లి, పూసర్లపాడు, గార, వమరవల్లి, కళింగపట్నం వరకు సుమారు 13 కిలోమీటర్ల పరిధిలో వంశధార నది ఎక్కువగా వచ్చినప్పుడు ఈ ప్రాంతాలకు ముంపు వాటిల్లుతుంది. దీని వలన పంటలు మునిగి పాడై పోతున్నాయి. అందువలన ఈ నది ఒడ్డున కరకట్ట పనులు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు

## జగన్ పాలనలో అన్ని వర్గాలకు ప్రయోజనం

ఆమదాలవలస, జనవరి 20 ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందజేస్తున్నారని ఆంధ్రప్రదేశ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామంలో స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రజానీకంతో స్పీకర్ మమేకమయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామానికి చెందిన పలువురుతో మాట్లాడి వారి నుంచి సంక్షేమ పథకాలు అమలు తీరుతెన్నులు గురించి సమాచారం తెలుసుకున్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ప్రభుత్వం దేశానికే ఒక ఆదర్శమన్నారు. రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేసే రైతన్నలకు చేదోడుగా నిలుస్తున్నారనానన్రు. ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామ రూపురేఖలను మార్చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా బడి రూపురేఖలు మారాయన్నారు. పట్టణంలో దొరికే అనిన రకాల ప్రజా సేవలు ప్రతి గ్రామంలోని లభించేలా చర్యలు చేపట్టారని స్పీకర్ తమ్మినేని పేర్కొన్నారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదని, చదువుల కోసం తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదన్న సమున్నత లక్ష్యంతో జగనన్న విద్యాదీవెన, అమ్మఒడి, విద్యాకానుక వంటి పథకాలను ప్రవేశ పెట్టిందని స్పీకర్ తమ్మినేని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తమ్మినేని శ్రీరామ్మూర్తి, స్థానిక నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి మానుకొండ వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎన్ని రామచంద్రరావు, గురుగుబెల్లి నీలారావు, కుటికుప్పల సన్యాసిరావు, పొన్నాడ రాము, చిలకలపల్లి సురేష్, వసంత, చంద్రయ్య, టి.రామారావు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 'మునఫీ కీ పెరేడ్' ప్రత్యేక ఆఫర్లు

అరసవిల్లి, జనవరి 20 ప్రభాతవార్త

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ రిపబ్లిక్‌డే స్పెషల్ 'మునఫీ కీ పెరేడ్' ప్రారంభించామని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ బిజినెస్ హెడ కోటేశ్వర్ ఎల్‌ఎన్ తెలిపారు. ఆఫర్ వ్యవధిలో విస్తృతమైన ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్‌తో లాభాలు, పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఈవెంట్ జనవరి 19 నుంచి 26వ తేదీ వరకు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఫిజికల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని తెలిపారు. అధిక లాభాలు, మరింత పొదుపులను అందించడంపై దృష్టి సారించి ఈ జాతీయ మెగా ఈవెంట్ వివిధ ఆకర్షణీయమైన ఆఫర్లు డీల్‌లతో నిర్వహించనున్నామన్నారు. ఇందులో 74 రిపబ్లిక్ డీల్స్, బ్రాండ్ బిల్ బస్టర్స్ మరిన్నింటిని వాక్‌ఇన్ ఆన్‌లైన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు.

## మహిళను తాళ్లతో కట్టి గాయపర్చిన ఆకతాయిలు

పలాస, జనవరి 20 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సూదికొండ నుంచి నిత్యం వందలాది మంది జీడి కార్మికులు పారిశ్రామికవాడలోని కర్మాగారాల్లో పనులకు వెళ్తుంటారు. ఈ క్రమంలో బాధిత యువతి కథనం మేరకు గురువారం సాయంత్రం జీడి కర్మాగారంలో పనులు ముగించుకుని తిరుగుముఖం పట్టిన నేపథ్యంలో హుదూద్ బిల్డింగ్స్ వద్ద అడ్రస్ కనుక్కునే నెపంతో ఓ యువకుడు, ఇద్దరు మహిళలు నిర్మానుష్యంగా ఉన్న ఆ భవన సముదాయాల్లోకి ఈడ్చుకెళ్లి విపరీతంగా గాయపర్చి తాళ్లతో కట్టేశారు. ఎవరితోనో హిందీలో మాట్లాడుతున్నారని తనకేమీ అర్థం కాలేదని వాపోయింది. రాత్రి ఇంటికి తాను చేరుకోలేదని తమ కుటుంబ సభ్యులు వెతుకుతున్న నేపథ్యంలో హుదూద్ బిల్డింగ్స్ వద్దకు రావడంతో తనను విడిచిపెట్టి పారిపోయారని బాధితురాలు చెబుతోంది. ఈ మేరకు బాధితురాలి కుటుంబం కాశీబుగ్గ పోలీసులను ఆశ్రయించారు. ఇదిలా ఉండగా నిత్యం అక్కడ ఆకతాయిలు చేరి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. ఆ ప్రాంతం మీదుగా మహిళలు రావాలంటేనే హడలిపోతున్నారు.

## హైకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలి

కొత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త



వంశధార పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రభావిత కుటుంబాల వారిని గుర్తించడానికి హైకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణంలో గూనభద్ర పాత కాలనీలో సుమారు 300 కుటుంబాలు ఉపాధిని కోల్పోయారని, అలాగే ఉరుకుటి అనుకుని రిజర్వాయర్ సుమారు 90 మీటర్లు కట్ట నిర్మాణం జరిగిందని దీంతో వ్యవసాయ పనులు లేక ప్రభుత్వం కల్పించే ఉపాధిహామీ పనులను కోల్పోయినట్లు ఆయన అన్నారు. కనీసం పశువుల మేతకు కూడా పల్లెకి బయటకు లేకపోయాయని రిజర్వాయర్ నిర్మాణం వల్ల మొత్తం ఉపాధిని కోల్పోయారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రిజర్వాయర్ ప్రభావిత కుటుంబాలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రెవెన్యూ అధికారులు తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. అనంతరం కొత్తూరు తహశీల్దార్ పాము బాలకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిర్ల ప్రసాద్, గంగారావు సింహాచలం, రాష్ట్ర నాయకులు గంగారావు ఈశ్వరమ్మలతో పాటు రిజర్వాయర్ ప్రభావిత కుటుంబాలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## జీడి తోటల్లో పర్యటన

మందస, జనవరి 20 ప్రభాతవార్త

మందస మండలం బేతాళపురం గ్రామంలో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిన లక్ష్మణ ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ సంస్థ సీనియర్ ఎక్స్‌టెన్షన్ అండ్ డెవలప్‌మెంట్ అధికారి కృష్ణారావు టీం సమక్షంలో ప్రోక్లెయిమ్ జీడి తోటల్లో పర్యటన చేసి ముఖ్య రైతులు తాడేల అప్పలస్వామి, పూజారి కామయ్య, తాడేల దామోదర్, బత్తిని ఉమాపతితో సచివాలయం హార్టికల్చర్ అసిస్టెంట్ హారికృష్ణతో కలిసి నేరుగా అవగాహన కల్పించి పంట దిగుబడి కోసం ఏఏ రకాల మందులు వాడాలో తెలిపారు.

## భగవద్గీత మహాయజ్ఞ పారాయణంలో పాల్గొన్న శిరీష

మందస, జనవరి 20 ప్రభాతవార్త



మందస మండలం విజిపురం గ్రామంలో శ్రీ రామానంద ఆశ్రమంలో జరుగుతున్న భగవద్గీత మహాయజ్ఞ పారాయణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి ఆశీస్సులు తీసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గౌతు శిరీష. ఆమెతో పాటు మండల నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లకంచిలిలో గంగాదేవి గావు సంబరం

కంచిలి, జనవరి 20 ప్రభాతవార్త

కంచిలి పంచాయతీ పరిధిలో గల గొల్లకంచిలి గ్రామంలో గంగాదేవి గావు సంబరం ఘనంగా జరుగుతున్నట్లు గ్రామపెద్దలు పేర్కొన్నారు. శుక్రవారం గొల్లకంచిలి నిమ్మగాని అమ్మవారి దేవాలయంలో బుధవారం నుంచి బుధవారం వరకు ఈ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గావు సంబరం సందర్భంగా పల్సర్ బైక్ సింగర్ రమణతో సాంస్కృతిక కార్యక్రమం 31వ తేదీ రాత్రిపూట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలందరూ పాల్గొన్నారు.

## బాదములతో విభిన్న తరహా ఆరోగ్య ప్రయోజనాలు

బలగ, జనవరి 20 ప్రభాతవార్త

బాదములు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల విభిన్న తరహా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పలువురు ఆరోగ్య రంగ నిపుణులు వెల్లడించారు. జనవరి 23న జాతీయ బాదముల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ బాదములతో, గింజలతో చర్మ ఆరోగ్యం మెరుగుపరుస్తాయితో పాటుగా కండరాల కణ్ణి పునరుద్ధరించబడుతుందని, ఆరోగ్యం మెరుగుపడి మధుమేహ నియంత్రణలోనూ సహాయపడుతుందన్నారు. ఈ కారణం చేతనే భారతీయ గృహాలలో ప్రత్యేకమైన స్థానం ఈ బాదములకు ఉందన్నారు. భారతదేశంలో ఉదయం పూట బాదములను తినడం అనేది పురాతన సాంప్రదాయంగా వస్తుందని, వీటిని స్నాక్స్ తినడం, రెసిపీలలో వినియోగించడంతో పాటుగా చర్మ సంరక్షణ సైతం మెరుగు పరుస్తున్నదన్నారు. తరచుగా వీటిని సాంస్కృతిక సంప్రదాయాలలో భాగంగా మార్చుకున్నారని, అత్యంత విలువైన బహుమతిగానూ పరిగణిస్తున్నారన్నారు.

## సంతబొమ్మాళి అమ్మవారి ఆలయంలో చోరీ

సంతబొమ్మాళి, జనవరి 20 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో గోదావరి పోలమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. గత రాత్రి గుర్తు తెలియని దుండగులు అమ్మవారి ఆలయం తాళాలు పగలుగొట్టి చొరబడి రెండు హుండీల తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారని స్థానికులు తెలిపారు. ఒక హుండీ పొలాల్లో విడిచిపెట్టి వెళ్లిపోయారు. రెండు హుండీలలో సుమారు పది వేల వరకు నగదు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే దేవాలయంలోని బీరువాను దుండగులు పగలగొట్టారు. దేవాలయంలో ఏఏ వస్తువులు చోరీకి గురయ్యాయి, హుండీలో ఎంత మొత్తం నగదు చోరీ జరిగిందో తెలియాల్సి ఉంది. చోరీ జరిగిన విషయం ఫోన్ ద్వారా కాల్ సెంటర్‌కు కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ మేరకు సంతబొమ్మాళి పోలీసులు శుక్రవారం గోదావరి పోలమ్మ ఆలయానికి వెళ్లి పరిశీలించారు. ఇటీవల కాలంలో మండలంలో దండుగోపాలపురం రామాలయం, చెట్లతాండ్రలో రామకృష్ణ మఠం, శివరాంపురంలో అమ్మవారి దేవాలయాల్లో చోరీలు జరుగుతున్నప్పటికీ పోలీస్ కేసులు నమోదు కావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఆలయాల్లో జరుగుతున్న దొంగతనాలపై పోలీసులు గట్టి నిఘా పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దేవుడి గుడిలో చోరీలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు.

## పోలీస్‌స్టేషన్ ఆవరణలో వాహనాల వేలంపాట



కొత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త

స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో నేడు రెండు ద్విచక్ర వాహనాల వేలంపాట ఉన్నట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద విలేకర్లకు తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల వేలం జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎవరైనా వేలంపాటలో పాల్గొనవచ్చన్నారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు శనివారం ఉదయం 10 గంటలకు వారి యొక్క పూర్తి వివరాలతో పాటు విధిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు డిపాజిట్ సొమ్ము చెల్లించాల్సి ఉందన్నారు. మరిన్ని వివరాలకు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని వెల్లడించారు.

## ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన సాయిరాజ్

సోంపేట, జనవరి 20 ప్రభాతవార్త



సోంపేట మండలం బిఆర్‌సిపురం గ్రామ పంచాయతీకి చెందిన ఎంపీటీసీ వెశెట్టి సుజాత భర్త వాసెట్టి దామోదర్ ఇటీవల అకాల మరణం పొందారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త పిరియా సాయిరాజ్, సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో పాటుకంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, బిఆర్‌సిపురం సర్పంచ్ ప్రతినిధి బుద్దాన శ్రీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, సుంకిడి సర్పంచ్ శిలగాన భాస్కరరావు, ఎంజిపురం సర్పంచ్ సకలాబత్తుల హరీష్, బతకల మోహనరావు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## ధర్మకోనేరు పని ప్రదేశం సందర్శన

సారవకోట, జనవరి 20 ప్రభాతవార్త

డ్వామా పీడీ జీవి చిట్టిరాజు సారవకోట మండలం అంగూరు గ్రామపంచాయతీ అంగూరు గ్రామం ధర్మకోనేరు పని ప్రదేశంను సందర్శించి సంతృప్తి చెందారు. అలాగే సోమవారం నుంచి 35 గ్రామపంచాయతీల్లో గ్రామపంచాయతీకి కనీసం 200 మంది చొప్పున వేతనదారులు పనికి హాజరు కావాలని, కనీస వేతనం 257 రూపాయలు రావాలని ఆదేశించారు.

## క్రీడాకారులకు సమాజంలో సముచిత స్థానం కల్పించడమే ప్రధాన ధ్యేయం : 'సిరిపురం'

కొత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త



జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త, నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నీ నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే. నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నం ఎంపియుపి పాఠశాల ఆవరణలో నిర్వహించిన నైట్‌సర్కిల్ క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో మెనక్స్ మరియు ఆకు వారియర్స్ టీంలు తలపడగా మెనక్స్ టీం విజేతగా నిలిచినట్లు టోర్నీ నిర్వాహకులు తెలిపారు. టోర్నీ రన్నరప్‌గా ఆకు వారియర్స్ నిలిచింది. ఇదిలా ఉండగా టోర్నీ ఆద్యంతం మ్యాచ్‌లు చూడడానికి పాతపట్నం చుట్టుప్రక్కల గ్రామస్తులు పక్కనే ఉన్న ఒడిశా పర్లాకిమిడి ప్రాంతాలకు చెందిన క్రికెట్ అభిమానులు, యువత, క్రీడాభిమానులు పోటెత్తడం విశేషం. నైట్‌సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన మెనక్స్ టీంకు 20వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందించారు. అలాగే రన్నర్స్‌గా నిలిచిన ఆకు వారియర్స్ టీంకు 10వేల రూపాయలు మరియు ట్రోఫీని టోర్నీ నిర్వాహకులు సిరిపురం తేజేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. అంతకంటే ముందు నియోజకవర్గ నాయకులు టోర్నీ నిర్వాహకులు సిరిపురం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారని అవకాశాలు లేక మరుగున పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులకు తగిన అవకాశాలు కల్పిస్తూ సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశ్యంతో టోర్నీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. దీంతో పాటు టోర్నీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే పాతపట్నం చుట్టుప్రక్కల ప్రాంత క్రీడాభిమానులు, యువత టోర్నీ నిర్వాహకులైన పాతపట్నం నియోజకవర్గ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదములు తెల్పడం విశేషం. బహుమతి ప్రధాన కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు వెంట సరాళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావు, లింగాల వెంకటకృష్ణారావు, పడాల తిరుపతిరావు, పైల భాస్కరరావులతో పాటు సిరిపురం యువసేన మరియు సిరిపురం మిత్రబృందం సభ్యులు కూడా పాల్గొన్నారు.

## మృతురాలు కుమారి శ్రీ కుటుంబ సభ్యులకు పరామర్శ

కోటబొమ్మాళి, జనవరి 20 ప్రభాతవార్త



మండలం కమలనాభపురం గ్రామానికి చెందిన కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు కుమార్తె కుమారిశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. అలాగే జియ్యన్నపేటలో నంబాళ్ల లక్ష్మినారాయణ మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శలలో చిన్నసాన ఎంపిటిసి నంబాళ్ల రాజశేఖర్, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ గద్దవలస నాగభూషణరావు, బొడ్డు వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

## నియామక ప్రక్రియ వేగవంతం చేయాలి

కోటబొమ్మాళి, జనవరి 20 ప్రభాతవార్త



గ్రామసారథులు నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ గద్దవలస నాగభూషణరావు కోరారు. శుక్రవారం మండలం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావుతో పాటు కిష్టిపురం, పట్టుపురం సర్పంచ్‌లను కలిసి సంబంధిత పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామవాలంటీర్లు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, ఇర్రి చిరంజీవి, మొజ్జాడ శ్రీనివాస్, దుక్క వెంకటరావు తదితరులు ఉన్నారు.

## నేడు కర్లమ్మ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

కొత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరుకు ఆనుకుని ఉన్న కర్లెమ్మ నేతాజీనగర్ కాలనీలో శనివారం స్థానిక ఎమ్మెల్యే రెడ్డిశాంతి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రెడ్డిశాంతి క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. కావున కొత్తూరు మండల వైకాపా శ్రేణులు, వైకాపా కీలక నేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపాయి.



## మండలంలో డ్వామా పీడీ పర్యటన


మెళియాపుట్టి, జనవరి 20 ప్రభాతవార్త

జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు చిట్టిరాజు శుక్రవారం మెళియాపుట్టి మండలంలో విస్తృత పర్యటన చేశారు. ఉదయం 8 గంటలకే మండల కేంద్రంలో జరుగుతున్న వరదకట్ట పనులను సందర్శించారు. అనంతరం వేతనదారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వేతనదారులు ఎవరి జాబ్‌కార్డు నెంబర్ వాళ్లు అడిగిన వెంటనే చెప్పడంతో పీడీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సమయపాలన, పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నో గ్రామాలు తిరిగానని, ఉపాధి వేతనదారులు వారి జాబ్‌కార్డు నెంబరు అడిగిన వెంటనే చెప్పిన పంచాయతీ ఎక్కడా కాన రాలేదని, బహుశా జిల్లాలో మెళియాపుట్టి ఒక్కటే ఉందేమోనని అన్నారు. ఉపాధి వేతనదారులతో కలిసి అల్పాహారాన్ని సేవించారు. ఉపాధిహామీకి వేతనదారులే యజమానులు అని అన్నారు. నిర్దేశిత వేతనాన్ని పొందే విధంగా పని చేసుకోవాలని సలహాలు అందించారు. అనంతరం పెద్దపద్మాపురంలో నిర్వహిస్తున్న పెద్దినాయుడు చెరువు పనులను పరిశీలించారు. సుందరాడ గ్రామంలో జీడి మామిడి తోటలో ట్రెంచ్ కటింగ్ పనులను పరిశీలించారు. ఆయనతో పాటుగా ఎంపీడీఓ పడాల చంద్రకుమారి, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణరెడ్డి, పలువురు సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

## ఎఫ్‌ఎసిఎస్ అధ్యక్ష పదవికి భాస్కరరావు రాజీనామా

రణస్థలం జనవరి 20 ప్రభాతవార్త



రణస్థలం రైతు సేవా సహకార సంఘం (ఎఫ్‌ఎసిఎస్) అధ్యక్ష పదవికి కరిమజ్జి భాస్కరరావు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామాపత్రాన్ని ఎఫ్‌ఎసిఎస్ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఆయన అందజేశారు. రణస్థలం మాజీ సర్పంచ్‌గా, సీనియర్ నాయకులుగా ఆయన వైఎస్సార్‌సిపిఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతాని కృషి చేస్తున్నారు. అటువంటి నాయకుడు తన పదవికి రాజీనామా చేయడంతో రణస్థలం మండలంవైఎస్సార్‌సిపి నాయకుల్లో ఆశ్చర్యం వ్యక్తమౌంతుంది. పదవిలో ఉన్న తాను పార్టీని నమ్ముకున్న కుటుంబాలకు ఎటువంటి సాయం చేయలేకపోతే ఆపదవి తనకు ఎందుకున్న ఆలోచనతోనే ఆయన తన పదవికి రాజీనామా చేసినట్లు వినికిడి. అందుకు కొంతమంది పాలకులుఆయనకు తగిన ప్రాదాన్యత ఇవ్వకపోవడం ప్రధాన కారణంగా ఈ అనూహ్య రాజీనామా నిర్ణయమని ఆపార్టీ నాయకులు చెబుతున్నారు. పార్టీలో కొంతమంది నాయకులు తీరు సక్రమంగా లేకపోవడంతో గతంలో ఆపార్టీలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఇటువంటి పరిస్థితులను చక్కదిద్దుకోనే ఆలోచన ఆపార్టీ ముఖ్యనాయకుల్లో లేకపోవడం గమనార్హం. ఫలితంగా ఇటువంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నది యధార్థమని భాస్కరరావు రాజీనామా చెబుతోంది.



## మహిళ అదృశ్యం

కోటబొమ్మాళి, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని వాండ్రాడ గ్రామానికి చెందిన గొద్దు ఇల్లమ్మ (42)అదృశ్యమైనట్లు ఎస్సై షేక్ ఖాదర్‌బాషా తెలిపారు. కుటుంబ సభ్యులుఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జగనన్న సంక్షేమ పాలన దేశానికి ఆదర్శం



పాతపట్నం, జనవరి 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆమె తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని పరిపాలన ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతుందని, నవరత్నాలు వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంట ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి ఆదుకునే ప్రక్రియ ఎంతో అద్భుతమని అన్నారు. నిరుద్యోగ యువతలకు ఆదుకునే దిశగా వాలంటరీ వ్యవస్థ, సచివాలయం సంస్థలు ప్రవేశపెట్టి రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపు మాపారని అనా న్నరు. జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం పాతపట్నం నియోజకవర్గం. ఇటువంటి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే తలంపు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఉందని అన్నారు. ఇప్పటికే పాతపట్నం నియోజకవర్గానికి వంశధార నిర్వాసితులకు కోట్లరూపాయల పరిహారం అందించారని, ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుంచి పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం మండలాలకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, అదే విధంగా కాగువాడ, రొంపువలసకు వంతెనను మంజూరు చేసి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచారని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, చేనేత శాఖ రాష్ట్ర డైరెక్టర్ మంచు చంద్రయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగుతన సూర్యం, ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ నియామకపత్రాన్ని అందించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జనవరి 20 ప్రభాతవార్త



పెద్దమల్లిపురం పంచాయతీ అసిస్టెంట్‌గా జన్ని బాబురావును ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ ఏనుగుతన సూర్యం తెలిపారు. ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ సురేష్‌బాబుతో పాటు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సంతోషం జగనన్న ధ్యేయం

కవిటి,జనవరి20ప్రభాతవార్త:



ప్రతి ఇంటా సంతోషం ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం అంటూ మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం సమన్వయకర్త పిరియా సాయిరాజుతోపాటు గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు అన్నారు. ఈమేరకు శుక్రవారం నాడు మండలకేంద్రంలో గడగడపకు కార్యక్రమములో బాగంగా ఆయా వీధుల్లో పర్యటించిన వైసిపి నేతలకు ప్రజలు బ్రహ్మరథం పట్లారు. ఈ సందర్భముగా సాయిరాజుతోపాటు నర్తు రామారావు అలానే పలువురు వైసిపి నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలు సంక్షేమము అర్హతే కొలమానంగా పథకాలు అందిస్తున్నారని ఇందులో ఎటువంటి రాజకీయ ప్రలోభాలు లేవని అర్హత ప్రతి పేదవాడికి పథకాలు అందించే ఘనత, హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనంటూ కొనమాడారు. ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపిటిసిలు పూడి నీలాచలం, దుద్ది హేమలత ధర్మారావు, శంకర్‌ప్రదాన్, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన, నేతలు బర్ల నాగభూషణం, బెందాళం రమణమూర్తి, మెగులిపురి నాగేశ్వరరావు, పిన్నింటి జైరామ్, ఆర్‌బికె చైర్మన్ దువ్వ క్రిష్ణారెడ్డి, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య, జల్లు యుగంధర్, బడ్డాయి మురళీ, పలువురు వైసిపి నేతలు కార్యకర్తలు అబిమానులు అదికసంఖ్యలో పాల్గొన్నారు.



## బాలికలను కాపాడుకుందాం

ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త

బాలికలను రక్షించుకోవాలని ఐసిడిఎస్ అర్బన్ మరియు రూరల్ ప్రోజెక్ట్ ఆఫీసర్ పురాణం నాగరాణి కోరారు. ఈ నెల 18 నుంచి 24వరకు జరుగుతున్న జాతీయ బాలిక వారోత్సవాల్లో భాగంగా భేటి బచావో, బేటి పడావో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం, మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని కిశోర బాలికల అవగాహన సమావేశం నిర్వహించారు. బాలికల హక్కులు, మంచి స్పర్శ, చెడుస్పర్శ, బాల్యవివాహాల కట్టడి తదితర చట్టాలు గురించి వివరించారు. మండలం బలరాంపురం, మండపల్లి, బొడ్డబడ, ఈదుపురం, కొఠారి తేలుకుంచి, కేదారిపురంలలో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. స్థానిక స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో జరిగిన సమావేశంలో స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, సూపర్‌వైజర్లు జ్యోతిలక్ష్మి, పుష్పలత, రాము, జగన్, వార్డు మహిళ పోలీస్ ఉషారాణి, బ్లాక్ ప్రోజెక్ట్ కోఆర్డినేటర్ జగన్మోహన్‌రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ వార్మింగ్‌పై వ్యాసరచన పోటీలు

ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త



స్థానిక సత్యసాయి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో గ్లోబల్ వార్మింగ్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన పరీక్షాపే చర్చ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరీక్ష భయాందోళనను తొలగించాలని ఈ అంశంపై అవగాహన కల్పించేందుకు బిజెపి జిల్లా కార్యదర్శి వల్లంపాటి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలిన ఢిల్లీ, రాంప్రసాద్, కిరణ్‌కుమార్ లిమాయి, హరిశ్చంద్రసాహు, ఎస్‌వ.మదీనా పాల్గొన్నారు. విజేతలైన ఎం.దివ్య, ఎం.శ్వేత, బి.ఆకాష్‌లకు డిక్షనరీలను అందజేశారు.




## స్పెషల్ గై ఫౌండేషన్ వితరణ

ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త

మండలం డొంకూరు గ్రామానికి చెందిన బడే హేమలత అనే 25 ఏళ్ల మహిళ నరాల బలహీనతతో బాధ పడుతుంది. ఈమెకు స్పెషల్ గై ఫౌండేషన్ 6వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసింది. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, డొంకూరు యువత పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంలో కషాయాలు తయారీ

ఆమదాలవలస, జనవరి 20 ప్రభాతవార్త



మండలం నిమ్మతొర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు మొక్కజొన్న పంటపై పిచికారి చేయడం కోసం అగ్నిఅస్త్రం కషాయాన్ని తయారు చేసుకున్నారు. ఈ కషాయం పంటలపై పిచికారి చేయడం వలన ముఖ్యంగా కాండం తొలిచే పురుగులు అలాగే ఇతర గొంగళి పురుగులు నివారణ అవుతాయని అదే విధంగా ప్రకృతి సేద్య విధానంలో ఈ కషాయాలు తయారీకి ఖర్చు అనేది ఏమీ ఉండదని ఈ విధంగా రైతులు కషాయాలు తయారు చేసుకుని పురుగు మందులు మరియు ఎరువులు వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రైతులకు, పంటలకు పెట్టుబడి చాలా చాలా తక్కువ అవుతుందని మరియు దిగుబడితో పాటు నేల సారవంతం కూడా పెరుగుతుందని యూనిట్ ఇన్‌చార్జ్ నక్క చిరంజీవిరావు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మల్లేస్, కృష్ణవేణి రైతులు పాల్గొన్నారు.

# రెండో వన్డేపై టీమిండియా ధీమా

## నేడు రాయ్‌పూర్‌లో భారత్ వర్సెస్ కివీస్ మ్యాచ్



**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌పై మూడు వన్డేలసిరీస్‌లో తొలిమ్యాచ్‌లో విక్టరీ బోణీచేసిన జోష్‌లో ఉన్న టీమిండియా రెండో వన్డేకూడా గెలిచి సిరీస్ కైవసంచేసుకునేపట్టుదలతో ఉంది. చివరిమ్యాచ్‌లో బెంచ్‌బలాన్ని పరీక్షించుకోవచ్చని కూడా ఆలోచిస్తోంది. తొలివన్డేలో ఓడినా మైకేల్‌బ్రేస్‌వెల్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో రెండింతలు ధీమా పెరిగింది. విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈమ్యాచ్‌పై ఇపుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. టీమిండియా న్యూజిలాండ్ జట్లమధ్య రెండో వన్డే రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. రెండో వన్డేలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. శుభ్‌మన్ గిల్ విధ్వంసకర డబుల్‌సెంచరీకి మహ్మద్‌సిరాజ్ సంచలనప్రదర్శన తోడుకావడంతో టీమిండియా విజయం సాధించింది. విన్నింగ్ కాంబినేషన్‌నే టీమ్‌మేనేజ్‌మెంట్ కొనసాగిస్తుంది. రెస్ట్‌పేరిట బెంచ్‌కు పరిమితంచేసిన పేస్ సెన్సేషన్‌ను ఉమ్రాన్ మాలిక్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. అదేజరిగితే తొలివన్డేలో విఫలం అయిన శార్దూల్‌ఠాకూర్‌పై వేటుపడుతుంది.

ఉప్పల్ వన్డేలో శార్దూల్‌ఠాకూర్ రెండు వికెట్లు తీసినా పరుగులు ఎక్కువ ఇచ్చాడు. ఏడు వైడ్లు వేసి విమర్శలపాలయ్యాడు. కానీ చివరి ఓవర్‌లో విధ్వంసకర బ్రేస్‌వెల్‌ను ఔట్‌చేసి భారత్‌కు విజయాన్ని అందించాడు. ఇక వరుసగా ఆడుతున్న మహ్మద్‌షమీకి ఈ మ్యాచ్‌నుంచి విశ్రాంతి రావచ్చు. ఉప్పల్‌మ్యాచ్‌లో షమీస్థాయికి తగిన ప్రదర్శన ఇవ్వలేదు. ఒక వికెట్‌తీసినా కీలక సమయంలో పరుగులు ఇచ్చేశాడు. పరిస్థితులకు తగినట్లుగా షమీ బౌలింగ్ చేయలేకపోయాడని ఆతడికి రెస్ట్ ఇచ్చే యోచనలో టీమ్‌మేనేజ్‌మెంట్ ఉంది. అదేజరిగితే శార్దూల్‌ప్లేస్‌కు ఢోకాలేదు. అప్పుడు షమీ ప్లేస్‌లో ఉమ్రాన్‌బరిలోకి వస్తాడు. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మలు రావచ్చు. డబుల్ సెంచరీతో గిల్ ఓపెనర్‌గా ముద్ర పడ్డాడు. ఇక కోహ్లీ మొదటి వన్డేలో విఫలం అయినా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. రాయ్‌పూర్‌లో మంచిరికార్డుఉంది. మిడిలార్డర్‌లో ఇషాన్ విఫలం అయినా ఆతడికి మరోఛాన్స్ రావచ్చు. సూర్యకుమార్‌యాదవ్ ఐదోస్థానంలో బరిలోకి వస్తాడు. ఆతడుభారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. టాప్5లో మార్పులుచేసే ఛాన్స్‌లేక పోవడంతో రజత్‌పటీదార్, శ్రీకర్‌భరత్‌లు బెంచ్‌కేపరిమితం అవుతారు. ఇక ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్‌లు ఉంటారు. షెహబాజ్ అహ్మద్‌కూడా బెంచ్‌కే పరిమితం అవుతాడు.

స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ చోటుకు ఢోకాలేదు. ఫలితంగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితంఅవుతాడు. పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ నడిపిస్తాడు. షమీ, ఉమ్రాన్ లతోకలిసి పేస్ పర్యవేక్షణచేస్తాడు. ఇక తుదిజట్టు పరంగాచూస్తే రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లీ, ఇషాన్‌కిషన్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌షమీ,మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్/శార్దూల్‌ఠాకూర్‌లు ఉంటారని అంచనా.



# రోహిత్ కెప్టెన్సీకి బిసిసిఐ ఎసరు?

**న్యూఢిల్లీ:** రోహిత్‌శర్మ నాయకత్వంలోని భారత జట్టు వన్డే ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతోంది శ్రీలంకపై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా కివీస్‌పై తొలి వన్డేలో విజయం సాధించి ప్రపంచకప్ సన్నద్ధతను మెరుగ్గా ప్రారంభించింది. ప్రపంచకప్ ముగిసాక వన్డేల్లో టీమిండియా కెప్టెన్సీని హార్దిక్ పాండ్యకు అప్పగిస్తారని తెలుస్తోంది. దీనితో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్దిక్ పాండ్యకు ఇచ్చినట్లవుతుంది. 2024 టి20 వరల్డ్‌కప్‌వరకూ పరిమిత ఓవర్లక్రికెట్‌లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్యా వ్యవహరించనున్నాడు. రోహిత్‌శర్మకు ఇప్పటికే 36 ఏళ్లుఉన్నాయి. ఆతడు గాయాలబారినపడిన సందర్భాలున్నాయి. దీనితో ప్రపంచకప్ తర్వాత హిట్‌మ్యాన్‌కొనసాగే అవకాశాలు లేవు. ఒకవేళ భారత్ ప్రపంచకప్ గెలిస్తే ఆతడు వెంటనే రిటైర్మెంట్‌ప్రకటించే అవకాశం లేకపోలేదు. ప్రపంచకప్ ముగిశాక రోహిత్‌శర్మ టెస్టుఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతాడని బిసిసిఐ అంచనావేస్తోంది. టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్‌కొనసాగింపు, హిట్‌మ్యాన్‌భవిష్యత్తుపై వన్డే ప్రపంచకప్ తర్వాత బోర్డు ఒకనిర్ణయానికి వస్తుంది. ఒకవేళరోహిత్ టెస్టుల్లోకొనసాగినా రాహుల్‌కు కెప్టెన్సీ అప్పగించే ఛాన్స్ ఉంది. ఈ ఏడాది వరల్డ్‌కప్ టోర్నీవరకూ రోహిత్ జట్టును నడిపిస్తాడు. 2023 వరల్డ్‌కప్ ముగిసాక కెప్టెన్సీ, వన్డేఫార్మాట్‌లో ఆడే విషయమై ఆతడిని ఒక నిర్ణయం తీసుకోవాలని బిసిసిఐ యోచిస్తోంది. రోహిత్‌తోపాటే సీనియర్లెవరకూ ఇకపై టి20ల్లోఆడే అవకాశం కనిపించడంలేదు. టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తోజరిగే మ్యాచ్‌రోహిత్‌కు చివరి టి20 అని చెప్పాలి. సీనియర్లను పొట్టిఫార్మాట్‌కు ఎంపికచేసే ప్రక్రియలో సెలక్టర్లు సుముఖంగా లేరు. కెప్టెన్సీ మార్పుపై బిసిసిఐ అధికారికప్రకటన చేయక పోయినా బ్రాడ్‌కాస్టర్, బిసిసిఐలోని కీలకవ్యక్తులు క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రాణింపులేని కెఎల్ రాహుల్‌స్థానంలో వైస్‌గా వన్డేల్లో హార్దిక్‌పాండ్యనుప్రమోట్‌చేసిన సెలక్టర్లు ఇప్పటికే హార్దిక్‌ను సిఫారసు చేసినట్లు అంచనా. రోహిత్‌కుప్రత్యామ్నాయంగా పాండ్యాకంటే మంచి ప్రత్యామ్నాయం లేదు. ఇక టెస్టు కెప్టెన్సీ పరంగా కెఎల్‌రాహుల్‌నుపరిశీలిస్తున్నట్లు బిసిసిఐ వర్గాల భోగట్టా.

# ఆడక్కర్లేదు..నాతో కూర్చుంటే చాలు!

## రిషబ్‌పంత్‌పై ఢిల్లీ కేపిటల్స్ కోచ్ రికీపాంటింగ్



**న్యూఢిల్లీ:** టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ గాయపడి చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కోలుకోడానికి ఆరునెలలకుపైగా సమయం పడుతుందని ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రి వర్గాలు తెలపడంతో ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌కు కూడా పంత్ దూరం అవుతున్నాడు. పంత్ ఢిల్లీ కేపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. పంత్‌విషయమై ఢిల్లీ కేపిటల్స్ హెడ్‌కోచ్ రికీపాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు.పంత్ ఈసారి ఐపిఎల్ ఆడకపోయినా పర్లేదు కానీ డగౌట్‌లో నాపక్కన కూర్చుంటే చాలని అన్నాడు. ట్విట్టర్‌లో బుమ్రా భార్య ప్రెజంటేటర్ సంజనాగణేశన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాంటింగ్‌మాట్లాడాడు. అలాంటి వ్యక్తులను భర్తీచేయలేదు. అంతే అలాంటి ప్లేయర్స్ చెట్లపై పెరగరు. టీమ్‌లో పంత్‌స్థానంలో వచ్చే వికెట్‌కీపర్ బ్యాటర్‌కోసం మేం వెతకాలి. ఆతడు చూడటానికి ఫిట్‌గా లేకపోయినా కూడా పంత్‌మాతో ఉండాలనే కోరుతున్నాం. పంత్ ఓ కెప్టెన్‌గానే కాదు అందరినీ ఆకట్టుకునే ఆతని నవ్వు మాకు నచ్చుతుంది. పంత్‌ప్రయాణాలకు సిద్ధంగా ఉంటే టీమ్‌తోపాటు రాగలిగితే ఆతడు డగౌట్‌లో నాతోపాటు కూర్చోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. మార్చినెలలో మేం శిబిరం ఏర్పాటుచేస్తాం. అప్పటిలోగా ఆతడు రాగలిగితే టీంతోపాటు ఉండాలనికోరుతున్నా. పంత్ అంటే నాకు చాలా ఇష్టం ఆతడు త్వరగా కోలుకోవాలని ఆకాక్షిస్తున్నట్లు రికీపాంటింగ్ అన్నాడు.

# కావ్యా..నన్ను పెళ్లాడతావా?

## సన్‌రైజర్స్ యజమానికి వింత అనుభవం!




**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్ అదరగొట్టే ప్రదర్శనచేస్తోంది. మూడో విజయం సాధించిన ఆజట్టు పాయింట్లపట్టికలో రెండోస్థానంలో ఉంది. పార్ల్ రాయల్‌ను 127/7కే పరిమితంచేసిన జట్టు ఐదు వికెట్లతేడాతో రాయల్‌పై విక్టరీ నమోదు చేసింది. దీనితో ఆరెంజ్ ఆర్మీ ఫ్రాంఛైజీ కావ్యమారన్‌కు సంతోషం పెరిగింది. కాగా పార్ల్‌రాయల్‌మ్యాచ్‌లో విస్తుపోయే సంఘటన జరిగింది. మ్యాచ్ చూడటానికి వచ్చిన ఓ సౌతాఫ్రికన్ కావ్యమారన్ నన్ను పెళ్లిచేసుకుంటావా అని అడిగాడు. కావ్య మారన్ విల్‌యు మ్యారీమీ అనే అక్షరాలు ఉన్న ప్లకార్డును ప్రదర్శించాడు. ఈ మ్యారేజ్ ప్రపోజల్‌ను ఎస్20 తన అధికారిక సోషల్‌మీడియా హ్యాండిల్‌లో పోస్టుచేసింది. సన్‌నెట్‌వర్క్ కళానిధి మారన్ కుమార్తె కావ్యమారన్ అన్న సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచాజీకి సహయజమానిగా ఉన్న కావ్య ఇటీవలే ప్రారంభించిన సౌతాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్‌కు యజమానిగా ఉన్నారు. సన్‌మ్యూజిక్2తోపాటు సన్‌టివి నెట్‌వర్క్‌లోని ఎఫ్‌ఎం ఛానెల్లు ఆమె చూస్తున్నారు. ఆరెంజ్ టాప్ మేనేజ్‌మెంట్‌తోకలిసి ఏటా ఐపిఎల్ వేలంలో చురుకుగా పాల్గొంటారు. ఆరెంజ్ ఆర్మీ ఆడే మ్యాచ్‌లో స్వయంగా వీక్షిస్తారు. ఎస్ఎ టి20లో వరుస విజయాలతో జోష్‌మీదున్న సన్‌రైజర్స్ శనివారం జోబర్గ్ సూపర్‌కింగ్స్‌తో తలపడుతుంది.

# కొత్త లుక్‌తో ధోనీ జోష్!



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ కొత్త అవతారంలో భేషుగ్గా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత ధోనీ బయటకు పెద్దగా రావడం లేదు. కేవలం ఐపిఎల్ ఉన్నపుడు మాత్రమే దర్శనమిస్తున్నాడు. మరో రెండునెలల్లో ఐపిఎల్ మొదలవుతున్న నేపథ్యంలో ధోనీ తన ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇటీవలే తన ప్రాక్టీస్‌కు సంబంధించిన విడియోకూడా సోసల్‌మీడియాలో వైరల్‌అయింది. ప్రాక్టీస్ ముగించుకుని వస్తున్న ధోనీ తెల్లగడ్డం, నల్లజుట్టుతో సాల్ట్ అండ్ పెపర్‌లుక్‌లో అభిమానులకు కనిపించాడు. ధోనీ ఇలా కొత్తగా కనిపించడం చాలామందిని ఆకట్టుకుంది. ఒకరోజు ముందుకూడా ధోనీ ఫోటోలు తీసారు. కానీ స్పష్టంగా రాకపోవడంతో పట్టువదలనివిక్రమార్కుడిలా మళ్లీ ప్రయత్నించి ఫాన్స్ ఫోటోలు తీసారు. ఈఫోటోలతోపాటు ధోనీకి ఇదే చివరి ఐపిఎల్‌సీజన్ అన్న ఊహాగానాలకు కూడా తెరతీసారు. గత ఏడాదికూడా ఇదేప్రచారంజరిగింది. ధోనీ సారథ్యంలో సిఎస్కే ఇప్పటివరకూ నాలుగుసార్లు ఐపిఎల్ టైటిల్ గెలిచింది.

# వేల మంది గూగుల్ ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, జనవరి 20:** గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ వేలాది మంది ఉద్యోగులకు షాకిస్తోంది. ఆల్ఫాబెట్ ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగాలను తగ్గించనుంది. ఈ మేరకు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ శుక్రవారం ఉద్యోగులకు ఒక ఇ-మెయిల్‌లో సమాచారం అందించారు. ప్రత్యర్థి మైక్రోసాఫ్ట్ 10వేల మంది కార్మికులను తొలగిస్తామని చెప్పిన కొన్ని రోజుల తర్వాత తాజా పరిణామం వెలుగులోకి వచ్చింది. టెక్ దిగ్గజ సంస్థల్లో గత కొన్నాళ్లుగా సాగుతున్న ఉద్యోగాల తొలగింపులు ఐటి ఉద్యోగుల్లో కలకలం రేపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తన సిబ్బందిలో 6శాతం మేర తగ్గించుకోనుంది. ఖర్చుల నియంత్రణ, పెరుగుతున్న ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వర్క్‌ఫోర్స్‌ను సుమారు 12వేల మందిని తొలగిస్తున్నామనే బాధాకరమైన నిర్ణయాన్ని వెల్లడించడం కష్టంగా ఉంది. ఇష్టంతో కష్టపడి పనిచేసే అద్భుతమైన ప్రతిభావంతులకు వీడ్కోలు పలుకుతున్నందుకు చాలా బాధగా ఉంది. ఇప్పటికే ప్రభావితమైన ఉద్యోగులకు ప్రత్యేక ఇ-మెయిల్‌ను పంపాం అని సుందర్ పిచాయ్ తన




ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కంపెనీ చరిత్రలో ఇంత పెద్ద స్థాయిలో ఉద్యోగులను తొలగించడం గతంలో ఎన్నడూ లేదని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా గత యేడాదితో పోలిస్తే కంపెనీ లాభం 27 శాతం పతనమై 13.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

# 500 ఎయిరిండియా ఆర్డరులో 'ఇంజిన్ సమస్య'!

**న్యూఢిల్లీ, జనవరి 20:** దాదాపు 500 విమానాల కోసం ఎయిరిండియా పెట్టదలచిన అత్యంత భారీ ఆర్డరు తాత్కాలికంగా నిలిచిపోయింది. బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు కావాల్సిన ఇంజిన్ల సరఫరా కోసం జనరల్ ఎలక్ట్రిక్‌కు చెందిన సిఎఫ్ఎం ఇంటర్నేషనల్, సాఫ్రన్ ఎస్ఎ సంస్థలతో కూడిన జాయింట్ వెంచర్‌తో జరుపుతున్న చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడినట్లు తెలిసింది. మరమ్మత్తుల కోసం ఎయిరిండియా గంట లెక్కల చెల్లించే పరిహారం విషయంలో ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం బోయింగ్, ఎయిర్‌బస్‌లలో వినియోగిస్తున్న టర్బోఫ్యాన్ ఇంజిన్లలో అంచనాల కంటే ముందే మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని ఇంజిన్ల తయారీ సంస్థల వాదన. ఈ నేపథ్యంలో చెల్లింపుల విషయంలో సదరు సంస్థలు ఏ మాత్రం రాయితీ ఇవ్వడానికి సిద్ధంగా లేవని తెలుస్తోంది.



ఈ భారీ ఆర్డరు విలువ 100 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.8.2 లక్షల కోట్లు కంటే ఎక్కువగా ఉంటుంది. ఎయిర్‌బస్, బోయింగ్‌లతో టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఈ డీల్ కుదుర్చుకొనేందుకు రెడీ అయిన విషయం విదితమే. పౌర విమానయాన చరిత్రలోనే అతి పెద్ద ఆర్డరుగా దీన్ని చెబుతున్నారు. వాస్తవానికి గత యేడాది చివరి నాటికే అధికారికంగా ఈ డీల్‌ను ఖరారు చేసుకోవాలని ఎయిరిండియా భావించింది. గత కొన్నినెలలుగా ఆయా కంపెనీలతో చర్చలు జరుపుతోంది. కానీ ఇంజిన్ సరఫరా సంస్థలతో ఏర్పడిన ప్రతిష్టంభన వల్ల ఇది ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు కల్లా ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఎయిరిండియా తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు తెలిపారు.

# 19యేళ్ల తర్వాత టాటా గ్రూప్ ఐపిఒ..

**ముంబై, జనవరి 20:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ అయిన టాటా టెక్నాలజీస్ కంపెనీని ఐపిఒగా మార్కెట్లోకి తీసుకురావాలని గ్రూప్ నిర్ణయించింది. అయితే ఇది 19 యేళ్ల తర్వాత టాటాల నుంచి మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ కావడం విశేషం. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.3,500 నుంచి రూ.4,000 కోట్లను సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.




ఈ ఇష్యూ తర్వాత కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 16,200 కోట్ల రూపాయల నుంచి 20వేల కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని సమాచారం. దీనిని కార్యరూపంలోకి తీసుకొచ్చేం దుకు ఇప్పటికే టాటాలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు మూలాల ప్రకారం తెలుస్తోంది. గత నెలలో టాటా మోటార్స్ బోర్డు ఐపిఒ దనఆవరా టాటా టెక్‌లో కొంత వాటాను విక్రయించే ప్రతిపాదనను ఆమోదించింది. అప్పటి నుంచి కంపెనీకి చెందిన అన్‌లిస్టెడ్ షేర్లు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం టాటా సన్స్ చైర్మన్‌గా ఉన్న ఎన్.చంద్రశేఖరన్ హయాంలో టాటా గ్రూప్‌కి ఇదే తొలి ఐపిఒ కావడం విశేషం. అయితే కంపెనీ ఐపిఒ కోసం ఎటువంటి తేదీని నిర్ణయించలేదు. కంపెనీలో టాటా మోటార్స్ 74.42శాతం, ఆల్ఫా టిసి 8.96శాతం, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 4.48 శాతం వాటా కలిగి ఉన్నాయి. దేశంలోని పురాతన వ్యాపార సామ్రాజ్యమైన టాటా గ్రూప్ చివరిగా 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐపిఒను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం దేశంలోని రెండవ అత్యంత విలువైన కంపెనీగా టిసిఎస్ ఎదిగింది.

# వాణిజ్యం

# నీటిశుద్ధి రంగంపై అదానీ ఫోకస్

**ముంబై, జనవరి 20:** దేశంలోని గాలి, నేల, నీరు అనే తేడా లేకుండా అన్ని రంగాల్లోనూ అదానీ గ్రూప్ తన వ్యాపారాలను విస్తరించుకుంటూ పోతోంది. ఇప్పటికే ఈ వ్యాపార సమూహం పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, విద్యుత్ ఉత్పత్తి అండ్ పంపిణీ, సిమెంట్ తయారీ, డేటా సెంటర్లు వంటి అనేక వ్యాపారాల్లోకి ప్రవేశించింది. అయితే ఇప్పటికే కంపెనీ తన విస్తరణ వాదాన్ని వీలైనంత ముందుకు తీసుకెళ్లేందుకు మొగ్గుచూపుతోంది. అదానీ గ్రూప్ తన వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు వాటాలని విక్రయించాలని నిర్ణయించినట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుకేశిందర్ సింగ్ తెలిపారు. వచ్చే వారం ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ ద్వారా అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ నుంచి రూ.20వేల కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక్కో షేరు ధర రూ.3,112-3,276 మధ్య ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇది విజయవంతమైతే కంపెనీ దేశంలో రెండవ అతిపెద్ద ఎఫ్‌పిఒ ప్లేట్ చేసిన కంపెనీగా అవతరిస్తుంది. ఇప్పటి వరకు అనేక రంగాల్లో వ్యాపారాన్ని కొనసాగిస్తున్న అదానీ కన్ను ఇప్పుడు నీటిపై కూడా పడింది. కంపెనీ వాటర్ ప్యూరిఫికేషన్, ట్రీట్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ వంటి రంగాల్లోని వ్యాపార అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని నిర్ణయించిందని జుకేశిందర్ సింగ్ వెల్లడించారు. నీటి రంగంలో ఉన్న అవకాశాలను గ్రూప్ అధ్యయనం చేస్తోం



దని తెలుస్తోంది. అయితే సొంతంగా ముందుకు సాగాలా లేక జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు, కంపెనీల కొనుగోలు చేయాలా అనే వ్యూహాలను కంపెనీ చూస్తున్నట్లు సమాచారం. ఎఫ్‌పిఒ ద్వారా సేకరించిన రూ.20వేల కోట్లలో రూ.10,869 కోట్లను గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, ప్రస్తుత విమానాశ్రయాల్లో పనులు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి కంపెనీ వినియోగించనుంది. ఇక రూ.4,165 కోట్లను విమానాశ్రయాలు, రోడ్లు, సోలార్ ప్రాజెక్ట్ అనుబంధ సంస్థల కోసం తీసుకున్న రుణ చెల్లింపులకు కంపెనీ వినియోగించనుంది. గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థలో 3 మిలియన్ టన్నుల వరకు గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం రానున్న 10యేళ్లలో దాదాపు 50 బిలియన్ డాలర్లను వెచ్చించాలని నిర్ణయించినట్లు గతంలో ప్రకటించింది. ఇదే క్రమంలో గుజరాత్ ముంద్రా సెజ్‌లో తన సోలార్‌మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని యేడాదికి 10 జిడబ్ల్యూ వరకు విస్తరించాలని అదానీ గ్రూప్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.


# ప్రత్యక్ష పన్నుల్లో 19% వృద్ధి కష్టమే!

**న్యూఢిల్లీ, జనవరి 20:** నికర ప్రత్యక్ష పన్నుల్లో ఈ యేడాది నమోదైన రికార్డు వృద్ధిని వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగించడం సాధ్యం కాకపోవచ్చునని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచవ్యాప్తంగా మందగమనం, ఈ యేడాది రికార్డుస్థాయి వసూళ్లు ఎక్కువ ప్రాతిపదికే అందుకు కారణమని ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నును కలిపి ప్రత్యక్ష పన్నులుగా లెక్కిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 10 నాటికి ఇవి 19.55 శాతం వృద్ధితో రూ.12.31 లక్షల కోట్లకు చేరాయి. ఇది బడ్జెట్ అంచనాల్లో 88.68 శాతానికి సమానం. ప్రపంచ మాంద్యం వల్ల 2023-24లో తక్కువ నామ మాత్రపు జిడిపి నమోదయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇది వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నాయి. ఈ యేడాది నామమాత్రపు జిడిపి 15.4 శాతంగా నమోదవుతుందని అంచనా. దీన్ని ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసిన తర్వాత వాస్తవ జిడిపి 7శాతానికి చేరొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి.




# స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే ప్రతికూలంగా మొదలైన సూచీలు, మధ్యాహ్నం వరకు ఒడుదుడుకుల్లో చలించాయి. తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను కలవరపెట్టాయి. చివరికి సెన్సెక్స్ 236.66 పాయింట్లు క్షీణించి 60,621.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, భారతీఎయిర్‌టెల్,




మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి సేవల సంస్థ కోఫోర్జ్ మూడో త్రైమాసికంలో అంచనాలకు మించి రాణించింది. నికర లాభంలో 24శాతానికిపైగా వృద్ధి నమోదైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ సంస్థ షేరు 3.36శాతం లాభపడి రూ.4,100 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ షేరు 3.81శాతం క్షీణించి రూ.2,548.75 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.13 రూపాయల వద్ద స్థిరపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.